నీల నరపతి చచ్చు మొ - డ్డేలనీకు
కాంతు డైకొను మో దోఁగ - కాదెపూకు। 56

ఆ. వె. తృప్తిపడితె దేల - చిల్లిలోపల వాని
మల్ల పెట్టినన్ను - గిల్లుకొనుచు
నల్లిబిల్లి దెంగ - నుల్లవిల్లెదవు నీ
గుల్లిపాయచాఁట - గొల్లికాయ। 57

వ॥ అని మఱియు మనోజాత నిశాత చూతనాయకవ్రాత ఘాత యాతనాధూతచేతోరవిందయై కందికుందుచు, గొందలం బొందుచు వైవర్ణ్యంబు జెందుచు, బొన్నుబయిఁ బడుచు, బొరలుచు, లేచుచు, వంగుండుచు. దొంగుండుచు, దెంగుండు దెంగుంటనుచు, వెక్కి వెక్కి యేడ్చుచు, వెడవెడం గన్నులు తేలవేయుచు, విహ్వలించుచు, విసువుచు, విన్నంబోవుచు, వీణం బాటల ముట్టక, బట్ట కట్టక, బోనంబు మెసపక, సురాపానంబు సేయక, ప్రాతబాజంగులం బలుకరింపక, నాయాసంబు పొందుచు, నారాటంబునం గుందుచుఁ జింతించుచు. జేతులు పిసికికొనుచు, జనఁబోవుచు సీత్కారంబు సేయుచుఁ జిడిముడి పడుచుఁ జీకాకునొందుచు జెమ్మటలన్ దోఁగుచుఁ బలవరించుచుఁ బండ్లుగొరుకుచు, దైలు కౌగలించుచు, బరవశం బగుచుఁ బెంగగొనుచుఁ బిసరుపోంబకుందిట్టుచు, బిరబిర శరీరం బెఱుంగక మరుమందిరంబునఁ గిఁకొని గాఢంబులై వంకరత్తెపరలు నిడుదసాగపొరంగు మెఱుంగు వెంట్రుకలు దెగలాగి పాఱవై

చుచు, నలుదిక్కులు కలయంజూచుచు, నవ్వుచు, "హా! నీలాద్రి నర పుంగవా! వచ్చితే" యని లేచి "నా కుఱువుపయిం గూర్చుండు" మనుచు, బరిపరి విధంబుల మతిదప్పి, వెఱ్ఱిగొనిన వేఁపి తెఱంగున నాడె సాలెపురువు చందంబున, మర్గంబులో నాడెడి నాడెక్కైనడి మధుపానంబు చేసిన వానరంబు పోలిక, మానికఱచు నక్కటెక్కను బిడుగు మొత్తిన జనుని చందంబున, మూఁగ లాగున, ముల్లెపోయి పొరలు ముండవిధంబున, ముక్కుచు, మూల్గుచు, ముఱికి పిత్తులు పిత్తుచు, మూఁకుఁడువంటి మూత్రద్వారంబు మొగివిప్పుచు,ముడుచుచు మొగంబు దిగవైచుచు, మూర్ఛిల్లుచు, దెలియుచు, మోహదాహాతి తాపంబునం దల్లడిల్లుచుండె, నయ్యవసరంబున, 58

క. వేంకటసాని కినంతయు
గింకరు లెఱిఁగింప దుఃఖ - కీలితి మతియై
కొంకుచుఁ గూతురి నునుప
ర్యంకము చేరంగఁ బోయి - హాహా! యనుచున్। 59

తే. గీ. బిడ్డకో! నీకు మునుపుండు - నడ్డగరలు
పెక్కుమాఱులు తగిలిన - సుశిక్కకీవె
మాన్పుకొంటివి; యిటువంటి - మమత న్నాఁడు
కలుగదయ్యెను వట్టి దు - ష్కర్మ మొదవె। 60

క. అరయ నీలనృపాలుని
బేరును బెంపేమి? యతని - పెద్దలు మున్నే
తీరున నుండిరి? యారసిరి
వీరాగ్రణి విజయరామ - విభు డొసగఁగదా। 61

తే. గీ. ఇంతెకాని, జమీందారుఁ - డే యతండు?
పరమ మూర్ఖుండు, బహులోభి, - పాపచిత్తుఁ
డాత్మ దాసీరతుఁడు, వాని - కాసచెంది
విహపర సుఖంబు లేదు; నీ - దేటి వలపు!॥ 62

ఆ. వె. ఎదురు పెట్టివేడ్కఁ - జదరంగమాడెడు
పగిది నీకు గల్గు - నడుపుకూటి
నొమ్ముసంగి చేర - రమ్మన్నఁ గైకొను
పట్టివాఁడు ముద్దు - పట్టి వినుము! 63

సీ. పండ్లుతోమఁడు గుద - ప్రక్షాళనము సేయఁ
దమవసనాఁ డైన - వారిదినంబు
వందైనఁ గడు నూఱ - బందిమాంసము లేక
కూడు భుజించఁడు, - గురుముఖంబు
గాఁడు తమ్ముల, జేర - నీఁడు, సత్కవులకు
వైశ్యుల పెండ్లిండ్ల - వలన వచ్చు
కట్నముల్ తా దురా - గ్రహమున లంకించి
లంజెలకిచ్చును - లజ్జమాలి,

గీ. వినయమునఁ దండ్రి తద్దిన - మునను విప్రు
బిలిచి యొకకాసు తవ్వెడు - బియ్యమీఁడు
పతితుఁడును, లోభి, చింతల - పాటి నీల
రాజు, ఛీఛీ యతనిమీఁద - మోజదేల?! 64

ఉ. పూచిన శాల్మలీద్రుమము - బోలిన లోహిత దీర్ఘదేహమున్
గాచసమానపీతరుచిఁ - గ్రాలెడు కొంచపుఁ గన్నుదోయి, శ్వే
షాచపలాక్షి! క్రేలెడు వి - శాలతరాస్యముఁ గల్గువాని సం
కోచము లేకచూచి వల - గొంటివె! వారవధూశిరోమణీ! 65

క. సానులకు గబ్బి బెబ్బులి,
పూని కనుంగొనినవాఁడు - పోనీఁడు గదే.
హాని యొనరించు, హా! రతి
కూన! నరగఁ బాతిపొమ్ము - కొట్టామునకున్! 66

ఆ. వె. నలమందును గంజాయి - కలుఁ బోతు
పిచ్చికల మెక్కి నిను వాఁడు - పిత్తదెగు
పత్త చినిఁగిల విడువఁడే - పాపి; వాని
దుడ్డువలెనుండు మొడ్డపై - దుంగలెత్తె! 67

క. కుత్తయు పత్తయుఁ జినఁగగ
మొత్తును మత్తిల్లి, నీదు - మొత్తకు దండం
బొత్తకుమని వేఁడిన వినఁ
డత్తులువబోజుంగు, వాని, - కాసింతుంచే? 68

క. పాపి. విను, వట్టియూసలు
చూపియ్యఁడు డబ్బు లంజె - సొమ్ముభుజించున్
పాపాత్ముఁడు పశుకర్ముఁడు
మావని రేపని భ్రమించి - మగ్గమువెట్టన్ 69

క. పిచ్చిలు వడివడి రాయఁగ
గుచ్చులు మెయ్యంగ వాఁడు - గొనకొని తాఁకెన్
గచ్చంత పగిలి సలుపుచుఁ
జచ్చేవే చంద్రరేఖ - సాంద్రసురేఖా 70

క. పెద్దల నెఱుఁగడు. మాటలఁ
బద్దులు పచరించు, గర్వి, - భామకు రతిలో
నెద్దుపలె మెలఁగు, నీకా
బుద్ధివలదు. మానుమమ్మ - పుత్తడి బొమ్మా 71

క. ఖలుఁడైన నీలన్నృపుఁ డీ
యిలపై నెన్నాళ్ళు బ్రతుకు - నే! నరసాంబా
గళకలతకసకమయమం
గళనూత్నోత్కృష్టమహిమఁ - గాక కుమారీ 72

తే. గీ. కొక్కెఱిచ్చెదు నిటుఁజూచి - దక్కినట్లు
తక్కుచును బొల్లిమాటలఁ - దనుపుఁగాని
నిక్కముగ మానసంబిదు - నిశ్చయించి
వారకన్యక యారీతి - వలచు నటవె? 73

క. ఎక్కడి సిలాద్రినృపుం
డెక్కడి యుడియూసరి వలపు - లివికూడ, సఁకెన్
గుఱిక్కిన పేను తెఱంగుః
గిక్కురు మనకుండఁ జనుము - గేహంబునకున్. 74

వ. అని వినయ విస్రంభగంభీరసంరంభంబులు గుంభింపఁబలుక నచ్చెలుకలకొలికి కంతకంతకు వింత వింతలుగ దురంత నితాంతవిప్రలంభవేదనాభరంబు భరింప రాకుండఁ గరంబు దళంబుగాఁ బరవశత్వంబు నొంది మాఱుమాటాడనోడి, రోడిన కోడిచందంబునఁ దల వ్రేలవైచుకొని; కదలమెదలనేరక కన్నులు మూసికొని, యూరక శరీరంబు నీరు విడువ శయ్యనొయ్యనవ్రాలి తూలం గనుంగొని బెంగను లొంగి దుఃఖాంబోధి మధ్యంబున మునింగి కన్నీరు లేఱులై పాఱి వెల్లివిరియ డిల్లపడి తల్లడంబున నుల్లం బవియ మెల్ల మెల్లన నప్పల్లవముఁ భూతంబున కాత్రగతిఁ జల్లని పనులు సేయం దలంచి తన దాసీజనంబులును దానును దాని నిజశయ్యాతలంబునఁ జేర్చి.

సీ. భగముఖ్యమున మంచి - చిగురుప్పఁ గూరించి
పైఁ గొండనల్లేరు - పరిస్తరించి,
లంబస్తనప్రదే - శంబున రేవడి
దూలగొండి చిగుళ్ళు - గీలుకొలిసి
కన్నులలోన న - ర్కక్షీరములు నించి,
ముక్కుగూండ్లను నావ - ముద్దలుంచి
వీనులలోపల - వేఁడి నూనియపోసి,
నాలుకఁ జెముడు పా - ల్వాలఁ బోడిచి
గీ. మేన జాసున్న మెంతయు - మెత్తి, నత్తి
గొత్తిగి, నిమ్మపులుసు గంట్ల - గ్రుమ్మి, లోని
కిముడ నేపాళము లొసంగి, - యిట్లు శిశిల
కృత్యములు సేయ, నప్పుడ - క్కతన వనిత 76

క. బడబడఁ బిత్తులు పిత్తుచు
బడిబడి బహుభంగిమీఁఱఁ - బాఱుచు మత్రితా
నొడ లెఱుఁగక పెనుమూర్ఛం
గడు సోలఁగఁ దల్లిగాంచి - కటకట పడుచున్ 77

ఉ. వేంకటసోమయాజి కిది - వేగమెఱుంగఁగఁ జెప్పకుండినన్
గింకవహించి దుఃఖపడు - గేవల మాతఁడె దీనిగన్నవాఁ,

డింకట మండనేల! యని - యేడ్చుచు నాతనిఁ జేరి యంతయున్
జంకక చెప్పు నాతఁడును - సంభ్రమదుఃఖభయార్ద్రచిత్తుఁడై।

తే॥ గీ॥ వెఱ్ఱి లంజెవు, కాకున్న - విషమబుది
శిశిరకృత్యంబు లీరీతిఁ - జేతువటవె!
చల్లయును నన్నమును బెట్టి - నల్లమందు
లోనికిప్పించి చేయింపు - తానమిపుడె॥ 79

క. ఈచందంబున జేసిన
నీచిన్నది బ్రతుకు నిపుడు - నిక్కము దానిం
జూచెది నన గతు వ్రాసితి,
నీ చోటుం దరలిరాగ - నిది చెడునుగదా॥ 80

ఉ. చన్నుల జందనం బలది - జానులవంటి చిగుళ్ళుగప్పి వా
ల్గన్నుల గప్పురంబు గలి - కంబిడి, బాహువులందు బొందుగా
దిన్నని తూండ్లుజుట్టి. నను - దేవియు మోవిఁ జేర్చి, వేగమే
చిన్నది తెల్వినొందునిక - చిత్తములో వగబూననేటికిన్। 81

క. అది తెల్వగ నున్నంతట
మనమున నీలాద్రిరాజు - మోహంబున నీ
సదనమున కరుగు దెంచును.
పదపడి మనకిరువురకును - భాగ్యము లిచ్చున్। 82

క. వస్తాడు నీలభూపతి
తెస్తాడు ధనంబు, నీక - తి ప్రమదముగా
నిస్తాడు, విరహ వేదన
జస్తాదా? నమ్మమదిని - సందియమేలా। 83

ఆ. వె. అనుచు దెలియజెప్ప - నామోదహృదయుఁడై
సరగ నరిగియట్లు - సలుప, చంద్ర
రేఖ రేగుబుద్ధ్వ - వైఖరి దెల్పచే
పలవు గులకరింత - పలరుచుండె॥ 84

క. లీలాద్రినృపుం డచ్చో
సోలుచు విరహాశలార్తి - స్రుక్కి వగచుచు

జాలింబొందుచు నేడ్చుచు
వాలారుచు నింక నేటి - వలవనుకొంచున్॥ 85

సీ. దాని జానగు మోవిలో - నటింపనిమహో
ద్దండ దర్పితకామ దండమేల?
దాని కోమలసుధా - ధరము గ్రోలని మధు
రస రుచివ్యాలోల - రసనయేల
దానిలంబస్తన - తాండనం బబ్బని
పరికవాటోపమ - వక్షమేల?
దాని జానయుగ మ - ర్దనముసేయని దీర్ఘ
దర్వీ సమాన హ - స్తంబులేల?
గీ. దాని నిర్ఝరమధుమదా - హీనదేహ
గాఢ పరిరంభసంభోగ - కలనలేని
భూరివిస్తారశాల్మలీ - భూజతుల్య
పుష్టియుతఘనమద్దేహ - యష్టియేల? 86

క. దానిని మక్కువఁ దొడపైఁ
బూని కనుంగొనని రాజ - భోగంబేలా?
యీ నెఱవయసేలా? యని
మానని చింతాభరమున - మఱఁగుచు మఱియున్! 87

ఉ. చందురుకావిపావడయు, - సైకపుబంగరు వ్రాతచీరయుఁ.
ముందులకుచ్చుగచ్చు, తెలి - ముగ్గలకంచెల. మించుచేమపూఁ
గుందనపుంగడేలు, వగ - గుల్కెడి క్రొమ్ముక్కడి, పట్టుబొందు. సోం
పందెడు దాని మేనిసొబ - గద్దిర! నామదిఁ గొల్లలాడెడిన్। 88

వ. అని దురంత చింతాక్రాంత స్వాంతుండై, 89

సీ. గ్రుద్దుల్త్రిప్పును, బండ్లు - కొఱుకును, మూల్గును.
నీల్గును, మిగుల గ - న్నీరునించు,
ఆసురసురను, పింగు - పిసికికొనును, నోరు
మోఁదుకొను. "నంజె - ముండ యిచటి

కేల వచ్చెను? దాని నేల చూచి విరాళి
చెందితి" వనుకొను - జెడితి, బడితి
నెవ్వరిబంపుదు? - నేరీతి వదివచ్చు
నేమిసేయుదు? - దైవమిట్లు వెతల
గీ. పాలుగా జేసె, నాటి వృ - పాలకోటి
లోన నగుబాటు లయ్యె గా - లూనరాని
విరహపరితాపభరమున - వేగదరమె?
యంచు బలవించు దలవంచు - నార్తిగాంచు. 90
సీ. తములంబు తినడు, భోగమువారి నాడింప
డన్నంబు కుడువడు - సన్నవన్నె
కోకలు గట్టడు, - కొలువుగూర్చుండడు
జలకమాడడు, గంద - మలదుకొనడు
వేపులతో వాదు - వేటకు బోవడు
ననుపుకత్తెలగూడి నవ్వుకొనడు
వేంకట ముఖ యజ్ఞ - వీధి, గనుంగొనడు, భా
గవతుల వేష మై - ఖరుల గనడు,
గీ. కటకటా! చంద్రరేఖావి - కటకటాక్షి
వీక్షణాక్షీణవాతూల - విజితదేహ
శాలభూరుహ మవుచున్న నీలవృపుడు
పరవశత లేచి, వనలతా తరుల చూచి? 91
క. కమ్మవిలుకాని తూపున
నమ్మఖశాలాంగణమున - నగపడిచనె, నో
యమ్మొత్తకొమ్మ! నీవా
క్రొమ్మెత్తని మేనిపాని - కొమ్మంగనవే. 92
క. వింటివో లేదో, శుకవపు
దంటెమువలె బిట్టుబిగిసి - తలగని వలపుల్
గొంటిని గనిపది మొనలుగ,
తంటెపు మోహా! యిదేమి - తబ్బిబ్బొ కా?

ఆ. వె. కప్పు నిప్పు గలుగు - గొప్పకొప్పులరారు
నప్పొలంతి చొప్పు - త్రిప్పకిప్పు
డొప్పు మీఱ మీరు - చెప్పరే గుప్పున
మెప్పులిత్తు నుప్పి - తుప్పలార, 94

క. మీరంద ఱొకటి ధైపొలు
పాటింగల మూన బల్కి - యతిరయమున నో
కోరింద డొంకలారా!
సారేందుముఖిలలామ - జాడ దెలుపరే. 95

క. మారాత్రి నెంతవేడిన
మారాకడ దెలియజెప్పి - మా రాడక యో
జోరీగలార! మీ రా
నారీ రత్నమును దెచ్చి - నాకొసగరుగా! 96

క. చింతలపాటి కులీనుడ
చింతాసంతాపచలిత - చిత్తుడ నను నే
జింతామణిగా నెన్నద
చింతా! యక్కాంత తెరువు - చెప్పుము వాకున్. 97

సీ. వ్రణికిణాంకితయోని - గణికాలలామ నా
లోకింపరే తుమ్మ మ్రాకులార!
తుంబీఫలమాన - లంబమానోరోజ
బాడగానరే బట్ట - కదుములార
యింగాలకంబళ - శృంగారతర కేశ
పాశ వీక్షింపరే - పాశలార
క్రకచదంష్ట్రాంకురా - గ్ర మృదుత్వ సంయుక్త
దేహ గానరె తిప్ప - తీగలార!

గీ. ఉష్ట్రరదసచ్ఛదోపమా - నోష్ఠబింబ
నీడ జూడరే మీరు - జిల్లేడులార
మర్దళ సమాన విపరీత - మధ్య జంద్రి
గాంచరే వికృతముగ నేడు - గారలార. 98

ఉ. పొదలఁబ్రాఁకులార! కడు - బూఁచిన పీతిరితుమ్మలార! బల్
బాఁకిన చెట్టులార! ఫలభాగ్యసముష్టికుటుంబులార! యా
వేమరుఁ గత్తె చిత్తమున - వేడుక మీఱఁగ వేగిరంబు మీ
నెడకు నీడకొక్క సర - సం బతెంచదుగా వచింపరే! 99

క. బెండా! మూర్కొండా! యా
దొండా! మీ యండకిపుడు - దొరమునిరాజున్
దాండవ మాడుచు మెలఁగ
సిం డందండెల చంద్రిరాదె - చెప్పర జెపుడా! 100

క. నా కెదలోపల విరహము
చీకాకుగఁ జేయుఁ జొచ్చె - జెప్పర యివుడో
కాకీ! మూకీ! కేకీ!
పూఁ కీదగుమేని సాని - పొడ జూపరుగా! 101

క, కృకవాకులార! మాద్య
త్కృకలాసములార! గవయ - కిశకశకునీ
వృకజాతులార! జోగపు
సకియలతలమిన్న చంద్రి - సానిం గనరే! 102

క. ఉరుతాపకరణ కారణ
ఎరతామర పాకుగములు - వైచి మరుఁడు, లి
స్ఫురితాంగిఁ జూపుమింపు, డో
యురుతా! మామాట సేయు నొప్పునఁ గొఱతా! 103

క. వందీ! నీగాత్రసద్వ
త్సౌందర్య కళావిలాస - చంచన్మార జి
న్నందనమందిర యగు నా
యిందీవర పత్రనేత్రి - నిటు చూపఁగదే! 104

క. నీతికి గలుగు రూపము
చేతన్ విటకోటి నవము - జేయుచు గడకన్
జాతర లాడెడి వడుపుం
గోతిని వీక్షించినావె - కోత్రిప్రీతిన్! 105

క॥ కల్లు కడుఁ ద్రావి ప్రేలుచు
హాలికుల మాడుకొనుచు - నది యిచ్చటి కు
ద్వల్లీల రాదె? బల్లి!
పిల్లీ! కడుముద్దుఁజిలుకు - పిల్లలతల్లీ!॥ 106

క॥ నీలాద్రి రాజనాముఁడ,
వాలెంబున దాఁకఁజూచి - వలచితి నేఁడా
స్థూలోపస్థాన్వితగణి
కాలలసత్ చంద్రరేఖం - గంటివె? ఖరమా?॥ 107

వ॥ అని మఱియును 108

చ॥ మనసిజమాయలం దగిలి, - ప్రాఁకులఁ దుష్పులన్. బక్షిజాతులన్
వనమృగకోటులం దలఁచి - వారక యాగతి వేఁడి, వేఁడినీ
రు నయనపాళి జాలుకొన - రోదనమెంతయుఁ జేసికొంచుఁ, జూ
చిన విషముష్టిభూరుహము - చెంగట నీలశిలాతలంబునన్। 109

క॥ చేరి కళేబర మచ్చోఁ
జేరిచి, హా! చంద్రి! నాకుఁ - జెప్పక పఱవం
గారణమేమి? మ ఱెవ్వని
కోరిక దీర్పంగఁ దలఁచు - కొంటివొ చెపుమా॥ 110

క॥ కోకలు రూకలు నాకులు
పోఁకలు మేఁకలును బట్టు - బొందులు సొమ్ముల్
నాకంటె మిక్కిలీగల
రాకొమరుఁడు గలఁడె యీ ధ - రావలయమునన్! 111

క॥ చక్కనివాఁడ, రభసమున
కుక్కుట మార్జాలశునక - కూర్మరతులచ్చోఁ
జొక్కంపంగలవాఁడ,
జిక్కులుపెట్టంగ నీఁకు - జెల్లునె? చంద్రీ!॥ 112

క॥ రమ్మా, నాయభిమత మిపు
డిమ్మా, యిమ్మాడ్కి నేఁచ నేటికి? హోన్నుల్

గొమ్మా సమ్మతి నిచ్చెద
గొమ్మా! నెల ముద్దుగుమ్మ! - గుబ్బలగొమ్మా॥ 113

ఉ॥ జాలముచేసి మారశరం - జాలము పాలుగ జేయ నాయిమా
తాళగజాల, నీ విరహ - తాపభరంబు కరంబు హెచ్చె, నీ
శ్రీఫలోపమానకుచ ద్వయకు చద్వయ మక్కజేసె నీ
లాలలితోపగూహనక - లాలలనన్ సుఖయింప జేయుమా॥ 114

శా॥ శోషించెన్ మదనోపతాపమున న - క్షుద్రోన్నతిస్థూలస
ద్ధోషోద్యత్తనుయష్టి. పుష్టిగను మం - దుల్ చేసినన్ గాఢహృ
ద్రోషం బూనక నేడపారకరుణా - రూఢాత్మవై కేడనై
యోషిద్రత్నమ! చంద్రి! నీయధరపీ - యూషంబు నాకీయవే।

క॥ పెక్కు తెఱంగుల నిక్కున్
మ్రొక్కెద జలమేల? నాదు - మోహము తీఱన్
చక్కెరవిల్తుని కూటమి
మిక్కుటముగ గేల్చి యేలు - దాసునిగాన్। 116

క॥ మేలెంచెద, సామ్రాజ్యం
బేలించెద దొంటిసతుల - యెల్లసికం బున్
లాలించెద. బాలించెం,
దేలింపుము రతుల నన్ను - దేశావ మీాజన్। 117

క॥ చక్కెరవిల్తుని బానన్
జిక్కితి నీపాదయుగకు - శిరయములర్తు
మ్రొక్కితి, దక్కితి, సిరి నీ
తక్కులు దిగద్రోక్కి నన్ను - దయజూడగదే। 118

తే॥ గీ॥ గంధ మత్తరు జవ్వాది - కస్తురియును
దొడ్డయొడ్డాణమును గమ్మ - ద్రోయి క్రొత్త
పట్టుచీరలు కుచ్చుల - బావిలీలు
రొక్కమిదె గొమ్మ నీలంజె - టక్కు మాని। 119

తే॥ గీ॥ తాళజాలను, నీవింత - జాలమేల

నేలుమీ వేగ మాటాడి ♦ ఫాలలసిత
సరరసవచంద్రరేఖ! యో ♦ చంద్రరేఖ! 120

ఉ! తియ్యని ముద్దుమాటలును, ♦ దేయగారెడు బొల్లిమోవియుఁ
బయ్యెదకొంగులో బొదలు ♦ బల్చను గుబ్బలు, మంగలంబుతో
గయ్యముసేయుమోము, నులి ♦ గన్నులు, తోరపుగొనునాకుజా
పియ్యెడ మాయకేళి గదు ♦ నేలము. జాలముసేయు కింతయున్

మ. అమలంబై, తరుణారుణద్యుతిసమే ♦ తాశ్వత్థపత్రాభ మై,
రమణీయస్ఫుటదీర్ఘలింగయుత మై, రంగద్ధ్రిషోపేత మై.
సమనమై రోమవిహీనమై, వెడదయై ♦ జానొప్పు నీ మారగే
హాము, నాకిస్లిలి జూపి ప్రౌఢరతినో ♦ ల్లాడించు చంద్రీదయన్

వ॥ అని మఱియును, 123

ఉ॥ హా! యను. జంచరీకనిచ ♦ యాంచితకుంచిత రోమకామగే
హా! యను, దానవమానితను ♦ హాద్విపమోహనమోహనైకబా
హా! యను, గంకకాకమహి ♦ షా శితమూర్ఖగాతిదే
హా! యనుచంద్రి! తాళనహ ♦ హా! యెమభీతిశిరోరుహా!యనున్

ఉ। డాయగ రాకు నన్ను మను ♦ డా! యను, నేచగ లనే రిక్కతే
డా। యను, వద్దు వద్ధు చను ♦ డా! యను, సోకక పొమ్ము గాలిపీ
డా! యను, చంద్రితల్లి పఱ ♦ డా యను, వెంకటశాస్త్రి నేమరా
డా। యను, కూతుగూర్పదగ ♦ డాయను, నేగతి! దేవుడాయనుఁ

క। ఆకరణి నుడివి డేరా
మేకువలెఁ బిఱ్ఱబిగిసి ♦ మిట్టిపడు నిజా
స్త్రాకసుమకామదండము
జేకొని చీకుచును బుద్ధి ♦ జేప్ప దొడంగన్। 126

ఉ॥ చాపలమోపు చంద్రిని ♦ జక్కఁగ జక్కెరవింటిదంటపెన్
గాపురపింటిలోపలికి ♦ గ్రిక్కన దూరి సుఖంపకుండ సం
తావ మొనర్చి,యేగె నటు, తాళుమటన్ననుదాళకేల యు
ద్యాపనశక్తిజూపెదవు ♦ దండము నీకు మనోజదండమా॥ 127

ఉ. గచ్చులు మచ్చులచ్చెరువు - గాగడలన్ వెదఁజల్లు జంద్రిబల్
పచ్చని తొక్కదోయి గల - పక్కి హుమాయిఁ బజీరు సందిలోఁ
జొచ్చుచు వచ్చునిమ్ముగలఁ - జొక్కుచు గీడయొసర్చుచుండగాఁ
నిచ్చలు దృష్టిచేసెదను - నిల్వవె కొంచెముసేపు దండమా.

ఉ. పెక్కు తెఱంగులం గరని - పీడన మే నొనరించి వంచనన్
ద్రుక్కక మిట్టిమిట్టి తల - జూపుచు సన్నిపంచెఁ జెంచుచున్
మొక్కలపాటుఁ జూపెదవు - మున్ను త్రికోణము లెన్ని జూపినన్
ద్రొక్కెద నిక్కు మానుమతి - మూర్ఖమనోభవదీర్ఘ దండమా.

ఉ. కాయలు గాచె నీదు తల - కాయ యహా! సుకుమారవారిక
న్యాయత కచ్ఛపోపమభ - గాంతరసిత్యగతాగ్రమో
ద్రేయసమగ్రఘట్టనవి - శేషతరాపద నైన నింక నో
కాయజదండమా! వినువుఁ గైకొని యూరక నుండ లేవుగా. 130

ఉ. పంకము లంటె నాకు బహు - భంగుల నీ కతన స్వలాసవ
త్సంకజపత్త్రినేత్రలను - బల్మిని బట్టగఁ దద్విశాలమో
నాంక గృహాంతరాళభరి - తాత్మజలప్లుతపాంసుసమ్మిళ
త్పంకము నీకు నంటెఁ గద - పాపపు మేఢ్రమ! యిట్లు సేతురే.

ఉ. ఎందఱి వేఁడుకొంటి? మఱి - యెందఱి పాదము లంటుకొంటి? ముం
దెందఱి నాశ్రయించితి? సఁ - కెందఱికిన్ బ్రణామిల్ల జేసెదో!
కొందల మందెడి మ్మనను - గొబ్బున నా మన వాలకించి, యా
బందెలమారి చంద్రి భగ - భాగ్యముఁ గోరను మారదండమా.

సీ. కమలపత్రస్ఫూర్తిఁ - గనుపట్టు భగములు
మించుటద్దమ్ముల - మించుభగము
లశ్వద్ధపాండుద - లాకార భగములు
పనసతొనలఁ బోలు - ఘనభగములు
దింటుఁ పూవుల - వంటిభగంబులు
సీతగింజలరీతి - నెసఁగుభగము
లలపందిముట్టెల - నలెనుండు భగములు
కాకిపిల్లలనోళ్ల - గతిభగములు

గీ. పెక్కు జూపితి నీవును - నిక్కుకొనుచు
నన్నిలోడఁ బెట్టి వెడలితి - వకట యిపుడు
చంద్రభగ మేమి! భాగ్యమా! - సైపుమా! ము
ముంగులింగమా! చాలహా - ముంగుమాని. 133

క. తులువలు వడివడి దాకఁగ
లటి, జినిగిన పూత దెంగు - లకు వెలచున నీ
తల బ్రద్దలగును రానిం
దలచి నిగుడబోకు మదన - దండము యింకన్. 134

సీ. కొంకేది బానిస - గుడిసెలు దూఱుట
పరికించిచూడ నీ - కొఱకుగాదె!
బత్తిని దొమ్మరి - తొత్తుల నిల్పుట
గానకొని యున్న నీ - కొఱకు గాదె?
గోడిగలను గొని - గూడులగట్టుట
కొంచ కెంచెగ నీ - కొఱకు గాదె?
బాలవిధవలకు - నోలిమాన్యములిచ్చు
టరసిచూడంగ నీ - కొఱకుగాదె!

గీ. వారకన్యకలకు సేవ - వారితముగ
గోకలును రూకలిడుట నీ - కొఱకుగాదె
కూళతనమాను పిల్ల నీ - కొఱకుగాదె
మోమకారోత్సవమా! శాంత - మూనుకొనుమ! 135

ఉ. తేనియకంపు పెంపుగల - తేజము ఝల్లున జెల్లువారగా
గోనెలలీల దేరు చను - గొండలు సిండయు దాంకవింపగా
గానుగబోలుబోలు మొయి - కంపిల బైకొని మేఢ్రదండమా
దాని వకార కొమ్ము నెగ - దాకక వ్రక్కలుసేయు పిన్నకో!

ఉ. కుక్కుటచూళికా భగన - గొల్ల నఖంబులగిల్లి మెల్ల నే
చొక్కపు మన్మథాలయము - జుంబన మొంతయు జేసి దానిలో
గ్రక్కున మోపిదూర్చి వగ - నైకొని పిల్చిన జంద్రి మిక్కిలిం
జొక్క రమింపనిచ్చుగద - సొంపుగ నో లవడా తడాలునన్.

శా. ఆభూతాకృతిచంద్రిసాంద్రతరకో - మాంచత్త్రికోణంబుగో
నాభోగస్ఫుటచండతాండవమహా - వ్యాపారకేళీకలా
లాభం బందెర నంచు నిక్కి నను నే - లాసార్చి గారించెదో
శోభ స్తంభము దాని - పొందెటుపలెన్ సిద్ధించు నీకిత్తఱిన్.

ఉ. గొల్లెనకంభ మంత నిను - గొల్లి, చోకారపు నల్లతీగెల
ట్లల్లికగొన్న రోమములు - నద్రిగుహోపమ మా బిలంబునన్
తెల్లని కొఱ్ఱగంజి పన - మించు ద్రవించును గల్గు చంద్రి మా
టెల్లెపు డీవుసొచ్చెదవొ - హెచ్చరికన్ బహుదీర్ఘ శిశ్నమా. 239

ఉ. నీచతకోర్చి బంధుజన - నిందకు నోయక దొల్లి గార్దభిన్
జూచియు నీవు మిట్టిపడ - జొచ్చిన నీచవలంబు దీర్పగా
లోచితవృత్తి గైకొనియు - నొద్దికమీఱగ దాని యోనిదూ
రించినాడగాదె! నిను - రిత్తగజేయుగ నాదు మేఢ్రమా.

చ. వినువిను, వద్దువద్దు. యు - వివేకము బూనకు. చంద్రి పూకుపై
మనసిడకంచు జెప్పినను - మానక మిట్టిపడేవు జొచ్చినన్
ఘనమగు పుంస్త్వమున్ సెగయు - గద్దలు వంటి చెడేవు మానుమీ
యనుపమరూపనిర్జిత మ - హాగజదండమ! మారదండమా. 141

వ. ఇట్లనేక ప్రకారంబుల మనోవికారంబుచేతం జేతనాచేతన జ్ఞానహీనుండై యాసీలాద్రిరాజన్యశతమన్యుం డుద్దండంబు గదండ నుండి గండుకొని వచ్చు కుసుమాయుధవిధునులయాచల సమాగత వాతపోతమధువ్రతపరభృతకీరశారికావారంబుల గురించి దూషింపం దొడంగె. 142

క. మదనా! మదనాశుగ చయ
మదనా! చెలరేగి యేయు - నాతతశశభృ
ద్వదనా! మృదులోపస్థా
సదనా! యెదనాటెనిపుడు - శంబరమదనా! 143

తే.గీ. సకలపురుష హృదయార్తి - సంఘటించు
సాని నీచంద్రరేఖాభి - ధానమూస

కేఁగుచున్నది, దానిపై - గినుకమాని
తద్విరహిఁ నన్ను నేచంగ - దగునె? చంద్ర 144

క. ఫణిరోమరేఖ యగు న
గ్గణికాంగన మీఁద బోవ - గా వెఱ సమరా
రణమా! మేము నేచగ గా
రణమేమి? తెలుంగు సత్వ - రత సన్బుద్ధిన్. 145

ఉ. మిమ్ము జయించు మించుగల - మేలినునుం బెనుగొప్పు చేతనే
మమ్మనునోభవ ప్రకట-మార్గణజాలము పాలుచేసి తా
గిమ్మనకేగె దానిదరి-జేరకు, చంపకగంధి యంచునో
తుమ్మెదలార! మీరిచట త్రుళ్ళెదరక్కట! శౌర్యహీనులై.

క. ఆవెల పొలంతి గని నే
నేవల విరహాగ్నిచేత - కృశియించెడిచో
నీవు చెవుల్ చిందరగొన
గోవెల! కూయుదుము నిన్ను - గొఱతన్ వేయన్

క. పరమ పురుషార్థంబంతయు
హరియించును నేచు చంద్రి - యంచితబింబా
ధర మాని సుఖింపక, త
త్పరపడి నను నేచ నేమి - ఫల మగు? జిలుకా! 148

చ. అనయమనివార్యమానమన - నాపదచే సకలప్రపంచమున్
దనువును బేరునన్ మఱచి - తన్మహనీయవియోగవార్ధిలో
మునుగుచు దేలుచున్, బరమ - మూర్ఖతచే బలవించుకొంచు, న
జ్జనపుంగవుండు కడు - సత్త్వము పెంపుదొరంగ మూర్ఛిలెన్.

తే.గీ. అనుచు శ్రీనంబి నారసిం - హార్యవర్యు
డానతిచ్చిన, శివభూసు - రాగ్రగణ్యు
డైన వీరన విని యద్భు - తాత్ముడగుచు
బిదప కథ చెప్ప డతులిత - ప్రీతి ననుడు 150

క. మారాకారా! కారా
గారాంతర విహరణోగ్ర - కర్మఠ! పాపా

వారావృతధరణీతల
వారవధూజాల! నిత్య - వర్ణితశీలా!। 151

మాలిని:—హరిగుణగణఖేలా! యంగజివ్యాధిలోలా!
పరిచితవిటజాలా! బాలరండానుకూలా!
నిరతరచితజాలా! నీచదాసీనుపాలా!
దురితచయవిశాలా! దుర్గుణౌఘాలవాలా। 152

—♦ గద్యము ♦—

ఇది శ్రీమజ్జగన్నాథదేవకరుణాకటాక్షవీక్షణానుక్షణసంలబ్ధ సరసకవితా
విచిత్ర సలలితా స్థంబసూత్రి కౌండిన్యసగోత్రి సూచిమంచి కుల
పవిత్ర గంగనామాత్యపుత్రి మాంతా సూనసమాస నానా
విధసంస్క్రితలింగ దేశ భాషావిశేష భూషితా శేషకవితావిలా
సభాసురా ఖర్వసర్వలక్షణసారసంగ్రహోద్ధామ శుద్ధాం
ధ్ర రామాయణ ప్రముఖబహుళ ప్రబంధ నిబంధన
బంధుర విధాన నవీనశబ్ద శాసన బిరుదాభిరామ
తిమ్మకవి సార్వభౌమ సహోదర గురుయశో
మేదుర వివిధవిద్వజ్జనవిధేయ జగన్నాథ
నామధేయప్రణీతంబైన చంద్రరేఖా
విలాపంబను హాస్యరస ప్రబంధ
రాజంబునం ద్వితీయా
శ్వాసంబు
సంపూర్ణము.

—:0:—

శ్రీ ర స్తు.

చంద్రరేఖా విలాపము

తృతీయాశ్వాసము.

శ్రీ
రతి సతీ - మనోహర
చారుతర స్పృహయమాన - శప్పావృత వి
స్తారభగాన్విత చంద్రీ
నీరంధ్రాశీవ్యలోల! - నీలనృపాలా॥ 1

వ॥ ఆకర్ణింపుము తావకీనకథావిధానంబు, యథార్థంబుగాఁ దొల్లి శ్రీశివబ్రాహ్మణవర్ణాగ్రగణ్యుం డైన వీరభద్రభట్టారకేందుం డనకు శ్రీమద్వైఖానసవంశోత్తంసం బగు నరసింహాచార్యపర్యుండవ్వాలి కథ యిట్లని చెప్పం దొడంగె. 2

క॥ అంతటఁ బటుఘటితగృహా
భ్యంతరమహిపానువృష్ప - బంధురబలవ
ద్ధంతయుతశయ్య నమ్మహి
కాంతుఁడు లేకున్న దాసి - కలు డాసి కడున్। 3

క॥ కళకళ మందుచు, మన మిటఁ
గొలగొల మనుకొంచుఁ జుట్టు - కొని యుండఁగఁ గో
మలగతి నేడకుఁ జనెనో?
తెలియదహా! దైవమాయ - తీరెట్లగునో?॥ 4

సీ॥ పిక్క లూగులు కాళ్ళు - పిల్లసేవకులచే
గ్రుద్దించుకొనుచుండెఁ - గొంతసేపు,
పాటకు ల్బజతేజఁ - బాడించుకొంచును
గొల్వు దీరిచియుండెఁ - గొంతసేపు,

హితవు మీఱఁగ భాగ - వతుల మేల్వాల
వింత కన్గొనుచుండెఁ - గొంతసేపు,
మద్దెల మ్రోయంగ - గుద్దద్రిప్పుచు నాడు
నింతి గన్గొనుచుండెఁ - గొంతిసేపు,
గీ. మంచ మెక్కి యొక్కతోడ - మదనకదన
మెంతయును జేయుచుండెను - గొంతసేపు.
తమలము మెసంగి పొగచుట్ట - ద్రాగెఁ గొంత
సే, పతం డంతె నెం దేఁగె? - జెప్పరమ్మ!! 5
క. ఏ లంజెయింటి కేఁగెనొ!
యే లీలావతిని బలిమి - నెనయించెనొ? తా
నేలాగు మాయ మయ్యెను?
నీలాద్రినృపుండు కామి - నీలోలుఁ డహా!! 6
క॥ వేంకటశాస్త్రిల యజ్ఞము
పొంకము చూడంగ లేచి - పోయెనొ? కే దా
వంకఁ బులి మ్రింగి పోయెనొ!
జంకయ్యెడిఁ జెప్ప రమ్మ - జవ్వనులారా!! 7
సీ॥ ఇంగుఁ దా వెల్వడి - యెందు వేంచేసెనో
మా సామి జూపరే - మ్రాఁకులార!
సన్నకసన్న నే - సకి గూడి యుండెనో
మా తేని జూపరే - మదులార!
వేఁపుల బట్టుక - వేఁటకుఁ బోయెనో
మా గొరఁ జూపరే - మడుఁగులాల!
యిందఱ భ్రమియించి - యేటికిఁ బోయెనో
మా రాజఁ జూపరే - జాజులార;
గీ॥ మమ్ము నేలిన నీలాద్రి - మనుజవిభుఁడు
పూలపాన్పునఁ బెనునిద్ర - పోయిపోయి
లేచి యొక్కఁడును మా క - గోచరముగ
నెచ్చట నడంగెఁ జెప్పరే - పచ్చులార!! 8

క॥ ఎల్లీ! మల్లీ! పల్లీ!
పుల్లీ! మా రాజు కూను - పోవక మీమీ
గొల్లెలకై రాఁడు గదా?
కల్లలు పలదింకఁ జెప్ప - గదరే వేగన్॥ 9

సుగంధి॥ నేలఱేఁడులార! మంచి - నేస్తులార! విక్రమా
భీలశూరులార! పిన్న - పెద్దలార! గుప్పునన్
బూలపాన్పు డిగ్గి యేడఁ - బోయినాఁడొ చూడరే
నీలకాశ్యపీ వరుండు - నిన్న రేయి యొక్కఁడున్॥ 10

మ॥ అని గద్గోలుగ వారు రోదనము సే-యన్. నాయకుల్ గాయకుల్
చనవర్లున్ గణికాజనంబు లనుజుల్-సామంతులుఁ మంత్రులున్
వినిశోకాకుల చిత్తులై కదిసి, త - ద్వృత్తాంత మాలించి, యా
యన నన్వేషము సేయఁబోయిరి సమీ-పారణ్యమధ్యంబునన్ 11

క॥ గట్టుల దరిఁ, బుట్టల కడఁ,
జెట్టుల చెంగటను, జెఱువు - చెంతల, బలు, పె
న్గుట్టల సందుల గొందులఁ,
బట్టుగఁ బ్రవహించు నేటి - పల్లము లందున్॥ 11

క॥ రోయుచు హో యని కూఁకలు
వేయుచు, హా! నీలభూప! విస్మయముగ నీ
వే యెడ కేఁగితో? వెస రా
వే యనుచును మోఁదుకొనుచు - విహ్వాలు లగుచున్॥ 13

క॥ మూఁగి అరయంగ, నాతని
జాఁ గూడం జనిన వేఁట - తోరపు కుక్కల్
సైగలు సేయుచు సాగగ
నా గతి గని చనిరి వార - లందఱు వెంటన్॥ 14

క॥ చని కనిరి చంద్రరేఖా
తను రూపవిలాసవహ్ని - దగ్ధశరీరున్
ఘన చింతాభావున్ నా
తన జనిత దశావికారుఁ దన్నృపమారున్। 15

వ॥ ఇట్లు కనుంగొని సకల పరివారంబు లతనిం జుట్టుకొని యాక్రందనంబు సేయుచు నాశ్చర్యఘుర్యమానసంబుతో నిట్లనిరి,

క॥ వాతము పట్టెనొ? వనిఁ బెను
భూతము గొట్టెనొ? మ ఱెట్టి - పొద గుట్టెనొ? హా
హా! తెలియ దేమి మాయయొ
యీతఁడు పడియున్న చంద - మెంచి కనంగన్॥ 17

సీ॥ బహుళద్విజద్రవ్య - భక్షణోద్భవ మహా
పాతకంబున నోరు - పడియె నొక్కొ?
కవిమాన్యహరణ దు - ష్కర ప్రభూతాతి
కలుషంబుచే జిహ్వ - పలుకదొక్కొ?
పరసతీవ్రతభంగ - కరణప్రభవపంక
గతిదుర్బలాంగంబు - గదలదొక్కొ?
సుజనులఁ బెడఁ జూచు - చూడ్కిఁ జుట్టినకోలఁ
గడుఁగనుంగవ మూఁత - వడియెనొక్కొ?
గీ॥ నితర నిజదాసికాజన - నికరములను
బలిమిమై పట్టపగలింటఁ - బట్టి మిగుల
సమరతులఁ దేలఁ బొడము దో - సమునొక్కొ?
నీలనరనాథుఁ డిట్లొంటి నేలగూలినాఁడు॥ 18

వ॥ అని మహాదుఃఖావేశంబున నిట్లనిరి. 19

సీ॥ కొలువు దీర్ప వసేమి - గురుతరతరుసార
భాసురలక్ష్మి వి - లాసమునను?
కూర్చుండ వది యేమి - ఘుమఘుమామోదగుం
భితసుచందనకాష్ఠ - పీఠమునను?
తేఱి చూడ వదేమి - దృఢతరలావణ్య
గణ్యపణ్యస్త్రీని - కాయములను?
పలుకరింపవ దేమి - బహువేషభాషాది
బంధురాశ్రితబాలఁ - భాగవతుల?

గీ॥ అకట! నీలాద్రిరాజ! భో ♦ గానురక్తి
మాని యీ ఘోరకాంతార ♦ మహిని బండఁ
గారణం బేమి? యేరిపైఁ ♦ గాఁక వూని
తెగి యిటకు వచ్చి యిట్లు ని ♦ ద్రించె దివుడు
క॥ కేళీభవనాంతర వర
కేళిమతల్లికాంత ♦ కేసలశయ్యా
లోలుఁడవై యుండక
నేలపై బండ నేల ♦ నీల నృపాలా! 21
సీ॥ విజయరామక్షమా ♦ విభుఁడు పిల్వఁగఁ బంచె
రాచ రాజకుమార ♦ లేచి రమ్ము
యెఱుకవాఁ డిదె పంది ♦ నేసి మాంసము దెచ్చి
కాచుకయున్నాఁడు ♦ లేచిరమ్ము
వేఁటకుక్కలఁగాన్క ♦ వెట్టిపంపిరి దొరల్
చూచువత్తువు గాని ♦ లేచి రమ్ము
కొత్తపారావారు ♦ కొలువంగ వచ్చిరి
రాచయేనుఁగుఁ గున్న ! ♦ లేచిరమ్ము
గీ॥ దాసి! యొక్కతె నీ పొందు ♦ కాస చెంది
వాఁచియున్నది వినయింప ♦ లేచిరమ్ము
సలుపుఁ గొల్పెడి పుండ్లు బా ♦ చులకు మందు
రాచికొన నీలనృప! వేగ ♦ లేచిరము లే! 22
వ॥ అని మఱియును.
క॥ కదలఁడు పలుకఁడు ధాతువు
పదకరముల నుండఁ జూచి ♦ బ్రతుకునో! లేదో!
పెదరకఁ జెప్పు మ దెట్లు
న్నదొ! యీతని కో ముడింబి - వరసాచార్యా! 23
తే॥ గీ॥ అనిన, నాతండు దగ్గఱి ♦ కరిగి ధాతు
గతి పరీక్షించి, యితనికిఁ ♦ గామరోగ

మంకరించిన, దీక్ష మీరు । జంకు మాని
సరగ శిశిరోపచారముల్ — సలుప, లేచు। 24

క॥ అని చెప్పిన వా రందఱు
జనితామోదంబుతోడఁ — జల్లని పను లే
ర్పనఁ జేయఁగ సమకట్టిరి
మనుజాధిపు చెంతఁ జేరి — మక్కువ మీఱన్ 25

క॥ పసుపును నూనెయుఁ గరపద
బిసరుహముల రాచి, విసముఁ — బిండి శిరమునం
దిను మంత గోఱిగి వడి విడి,
వెసఁ జెవి వెల్లుల్లి యూద — వేగమే తెలిసెన్। 26

ఆ॥ వె॥ తెలిసి యుస్సురనుచు — నలుదిక్కులను జూచి
సైగ సేయు, వారు — చల్లఱగంజి
వంటకంబు బిసికి — బోయ, మెల్లన
గుటుకు గుటుకు రనుచు — గ్రోలి సోలి। 27

క॥ తెప్పిఱి కూర్చుండి యతం
డప్పుడు తన చంద మెల్ల — నాప్తులతోడన్
గుప్పున స్వేకాంతంబున
జెప్పిన విని, లంజె యెంత — చేసె న టంచున్। 28

క॥ బొక్క నాసి గడ్డ సెగయును
నకటా! యీ నీలవిభుని — కంటించిన యుం
టికి నొంటికి హానిగదా!
ప్రకటంబుగ బుకుగు లురలి — వడి చచ్చుగదా। 29

క॥ పట్టుడు కట్టుడు కొట్టుడు,
గట్టిగ దల బోడిచేసి — గాడిదమీఁదన్
బెట్టుడు; పురి వెడలంగా
గొట్టుడ" నిరి యందఱొకట — గోపము మీఱన్॥ 30

వ॥ అప్పుడు నీలాద్రి భూమిపుండు 31

ఆ॥ వె॥ దాని బట్ట బూను - తఱిబీజు గనుగొని
సాని నిట్లు సేయు - జనదు, నాకు,
గూర్మి మీఱ మీరు - కుస్తరించిటు తె
తెచ్చి కూర్పవలయు - నిశ్చయముగ॥ 32

క॥ తల గొఱిగించుట కంటెన్
మొలగొఱిగించుటయె మేలు - ముగ్ధయగుట జల్
సలుపున కోర్కెక యుంచిన
దిల విటులకు నింత భాగ్య - మేదీ జగతిన్ 33

క॥ సమమై రోమ రహితమై,
యమిత మృదుత్వంబు గలిగి - యశ్వత్థదళో
పమమై, స్నిగ్ధంబై, వెలు
పమరెడు భగమిచ్చు భాగ్య - మందురు శాస్త్రిన్॥ 34

ఆ॥ వె॥ ఇన్ని లక్షణంబు - లెన్న దాని త్రికోణ
పాళి నుండు డనుచు - పాళి నాదు
నంతరాత్మ దోచె; - నయ్యది సౌభాగ్య
వతియె సుమ్మి. పెక్కు - వాక్కు లేల?॥ 35

ఆ॥ వె॥ దాని యోని తీరు, - దాని చన్నుల చెన్ను,
దాని మోము గోము, - దాని మోవి
కావి లీవి చెప్ప - గా మాకు శక్యమే?
రోమములు వడంకు - భీమరాజ!॥ 36

క॥ సిద్ధాంతివి, పండితుడవు,
సద్ధర్ముండవును, నాకు - సఖుడ వెపుడు నే
నుద్ధతి దాని రమియించెద?
శుద్ధగతిం జెప్పు కొంత - సుబ్బయ్య మాకున్॥ 37

వ॥ అని పలుకునప్పుడు, పండితుండును నిష్ఠాగరిష్ఠుండును సుజ్ఞాననిపుణుండును హితుండును బ్రహ్మణాగ్రగణ్యుండును శాంతుండును సకల జన సమ్మతుండును జతురుండును ప్రయాగవంశోత్తముండును, నగు బాపన్న, రూపన్నుంజూచి యీ పగిది వాపోవుచు

గన్నులు తేలవైచుచున్న యా నీలాద్రిమన్నుజేనిం గనుంగొని, వినయవిసంభ్రభగాంభీర్యంబులు గుంభింప గంభీర భాషంబుల మెల్ల మెల్లన యిట్లనియె. 38

క॥ పరనారీసోదరుఁడవు,
పరతత్త్వవిశారదుఁడవు, - బహురాజసభాం
తరనుతకీర్తివి, వేశ్యా
తరుణీమైథునము సేయుఁ దలంపఁ దగునే? 39

సీ॥ చెఱువు చేసితివిగా - చెలఁగి బాడవ, క్రింద
సద్రాజ లెన్న స - ముద్రముగను,
వనము నిల్పితివిగా - వర్ణింప రాకుండ
వీఁక నరట్లకు - ప్పాక నడుమ
మాన్య మిచ్చితిగా - మహిమి మాలంబున
శొంఠి సుబ్బయ్యకు - క్షుద్రభూమి
నా కిచ్చితివిగదా - నాలు గైదు వరాలు
పీకలగతిని వ - ర్షాశనముగ
గీ॥ వివిధసంగ్రామ జయరామ - విజయరామ
రాజకరుణాకటాక్షని - ర్వ్యాజలబ్ధ
సకలసామ్రాజ్య ఖనివి; ని - వకట! యొక
పుష్పి భోగపులంజకై - పొగులఁ దగునె!॥ 40

క॥ ఇల్లును నొళ్ళును గుల్లగు,
బెల్లడరెడు రాజ్యలక్ష్మి - పెంపు హరించుఁ
గుల్లావు సాని దానిన్
మశ్ళితనితమిఁ గోరి నీవు - మఱి రతి సలుపన్। 41

క॥ వద్దుసుమీ, యిది కూడని
పద్దుసుమీ, నాదు మాట - పాలించితివా
ముద్దుసుమీయా సానిది
మొద్దుసుమీ దాని దెంగు - మోహం బేలా। 42

క॥ జగ్గకవిరాజు చేతం
బగ్గయు సిరి నోవఁ దిట్లు - వడితివి చంద్రిన్
మగ్గము వెట్టిన, మొదలే
నెగ్గవమో! నీలభూప! - నృపసుమచాపా! 43

వ॥ అప్పుడ ప్పలుకులు విని కటకం బడి కట మదరఁ బండ్లు పెటపెటం గొఱికి చటులభ్రుకుటిలారుణలోచనుండై తదీయ ప్రధాన ప్రధానుం డగు నాదు_భీమనామమంత్రి యతని కిట్లనియె,

క॥ ప్రభుచిత్త మెః క్రోధనంబున?
ప్రభవించునో యట్టి నీవుఁ - బలుకక వడి ని
ట్లు భయము మాని పలికెదవు
సభలో వా రెల్లఁ గడు న - సహ్యత పడగన్॥ 45

క॥ ఓంభూలు చేసికొంచును
జంభంబులు గొట్టుకొనుచు - జడమతి నశుభా
రంభము లరయుచుఁ దిరిగెడి
దంభపు విప్రునకు నీకుఁ - దగ దిది చనుమా॥ 46

ఆ॥ వె॥ పప్పుదప్పళంబు - లొప్ప దప్పొప్పులు
సెప్పుకొంచుఁ దడక - విప్పుకొంచుఁ
జదుపుకొంచుఁ దిరుగ - ఛాందసుల్ మీరలు
రాచకార్యములకు - రాగఁ దగునె?॥ 47

క॥ వైశ్యం బేరా విధనకు!
వైశ్యునకున్ సమర విజయ - వాంఛల వేలా?
వశ్య యయి కులికి పైఁ బడు
వేశ్యారతి సుఖము వేద వేద్యున కేలా॥ 48

వ॥ అనిన నమ్మంత్రిజన పుంగవున కాతం డిట్లనియె. 49

క॥ నిష్ఠాహీనుండవు, ఘన
నిష్ఠురమాయాప్రలాప - నిపుణుఁడ, వీవే
జ్యేష్ఠ వితనిని నియోగి
శ్రేష్ఠుల లోపలను జెప్ప - జెప్పఁగ నేలా॥ 50

క॥ తిరుమణియు దులసిపేరులు
తిరునారాధనయు బెద్ద - తిరుగూడ వెసఁగ
ధరించి ముష్టి కిప్పుడె
తిరుగుము మంత్రాంగ ముడిగి - దాసరి వగుచున్ 51

గీ॥ బంధుడును బండితుఁడును గూర - పాటిరాయ
మంత్రివర్యుం, డతని దోలు - మడత వెట్టి
కొట్టి సన్యాసి జేసితి, - విట్టివాడ
వితని గుల శేఖరుని జేయు - టెంత నీకు!॥ 52

సీ॥ ఇయ్యనీయవుగదా - యెంత సత్కవి వచ్చి
ప్రస్తుతించిన బూటు - బహుమతైన
నుండనీయవుగదా - చండపండిత రాజ
మండలంబును సభా - మండపమున
నిల్వనీయవుగదా - నిమిషమాత్రం బైన
నాశీర్వదించు ధ- రామరులను
చూడనీయవుగదా - వేదశాస్త్ర బాహు
గానవిద్యాప్రౌఢ - గాయకులను

గీ॥ కూసుమతమార్గరతుఁడవై - కులము విడిచి
తిరుగు నీ విందు జేయ మం - త్రిత్వ మూని
త్రిప్ప. నీలాద్రిరా జిట్టు - ముప్పె యయ్యె,
భీకర వ్యాజ! యాదుర్తి - భీమరాజ!॥ 53

శా॥ సామం బేమియు లేదు, సాంత్వవచ - సందర్భమున్ నాస్తిదు
ర్గామణ్యం బధికంబు, కాముకతయు - న్నాపట్యము న్మెచ్చగా,
భీమామాత్యుండ వంచుబల్కు నరుని - నృధ్విన్ యదార్థంబహో
నీ మంత్రాంగంబుచేత, నేడు చెడియెన్ - నీలాద్రిరాజెంతయున్।

క। గణిక శ్రేష్ఠుడ వయ్యో!
గణికాంగన పొందు రాజు - గాదికి దగ దం
చణుమాత్రము జెప్పవు, నీ
గుణము తెలిసివచ్చె. బుద్ధి - కుశలుఁడవు భళీ। 55

క॥ అని వా రిరువురు నిటువలె
ఘనఘనరవసదృశనాద - గద్గదగళులై
కినుక వివాదింపంగా
విని చింతలపాటి నీల - విభు డిట్లనియెన్। 56

క॥ మీ రేటికి వాదించెద?
రూరక యుండుండు, చెలిమి - యొప్పారంగా
గౌరవము న నా మది గల
యారాటము దీర్ప బాప - డనుమస్థుఁడుగా?॥ 57

క। రతి చింత చేత నిప్పుడు
మతిపోయిన రీతి నుండు - మాకున్ సుద్దుల్
హితమతి జెప్పెదు, హాహా!
పతిచిత్త మెఱుంగ లేవు - బాపడ వయ్యున్॥ 58

వ॥ అని యతనిమీద కోపసంఘటితచిత్తుం డగుట గనుం
గొని తత్సన్నిధి గల వార లేగుమనిన నతం డాగె నంత భీమరాజుం
జూచి యేకాంతంబున నిట్లనియె. 59

క। బాపడని నేను దనియును
నోపిక జేసితిని గాని - యొఱుతును జుమ్మీ
పాపమున కోడ కిమ్మెయి
బాపన్నను భీమరాజ - పటు కోపమునన్॥ 60

వ। అనిన భీమరా జతని కిట్లనియె, 61

క। అదినైన బంది బోడవవో
యెదురించు పులిని బోడవో - యేన్గు బోడవవో
కదనమున శత్రు బోడవవో
వదరుచు నెమ్ము రాడు నట్టె - పారు బోడవవో॥ 62

క॥ అని భీమరాజు పలికిన
విని మనమున సంతసించి - వేడుకతో ని
ట్లనియెను జంద్రుని వేగం
బనుకూలము సేయు మన్న - హా! యెట్లోర్తున్॥ 63

ఉ॥ కోకిలకీరశారికల - కూకలకున్ గళహంస కేకికిన్
భీకరసిద్ధ్వాగ్భటికి - బెగ్గిలితిన్, మఱి చెప్ప నోప, నెం
దాక సహించువాడ, నెస - దాని త్రికోణముదెచ్చి చూపుమా
నా కెదలోని మన్మథక - నద్ఘన పావకతాప మాఱగన్। 64

గీ॥ మఱి విచారింప నది యాఁడి - మళ్ళ వేంక
టాభిధానప్రజావతి - యంశ బుట్టి,
సకలరతిబంధచాతుర్య - సరణి గనియె,
పూని వర్ణింప దాని కే - సాని సవతు?। 65

క॥ కావున వేంకటశాస్త్రికి
నా వల పెఱుగంగ జెప్పి - నను, నాతఁడు తా
నావలి పని సమకూర్చును
వేవేగమే భీమరాజ! - విచ్చేయు మయా। 66

వ॥ అని చెప్పి.

చ॥ పనిచిన, నాత డేగి గని - భంజితనీలతరాజగాయసం
జనితకరోటికూటము స - సాసఘృతప్లుతసత్ప్లాశమాం
సనికరవర్ధమానవిల - సత్పటువహ్నిశిఖాప్రకాటము
త్యనుపమమంత్రతంత్రకర - యాజకఘాటముయజ్ఞవాటమున్

క॥ కనుంగొని తచ్ఛాలాంతర
మున దక్షుడు బోలె యక్ష - ముగ్రంబున దా
నొనరించు వేంకటమఖిన్
జనవున గని రాజ్యకార్య - సంగతి దెలిపెన్॥ 68

క॥ తెలిపిన, మఖ యత్యంతము
బులకువొందము, భీమంత్రి - పుంగవ! నెన దా
దలచిన పని సమకూర్తును
జెలిమి వెలయు. నీ ముఖంబు - తెల్లిన పిదపన్। 69

క॥ దాతయు, దైవము నేతయు
నే తీరున గన్నతడే - యెప్పుడుగానన్

నీతోడు, భీమరాజా!
యీతని పనిసేయు టుచిత - మగుఁ గద మాకున్। 70

క॥ అని రాజుగారి దలతయు
వినయంబునఁ దెలుపు మనుచు - వేఁడిన, నతఁడున్
జనియట్ల చెప్ప, నీలా
వని విభుడుఁ గుడారమునను - వసరుచునుండెన్। 71

వ॥ అనంతరంబున నయ్యార్యరామద్రావిడ బాడబాగ్రగణ్యుం డగు వెంకటసోమపీథి నిరతపర్యుషితాన్నదాన విధానసంక్రుద్ధసుప్రసిద్ధ వృద్ధభూమీసుర వారానివారితభూరితరదారుణభాషా విశేష దోషితంబును, ప్రచండతర చండాలసరోవర పరిసరపరికల్పితానల్పవిశాలశాలాతటతటుల కుటిలాచ్ఛమత్స్య పుచ్ఛాచ్ఛాదిత కృపీట సంపాద్య మానాహీనపురోడాశ ప్రముఖాయోగ్యవస్తుయాగభాగానురాగా రహితవిహిత మహితబృందారకర బృందంబును, యథావిధివన్నిర్గాగిత దక్షిణాక్షీణ పదార్థపంచనాగుణనిరస్తోత్సాహసాహసధానవమ్రహాసోమయాజి విరాజితంబును, జామాత్యమూర్ఖమహా కఠినవాక్యతర్జనభర్జనపలాయిత సకల దేశసమాగతవివిధవిప్ర ప్రకరంబును, పరమపరిహాసక పరికల్పిత స్వచ్ఛచ్ఛాగ నాదామోదిత వేదితలాంతరపరిస్రుత ధూర్తపండిత పామరజనసమూహంబును, బ్రాహ్మణార్థ సంపాదితబహుళసత్ఫలశాక పాకభక్ష్య భోజ్యదధిఘృతగుడాదిక వస్తుసోమచౌర్యక్రియా కౌశలయాతాయాతాతతాయి శ్రేష్ఠకుమార నారాయణశాస్త్రి విశ్రుతంబును, సంభావనా సంభ్రమాలోకనార్థసమాగతవితతవారాంగనాభుజంగ పుంగవశృంగార కేళీగృహాయమానశాలావమానప్రదీప్తవిశాలకాయమాన నికాయంబును, విపులాపూపకరావోపమానపీనోపస్థాసలవికీర్ణాసోకానేక దీర్ఘతరశ్యామలకోమలరోమస్థామోద్ఘాటనపాటవ ప్రోల్లసద్బాల విధవావిరాజితతాంతగ్రేహంబును. విదార్యమాణపశువిసరకళేబర సంజనితఘనతరక్షరీతక్షతజ ప్రవాహ బిందుసందోహగ్రసనవ్యసన సంభ్రమభ్రమదభ్రభ్రమద్గృధ్రకాకఘూక కంకకాలేయక గవయగోమాయ ప్రముఖ వన్యఖగమృగజాలకోలాహల బధిరీకృత జనసమూహంబును, పరమ

నిర్భర నిర్భాగ్య దామోదర దురోదర మృగయావినోదామోద ఖేల
న్నీలాద్రినృపాల బాలిశదుష్కరకరాగ్ర సమర్పిత యాగఫలదానధారా
పూరంబునుంగా, క్రతువు సమాప్తంబు గావించి. "జన్మంబు జన్మంబు
లేకుండం గడతేఱె, మఱియు పుత్త్రియు నిజముఖకళా విలాస తిర
స్కృత చంద్రరేఖ యగు చంద్రరేఖను, గోమలాలంకార భవ్య
యగు నా కావ్యకన్యకకును నుత్తముం డగు నీలాద్రి నృపుండు
వరుం డయ్యెడు సమయంబు నయ్యె; మామకీ భాగ్య మహిమంబు
చెప్ప దరంబె?" యని సంతుష్టాంతరంగుండై చని చని 72

సీ॥ పూతిగంధాధార - పురఖాత డిండీర
భరితమై రేయకుం - భద్రవజంబు
గ్రామసూకరమాంస - ఖండకోరణవార
కంక వాయసగృధ్ర - సంకులంబు
మేకురఖాదనా - మోద సంపాదిత
తామ్రచూడాసహ్య - తటతలంబు
రతిరాజసంగరో - త్థితషిద్గజనశుక్ల
మూత్రార్ధగేహాళీ - చిత్రితంబు
గీ॥ ఘంటివీటీజనసంధాన - విహితవచన
పచనా రచనా నిపుణకుట్ట - నీ సహాయ
కరణ కారణ కౌలేయ - కంబు; వేంక
టాభిధానాతిసీచ వే - శ్యాలయంబు। 73

క॥ ఇటు నటుఁ గనుఁగొని లోనికి
లోటలోటఁ జని మంచ మెక్కి - లోలత నవి త
త్తటమునఁ గూర్చుండిన, న
కుక్కుటిలాత్ముండు కౌగలించు - కొని యి ట్లనియెన్। 74

తే॥ గీ॥ ఎంత భాగ్యంబు చేసితి - మిరుపురమును!
కాను విడకుండ యజ్ఞంబు - కలిగెఁ, జంద్ర
రేఖను దలఁచి నీలాద్రి - ఱేడు మిగుల
మోహితుఁ డయ్యె, భాగ్యమా - మోద మొదవె॥ 75

క॥ నీలాద్రి రాజు మిక్కిలి
లాలిత కృపయించె విరహ - దహనముచే, నీ
వేళం జచ్చును, వేగం
బాలో లతఁ జంత్రి నంపు - మాతని కడకున్। 76

తే॥ గీ॥ పూలమ్రాఁకులు నీవు నీ - పుత్త్రికయును
చూమువల్ల యెఱింగి బో - జుగుల వలపు
వెల్లి గొలుపుచు బలువుగ - విత్తమెల్ల
లాగుదురు, ధాత్రి మీవంటి - లంజె లేరి?॥ 77

తే॥ గీ॥ నేఁడు నీ కల్లుఁడాయెను - నీలనృపుఁడు
కూఁతురును నీవు నేనును - గొదవ లేని
సిరులఁ బొదలెద మింక, నీ - చిన్నదానిఁ
గడఁక గ్గైసేయు, మని చంద్రి - గాంచిపలికె। 78

తే॥ గీ॥ బాలరో! నీవు మిగుల సౌ - భాగ్యవతివి
వొక బొజుఁగు వోవమతి యొక్కఁ - డుత్తముండు
దొరకె, సీలాద్రిరాజు న - చ్చటితుఁడిపుడు
నిన్ను గోరి పిలువనంపె, - నేఁడు నీవు॥ 79

క॥ ఏలాగున నలయించెదొ?
యేలాగున నీలవిభుని - వలయించెదొ? మ
మ్మేలాగున రక్షించెదొ
బోలెఁ దెగడు నీదు భగము - పుణ్యముచేతన్ 80

వ॥ అనిన చంద్రరేఖ యిట్లనియె. 81

సీ॥ చూపుఁగోపులచేత - జుంబనంబులచేత
దంతక్షత నఖక్ష - తములచేత
తాడనంబులచేత - బిడనంబులచేత
గాఢపరీరంభ - కలనచేత
నుపరతికతులచే - గపట వాక్యములచే
దాఁబూలదాన వి - ధంబుచేత

కలవంబుఁబూతచేఁ - గారవింపులచేత
గాన నాట్య ప్రసం - గములచేత

సీ॥ మందు మంత్రింబులనీల - మనుజవరుని
లోలుగావించి కలధనం - బోలి లాగి
పిడవ జోగిగఁ గావించి - డించి
తెత్తు మీాసన్నిధికి నా ప్ర - తిజ్ఞ వినుఁడు॥ 82

ఆ। వె॥ దొడ్డదొడ్డ తురక - బిడ్డల నా కోడ
లందు నిరకఁ బట్టి - యడుగనెత్తిఁ
బెట్టి" లోలుఁ జేసి - వెట్టివానిగఁ జేతు"
నీలనృపుఁడు నాకుఁ - జాల గలఁడె। 83

తే। గీ। అనిన, నీవంతనేర్పరి - వగుదువమ్మ!
లెమ్మ! ముస్తీబు గమ్మ, శీ - ఘ్రమ్ముగాను
బొమ్మ యారనితమిఁ దీర్పఁ - గమ్మ విల్తు
చేతబంగరుబొమ్మ! యో - చిన్నకొమ్మ॥ 84

క। నావుడల చంద్రి యప్పుడు
భావం బలరార లేచి - పరిపరిగతులన్
వేవేగఁ జేయ దొడగెన్
గేవలశృంగార మొసలఁ - గీలుకొసంగన్ 85

క। నీలాద్రిరాజమోమున
గ్రాలెడుగడ్డంబు రీతిఁ - గనుపట్టి మహా
నీలోపస్థా భాసా
భీలతనూరుహాము లన్ని - బిరబిర బెతికెన్। 86

క అతని పెనుబాలీసుల
భాతిన్ గడుపొడవు లగుచుఁ -బ్రబలు కుచము లం
దాతత మలయాచలసం
జాతసుగంధంబు మిగుల - జానుగ నలఁదెన్। 87

క। ఘుగఘుగసుగంధబంధుర
మగుచుండెడు దూప మింకియొ - నానందమునన్

నిగనిగ నీలెపు తన ఘన
భగదేవత కాత్మవాంఛ ♦ ఫలియించుటకున్. 88

ఆ. వె. గొఱ్ఱెబొచ్చుకంటె ♦ నెఱ్ఱనై చిఱ్ఱిలా
కుఱ్ఱ వెంట్రుకలను ♦ గూడదువ్వి
తొఱ్ఱకొప్పు వెట్టి ♦ నఱుమూగను జాల
విఱ్ఱవీఁగుచుండు ♦ బిఱ్ఱబిగియ. 89

క. హరి మొగము కెగయు మొగమున
హాదళమును దళముగాఁగ ♦ నలది మహాసిం
ధురతర నేత్రయుగంబున
గరమరుదాతంగ మందు ♦ కాటుక వెట్టెన్. 90

క. సక్కి సింగారించిన
యిత్తడి సొమ్ములనుబోలి ♦ యెఱ గగ మేనన్
బిత్తడి సొమ్ములు తన కా
పత్తారణ కారణముగ ♦ బాగుగదాల్చెన్. 91

క. కంచెలలోపల గట్టి బి
గించెన్ జనుగట్టుదోయి ♦ గిరినాగులనా
డించక హితుండికుడు వడి
వంచనతో బెట్టివట్టి ♦ నైఖరిదోపన్. 92

క. ఈలీల నలంకృతయై
యాలోల వెలింగినప్పు ♦ డాశ్చర్యముగా
నీలాద్రిరాజు బట్టం
బోలోలత మెరియు పెద్ద ♦ భూతమొ యనగన్ 93

ఉ. అప్పుడు సోమయాజులు త ♦ దాకృతి వేంకటసానియుక్తుఁడై
తెప్పలు మోడ్చ కర్మిలి న ♦ టింగని, కూతుర! నీకు దుల్యయా
నొప్పులకుప్ప నిప్పుడమి ♦ నొక్కెడ జూడము, లోలవయ్యు, బా
గొప్పెదు బాలలీల గడు ♦ నూనితి మేల్బళి! యంచు మెచ్చగన్.

క. నీలాద్రిరాజు వార
స్త్రీ లోలుండయ్యెనింక ♦ జెడి వైతరిణిన్

గూలు నిటు లనుచు దెల్పెడి
పోలిక సంబోధి గ్రుంకె । బ్రొద్దు రయమునన్. 95

క. అపకారి నీలభూపతి
యపయశో మల విస్తృతముల । నలమె ననంగా
విపుల మగు కటికచీకటి
విపులాస్థలి సంబరమున । విప్పగ గప్పెన్. 96

శా. అంతన్, దారలు దోచె నంబరమునం । దా నీలభూపాధముం
డెంతే జంద్రిని గూడ దత్తరువుచుం । దిం బైన సందీయు క
త్యంతంబున్ రసపాకపు ల్లిట్టువాడమున్ । దర్పం బటంచున్ సభ
కాంతారత్నము దెల్పనో యన మహా । గాఢాతిధ్వాంతచ్ఛవిన్. 97

ఆ. వె. తాను జంద్రరేఖ । నా నెసంగుదు నంచు
సాని పుష్పితోత్తు । లోన నుబ్బ,
దాని నేతునంచు । దా గోపమున వచ్చె
నో యనంగ జంద్రు । డుదితుడయ్యె. 98

వ. అయ్యవసరంబున

ఉ. వేంకటసోమయాజియును । వేంకటపాపయు శ్రద్ధులై, కడన్
బొంకపుమాటలున్ వగలు । బుద్ధులు దద్దయు జెప్పకొంచులో
గొంకక నీలభూవిధుని । గొల్లెనలోనికి దాని దూర్చి పూ
కంకటి చెంగట న్నిలుప । గన్గొని యానరపుండు వేడుకన్. 100

ఉ. దిగ్గున లేచి దండ మిడి । ధీవర! యజ్ఞము జేసినావు మున్
బగ్గెగ, మేము మన్మథ వి । పద్దశనుండి తొలంగనిప్పుడీ
సిగ్గటికన్న దార్చితివి, । చెప్పగ శక్యమ నీ ప్రభావ? మీ
వగ్గవి గాక బాపడవె । యారయ వేంకటసోమ పీథిరో. 101

ఆ. వె. యెద్దుమానసుడవు, । యోదా తడదువు, సో
మాదుగుటవు, నీవు । మామ వైతి,
మాకు బున్నె మెలమి జే । కూరె నో! చంద్ర
రేఖ మీరు చంద్ర । రేఖ నలన. 102

క॥ నావుడు నత డిట్లనియెను,
దేవా! తావక కటాక్ష । దృష్టివలననే
కావించితి గ్రతువు; విప్రుడిది
నీవన్నియు జూచి వలచె । నీలనృపాలా। 103

సీ॥ కైశ్యంబు కందంబు, । ఘనగోధి చంద్రమః
ఖండంబు, భ్రూద్వంద్వ । కము ధనస్సు,
చక్షుస్సులు చకోర । పక్షు, లోష్ఠంబు పీ
యూష సరస్సు ప । యోధరములు
మాతంగకుంభముల్, । మలినరోమాళి పి
పీలికాశ్రేణి, గం । భీరనాభి
విషనిధి, కటి మహా । విపులసువేది. వ
క్త్రామరసంబు, మ । దన సదనము

గీ॥ పాండురాశ్వత్థభూరుహ । పత్ర, మిట్టి
సరస సౌందర్యవతి యగు । చంద్రరేఖ
నీకు దొరకెను. సంభోగ । విహితలీల
దక్కు నేలుము నీలాద్రి । ధరణిపాల॥ 104

ఆ॥ వె॥ దీని తల్లి యీమె । నా నేరస్తురాలు, మే
మిరువురమును నీకు । హితుల, మెట్లు
సాకెదవో? యటంచు । జంద్రిహస్తము దెచ్చి
యాతని చేత నుంచి । యప్పగించి। 105

క॥ ముప్పదియారేండ్లది, ముం
దెప్పుడు నొక్కరుని బొంద । దేలాగున నీ
విప్పుడు దిద్దుకొనియెదో?
మొప్పెతనము మాన్పవలయు । ముందఱ పనిలో॥ 106

వ॥ అని మరియును

శా॥ కం పేపారెడు మంచిగంధమును బు । క్కా క్రొత్తపన్నీరు క
ప్రంపున్వక్కలు నాకులున్ దబుకుతో । బర్యంక మం దుంచి తా

దంపత్యోశ్చిరకాలభోగ్య మను వృ । త్తంబుల్ మహోపస్వరం
బింపారన్ బఠియించి వేంకటమనీ । షీంద్రుండు మోదంబునన్
శా. తారామార్గము జూచి మంగళముహూ । ర్తంబిప్డే తెంచె గా?
యో రాజాగ్రణి! పుస్తెకట్టుమిక జా । గూనంగ నేలా? ధ్రువం
తే రాజా నరుణోయటంచు నుడువన్, । దేజంబు దీపింప ద
న్నారీకంఠమునన్ ఘటించెను సువ । ర్ణ ప్రస్ఫూర్తిసూత్రముల్.
క. తలబ్రాలు నోయ నవి జిల
జిల జాల్కొని మదనసదన । స్నిగ్ధస్థలిపై
బొలిచెను భావిసురత సం
కలి తేంద్రియ మిల్లుపెని । గప్పు ననుగన్. 110
వ. అనవరతంబున వేంకటశాస్త్రి యిట్లనియె. 111
శ్లో. యుభయస్వపుషి ణేం చంద్రరేఖామలముఖీమిమాం
చంద్రరేఖాం బగవతీం త్వాం నీలాద్రి ప్రజాపతే. 112
శ్లో. త్వన్మందిరే బహుళ కాంచనసిద్ధిరస్తు
వంశాభివృద్ధి రథ కాస్తు శివారవోఽస్తు
బలార్కకోటిరుచి రస్తు మలేత రాస్య!
నీలాద్రిపుణ్యజనవర్య హరిప్రసాదాత్. 113
వ. అని యాశీర్వదించి యిట్లనియె. 114
క. స్మరమందిరాంగణంబున
కరదంతక్షతము లుంచి । గాఢరతుల భీ
కరభంగి జేయ కిప్పుడు
తురతుర న వ్వేనుక మెల్ల । ద్రోయుగవలయున్. 115
ఆ. వె. ఆకు పాక చెట్టి । లోకువగా బట్టి
పూకు మెల్ల నిమిరి । నూకవలయు,
డాక జేసి వేగ । డాకంగ బోవద్దు,
నీకు దక్కె జంద్రి । నీలభూప. 116
వ. అప్పుడు వేంకటసాని యిట్లనియె. 117

క. బాలసుమీ, గోలసుమీ,
జేలసుమీ, గాఢరతులఁ । జెందెదఁ గడున్
బోలింపక తూలింపక
పాలింపుము, చంద్రి! నీవు । పాలయ్యెనికన్. 118

క. డా సిందు విడెము మరుచే
గాసిం దగ్గఱక మున్న । గా మచ్చికఁగా
జేసిందు పొమ్మి పిదపన్
నీ సేతల కెల్ల నోర్చు । నీలన్నృపాలా! 119

వ. అని చంద్రరేఖం జూచి యిట్లనియె. 120

క. నచ్చోడా! పలు వీతఁడు
మెచ్చమునకు నచ్చమునకు । యిచ్చల యుడీగా
యిచ్చును, హెచ్చుగఁ గొలువుము,
నచ్చు యిటుల సేరబోక । నందరలేకా. 121

క. దేవేరిఁ గేసదవు న
ద్భావంబున సితఁడు చేగఁ । బట్టిన నీ, వో
పూవుంబోడిరొ! విటసం
భావన పైదలపు విడిచి । బత్తి గొలువుమా. 122

సీ. పాటపాడు మటన్న । బాడక యెలుగెత్తి
పదిరిరోదనము చే । సెదవు సుమ్ము,
కాళ్లొత్తు మని వేడ । గడువడి నొత్తక
నెదురొత్తమని ఎలి । కెదవు సుమ్ము,
తమలమందిమ్మన్న । దమినీక క్రిమ్మఱు
నా కిమ్మటంచు బె । నగెదవు సుమ్ము
రతికి రమ్మని పిల్వ । రాగిల్లి డాయక
యెదనున గడకు బో । యెదవు సుమ్ము,

ఆ. వె. తురక దుండిగాడు, । దూదేకులియుగాడు
పసువులవాడు గాడు । బట్టుగాడు,

మనల నేలుచుట్టి । మనుజనాథుఁ డితండు
సెప్పినట్టులేవు । సేయు చంద్రి! 123

వ॥ నావుడు నతం డిట్లనియె. 124

ఉ। పుత్త్రిక కీలుబొమ్మ యనఁ । బోలెడు మోవి చందిరిక్
హత్తఁగఁ దోడి తెచ్చి విర । హాగ్ని హరింపఁగ జేసినావు
కుత్తమ భూషణాంబరస । ముత్కర మిచ్చెద వేగ నందు. మో
యత్త! వలన్న నిర్జితవి । యత్తల వేంకటనాను జానుగ 125

క॥ అన నవ్వుచు వారిద్దరు
జని రంతట నీలవిభుఁడు । జంద్రిని గని నూ
తన మదనకేళిఁ దేలెద
నని కోపల మోహ మొదవి । హస్తము పట్టెన్॥ 126

క॥ తలపంచి పట్టుకంకటి
గల దండము పట్టి పరలఁ । గా నొల్లక తా
వెలవెలఁ బోవుచు సిగ్గుం
గల బాలిక నోలెఁ బెనఁగఁగా నాతండుఁ॥ 127

ఉ॥ ముంగటికుచ్చు పట్టుకొని । మోహమునన్ దశయ్య గేల్చి వా
రాంగన వింత సిగ్గుపడ । నర్మమే! యెందఱఁ జిక్కి నెట్టితో
దొంగతనంపు టీ నగలు । గ్రోధి హసన్ముఖ నయ్యెఁ గౌఁగిలన్
లొంగఁగ బట్టి నన్ను రతి । లోలుఁడు జేయుము నీకు మ్రొక్కెదన్

ఉ। చంద్రుఁడు మింట నంటి నర । సంబుగ నగ్ని కరాళ విస్ఫుర
చ్చాంద్రి దిశఁగా యఁజొచ్చెను । చావుఁడు బాణము లేయఁజొచ్చెనో
చంద్రి! విలాసవిభ్రమవి । శాలకళారసలీల మీఱఁగా
సాంద్రకృపాకటాక్షమునఁ । జక్కఁగ గన్గొని కోర్కెఁ దీర్పుమా

సీ। సకలభాగ్యము లిత్తు । చక్కెర కెమ్మోవి
చవులు చూపింపవే । చంద్రరేఖ!
శంబరాంతకు చేతి । శరముల కోర్వను
జక్కఁ గౌఁగిట డాఁచు । చంద్రరేఖ!

చలమేల పూనెదు? । వలపు నిల్పఁగఁ జాలఁ
జన్ను లంటఁగ నియ్యి । చంద్రరేఖ!
తాళజాలను నీదు । కాళికి మ్రొక్కెద
స్మరమందిరము జూపు । చంద్రరేఖ!

సీ॥ కడకుఁ బోవకె నెమ్మోము । ముడుచుకొనకె
సిగ్గు విడనాడి ననుఁ గటా । క్షించి నీదు
కన్నెపాయంపు రతికేళిఁ । గలియుమి మ్మె
జాగు సేయకె కపటపుఁ । జంద్రరేఖ! 130

క॥ నీకున్ దాస్యము చేసెద,
నాకున్ గల ధన మొసంగి, । నానాగతులన్
బైకొని రతి నన్నేలుము
ప్రాకటముగఁ జంద్రసాని! । పల్లవపాణీ! 131

చ॥ సిగ విడి జాఱ, మోమువయిఁ । జెమ్మటబిందువు లూర, గబ్బిచ
న్నొగచలు నిక్కి దేఱ, దెగి । ముత్తెపుపేరులు శయ్యఁ జేరఁగా,
భగ మతిసాంద్ర మూర, జల । వంక కళంకత జిలువారఁగా
వగఁ బురుషాయితంబున న । వశ్యము నేలుము చంద్రరేఖరో!

క॥ నా విం శరాసనసన్నిభ
కేవల సుస్నిగ్ధమదన । గృహము చెమర్పం
గా వాలు బెళుకు జూపులఁ
దా వలనుగ నతని మోము । తప్పక చూచెన్ 133

క॥ ఇటువలెఁ జూచిన నాతఁడు
తటుకున నదె సమయ మనుచుఁ । దమిదీరఁగఁ గౌఁ
గిట నొత్తి మోవి మధు వటు
గుటుకు గుటుకు రనుచుఁ గడుపు । కొలందిన్ గ్రోలెన్॥

సీ॥ బుడ్డికుండలవంటి । బుగ్గలు చింబించి,
గొఱ్ఱెబొచ్చును గేరు । కురులు నిమిరి,
కప్పచిప్పలవంటి । కన్నులు ముద్దాడి,
యూద బొడ్డున కరం । బూది నిలిపి,

కొలిమి తిత్తులఁ బోలు - కుచములు పీకించి
మరగాళ్ళఁ దెగడెడు - కరములంటి
కొంగకంఠముఁవంటి - కుతుక గోరులవించి,
పులిబోను బోలెడి - పూకు చమిరి
గీ. వెడద కుంచముగో ౖవేలు - వెట్టినట్లు
యోనిలో గామదండము - నొత్తిదూర్చి
వెనుకకును ముంగలికి నూగు - కొనుచు నీల
ధారుణీశుండుఁనడి వడి - దాఁక నదియు. 135
క. ములు నల్లమందు మాజుము
తిని యున్నది గాన మేను - తిమ్మిరిగొని యా
తని తాకుఁలకుఁ జలించక
తన నేగుపు గోపు జూవ - దలచి కడంకన్. 136
క. భగము వికసింపఁ జేయుచు
బిగ బట్టుచు లోన జొర న - భేద్యంబుగ ద
వ్వగ ౖదోయుచు బెణకించుచు
బిగి తొడలం జుట్టి పట్టి - బిట్టులరించెన్. 137
సీ. పారదోపమపీర్య - ధారపతిత భగం
స్తనచర్మభ స్త్రికా - తాండవంబు
కక్షప్రదేశ ని - ర్గతఘర్మ సలిలంబులు
చక్రక్రమచపే - చాలనంబు
భూరితరాపాన - మారుతోద్ధూతంబు
ఘన దేహ దుర్గంధ - గంధిలంబు
శునకబంధ విశేష - వినమిత మేఢ్రంబు
క్రీడారచితపాద - తాడనంబు
గీ. గార్దభస్వరనిస్సర ద్గ్రామ్యవచన
మమితరోదనజలపూరి - తాననంబు
చంద్రరేఖాభిదానవే - శ్యాజలాస్య
ప్రథమ సురతంబు నీలభూ - పతి గరంచె.

వ॥ ఇవ్విధంబున సమరతిఁ గావించి నప్పు డప్పాడు పుంబో
టిమిన్న మున్నెరికంబున నన్నీలాద్రి రాజపుంగవుపై లంఘించి హుంక
రించి జంకించుకయు లేక సంకోచంబు మాని 'ఇంక నాచేతం జిక్కితి'
వెక్కడికిఁ బోయెదవు? నిలు నిలు, నా యువరతి చమత్కారంబు
తోరంబుగాఁ జూపెదఁ బరాకుగాకు, రాకొమారా మాటాడక నా
కేమి మెప్పులిప్పు డిచ్చెదవో మది నెంచుకొమ్ము" అని చెక్కిలి
నొక్కి యక్కునం గ్రక్కునం దన లంబమానపీన స్తనంబులు గది
యించి నునుదొడలఁ గుదియించి సడలని మదంబున మదంబునం
దన మదన సదనంబున నతని మేహనంబును నమోఘంబుగాఁ దగిలిం
చుకొని ముమ్మరమ్ముగా దొమ్మరికొమ్మ గడ గడసియాడు చందం
బున సంభ్రమించుచు లాగివైచు చందంబున నొత్తుచు మేను మేన
హత్తింపుచుఁ దత్తరింపకఁ గొంచెపడకఁ దిట్టతనంబుఁ దెచ్చుకొని
విచ్చలవిడి ముచ్చటలెల్లం దీరఁ జనుమిట్టల గట్టిగ బిగఁ బట్టి యిటట్టు
బెసంగకఁ దడంబడక గుట్టు చెడకఁ జేతులు పట్టువిడక నెదురు
కట్టింపు మని చేయి మూర్పు మని. యదుగు తప్పె నని మించఁ
బలుకుచుఁ గులుకుచుఁ గోడె పాయంపు సాడింపు సాలెవాఁడు ఘుళుకు
ఘుళుకు మన బలక చుదలుగ దాటించు వాటంబున నోటుపడక
నీటు జూపుచు, బరిభ్రమణ వేగంబునం గరపాదభూషణ విశేషం
బులు ఘల్లు ఘల్లు మని భీషణంబుగ ఘోషింప నవ్యాకరోపాల
లామంబు పెదవి పెదవిం గదియం దనసదుద వాడి మొన వంటం బట్టి
పీల్చుచు చిట్టికుట్టి వెంట్రుకల తొట్టికొప్పు వీడి యక్కటి వ్రదేశం
బున నటియింప గుండలంబులు గండతలంబునం దాఁడవింప గోద్ద
కంప సొంపునం బెంపారు కంపుమేనుల ననూనంబుగా గ్రమ్ము
ముమ్మరింపు జెమ్మటసోన లతని దుర్భరతరసంపృథమాన దేహ శాల్మ
లీద్రుమంబు నందు దిగజాఱి వీరుల సివం బెత్తిన లాగున నూగు
లాడు చుండం గని యా వ్రజాపతిసేత దీర్చుకొని క్రమ్మఱ నమ్మరు
దురంబున కెదిరించి వలవని చలమ్ము హెచ్చ బెచ్చు పెరుగు
మచ్చరంబున సమదమ్ముగ నదుముకొనిన నదియు వదలక వదరుచు

గుది గొన్న తమకంబునం దలంకక నెదురుదాక ధాక నిద్దఱుఁ దద్దయు
సంభ్రమంబును జలంబును జయకాంక్షయు మనంబునం బెనంగొన
నగ్గలంబుగ నిగ్గుచు వెనుకకుం దగ్గుచు మొగ్గరించుచు బగ్గెలు సెప్పు
కొనుచు జెండు చెండుగ బండబండగ దాకులాడు నెడ న చ్చంద్ర
రేఖ బవిటజనసంయోగ జనితచాతుర్య కళాధుర్య కావున మొగ్గ
వేసి యోటుపడం జేయ సమకట్టిన నాదిట్ట మట్టితేసును బహుగణి
కా విలాసినీదాసికాసంభోగ సంభృతనైపుణిగుణ గణ్యుండు గావున
వెనుదీయక ననుదొడలం దాని నడుము బిగించి మూ త్రొడ్డుచు
దెబుకు తెబుకు మను చప్పుడు లుప్పతిల్ల బిట్టట్టుసేతల నెట్టుకొని
గుట్టువదలక పట్టువట్టి నూటి దప్పకుండ గండుమీఱి మారొర్కొన్న
మహోషంబుల డంబున, జిత్తకుక్కల విధంబున, చీంబోతుల భాతి,
మాలమూసటేండ్లం బోలె, మార్జాలంబుల కైవడి, మరకంపు పెను
బాముల చందంబున, మదించిన కోడిపుంజులమాడ్కి, లకుముకుల
లాగున, గొత్తెపొట్టేళ్ళ భాతి, గుంటుక దోలులీల. కొత్త చేసిన
కైవడి, చిట్టాముదము గుమ్మ్మ నేర్పున గొంకుజంకు లేక,
సమరతి యుపరతి బంధంబులం దేల జిలజిల మరుజలంబును జాలు
కొని తదీయకయ్యాతలంబున బడి వెల్లి విరిసి సెలయేరు లై పాఱ
మహామైధున సంకల్పసంభోగ క్రీడావినోదంబులు నూపి యలసి సొలసి
తొడల తొడలును, బాహువుల బాహువులును, మోవిని మోవియు,
మొగంబున మొగంబును, పదంబుల పదంబును, నురంబున నురం
బును, భగంబున లింగంబును, గదియ గాగలించుకొని దీర్ఘ నిద్రా
సమాయుక్తనేత్రులై పడియుండి రనంతరంబున. 139

క। తమ్ముల జక్రమ్ముల నధి
కమ్ముగ బాధించు రాజు ♦ కాంతి దొరగి వే
గమ్మున గ్రుంకెన్ దద్గతి
గ్రుమ్మరు నీలాద్రిరాజు ♦ గ్రుంకక యున్నె। 140

క। అల నీలాద్రి మహీపుం
డెలమిని జంద్రిని రమించి ♦ యొంతయు దేజో

బలహీను డగుట దెలుపన్
దెలుపు వాడమి నట్లు తూర్పు । తెలతెలవారెన్॥ 141
క॥ ఇనవంశ సంభవుండై
ఘనసన్మార్గంబు దొరగి । కాముకుడౌ నీ
లన్నృపతి గా దన గినుకన్
జనుదెంచె ననంగ నపుడు । సవితృడు దోచెన్॥ 142
తే॥గీ॥ అంత జింతలవాటి నీ । లాద్రిరాజు
మొగము వెల వెల బోవంగ । సగుడి లేచె
చంద్రరేఖయు ముఖకాంతి । సడలి కనుల
నుసుమురొంచును మేల్కాంచి । మసలుచుండె॥ 143
వ॥ అత్తరి నా రాజోత్తముండు దానిం గూర్చి యిట్లనియె. 144
క॥ నావంటి రసికు డెందము
గేవలముగ గరగ జేసి । కేరుచు, మిగులన్
భావభవకేళి దాను ని
గావించితి, నీకు సాటి । గారే సానుల్॥
క॥ నీ మొగము నీ త్రికోణము
నీ మెఱుగుం గన్నుదోయి । నీ నునుదొడలున్
నీ మోవి నీ కుచంబులు
నా మది నిక మరువ జాల । నమ్మును బాలా
క॥ సొమ్ములు చీరలును వరాల్
సమ్మతమున నీకు నిత్తు । సత్యం, బిక నా
సొమ్మోయి యుండుము విట సం
ఘమ్ములతో జెలిమి మాని । కలికీ! యెపుడున్॥ 147
ఆ॥ వె॥ సానిదాననంచు । బూని లోలో వెచ్చ
కాంద్ర గూడ నేను । గాంచినపుడె
చన్ను ముక్కు మోవి । నున్న గొల్లియు జిత్తి
కొప్పు గోసి వెళ్ళ । గొట్టువాడ॥ 148

క. రాయవరంబున నీ క
ళ్యాయత గేహంబు గట్టి । యుం దుంచెద. నీ
వే యెడకు బోక యుండుము,
నీ యండనె యుండువాడ । నే నచ్చోటన్. 149

తే. గీ. నాపుడు న దిట్టు లనియెను । దేవ! నాకు
నీవు దయ దండ జిక్కుట । కేవలముగ
సకల సామ్రాజ్య మిచ్చుటె,। సంశయంబు
లేదు. నీదాననై యుందు । మోదమునను. 150

క. నీకంటె లోని చుట్టము
నా కిచ్చెదు నాడు గలడె? । నానా గతులన్
జేకొని కాపాడుము నను
గాకర! యెవ్వరిని జేరి । నరుగక యుందున్. 151

వ. అంత నంతకుమున్నె గోతియొద్ద నక్క చందంబున ద్వార బంధమ్మునకడ గాచుకొనియున్నవాడు గావున వేంకట సోమయాజి యు దంతయు నాలకించి పక్కన లోనికిం బ్రవేశించి యిట్లనియె.

క, ఇషు వినుము చంద్రరేఖా!
భమరకమువలె నిన్ను జేత । బట్టి, యెవనిన్
విషయింప నీయ గట్టిగ
మృష గాదని పలికె మిగుల । బ్రేమదలిర్పన్. 152

వ అయ్యవసరంబున,

సీ. ప్రాతపుట్టము గట్టి । పూత చెందిర వెట్టి
పాగ చెప్పులు మెట్టి । చేత గట్టి
కోలపోలుచు బూని । చాల మధ్యం బాని
ప్రేలుకొంచును, గూను । గ్రాల యోని
పుండ్లు కీగలు వ్రాల । జంజ్లు బొడ్డున దూల,
గండ్ల వునులు గార, । రొండ్లు వ్రేల,

నోర దేగు గాఁ ౹ యూర బేరము మీఱ,
సారె వయ్యెద జాఱి ౹ యూరఁ జేర,
గీ. జారి సెముకుచు బడబడ ౹ దగ్గుకొనుచు
నప్పుడు వేంకటసాని నీ ౹ లాద్రిరాజు
గొల్లెనకు నాతులటు పాయఁ ౹ గొనుచు లోని
కరిగి చే మొత్తి మ్రొక్కి యి ౹ ట్లనుచుఁ బలికె. 155

క. నీ బానిసతొత్తిది, దయ
చే బాసల నిచ్చు చాలఁ ౹ జేపట్టు మిఁకన్
గాబాగూబిగఁ జేయక
నీ బంతిపఁ గూడు గుడువు ౹ నీలాద్రినృపా! 156

వ. అనిన నతం డత్యంత రంతోషస్వాంతుండై యట్ల చేసెద
నని దానికిం బీతాంబరాదికంబు నొసంగి చంద్రియె లోకంబుగా
మెలగుచుండె. 157

సీ. రతిఁ జేసి యలసిన ౹ ధృతి దాని మన్మథా
గార ద్రవం బెల్లఁ ౹ గడిగి తుడుచు,
నాఁకఁ జుట్టి యొసంగి ౹ లది తమ్మలము సేయఁ
దమ్మగైకొని నోరఁ ౹ గ్రమ్మి నమలు
నది మదిర గొనంగ ౹ నది మంచిదే యని
తచ్ఛేషహాల యా ౹ దమున ద్రాపు
నిదురించు తఱి దాని ౹ పదములుఁ దొడలు త్రి
కోణంబు సుఖముగా ౹ గ్రుద్ది పిసుకు
గీ. మెల్లనే దాని మంచము ౹ నల్లిజంపు,
లావు గుబ్బల గంధ మ ౹ లంది, నిడుద

క్రొమ్ముడిని పూవుబెత్తులఁ - గూర్చు, వలపు
గులుకు నీలాద్రిభూపాల - మలహారుండు. 158

క. ఇల్లెఱుగక వట్టెఱుగక
యెల్లధనము దానికిచ్చి - యెగ్గును సిగ్గున్
జెల్లఁగఁ దత్పాద ద్వయ
పల్లవముల దండ మురిసి - పడి కాపుండెన్, 159

తే. గీ. పుడమిపై గూఁదలంచెను - బుడ్డవేడ్క
కాడఁనెడు మాట చంద్రరే - ఖకును నీల
ధరణీవరునకుఁ జెల్లెను - కత్కథా వి
ధాన మెఱిగించితిని నీకుఁ - దథ్యముగను. 160

తే. గీ. అనుచు దంబళి వీరభ - ద్రార్యమణికి
నంబినరశింహుఁ డతులితా - నంద హృదయు
కమల్కుఁడై చెప్పి యంతట - సముచితగతి
నతని వీడ్కొని చనె దేవ - తార్చనకును. 161

క. వాచాగోచరముగ భువి
నాచంద్రార్కంబు గాఁగ - హాస్యరసముచే
నా చంద్రరేఖ కథయును
నీ చరితయుఁ జెప్పినాఁడ - నీలనృపాలా. 162

క. ఈ కృతికి సమముగాఁ గృతి
నే కవులును జెప్పఁజాల, - రిది బిరుదము, భూ
లోకము రాజుల లోపల
నీకు దొరకె హాస్యలీల - నీలనృపాలా. 163

చ. ధరణియు మేఘమార్గమును - దారలుఁ దామరసాప్త చంద్రది
క్కరటిగిరీంద్ర శేషఫణి - కంథికిటీశ్వర కూర్మనాయకుల్
స్థిరముగ నెంతకాలము వ - సింతురు, తత్క్రియ నీ ప్రబంధ ము
ర్వర సరసోత్తముల్ కవులు వర్ణన సేయఁగనుండుగావుతన్.

క. చేటీవధూటికాకుచ
కోటీరంలబ్ధవిపుల - వంకో
త్పాటనకరఖరనఖర! ని
కాటోపమ ఘోరరూప! - యార్యమపా. 165

స్రగ్విణి. రాచిరాజాన్వయా! రామదావానలా!
యాచకస్తోక మేఘౌఘఝంఝానిలా!
నీచవారాంగనా నిత్యరత్యాదరా!
పాచకాభార! నిర్భాగ్యదామోదరా. 160

— గద్యము —

ఇది శ్రీమజ్జగన్నాధదేవ కరుణాకటాక్షవీక్షణానుక్షణసంలబ్ధసరసకవితా
విచిత్ర సలలితా స్థంబసూత్ర కౌండిన్యసగోత్ర కూచిమంచి కుల
పవిత్ర గంగనామాత్యపుత్ర మానితా నూనసమాన నానా
విధరంగత్రిలింగదేశ భాషావిశేష భూషితాశేషకవితావిలా
సభానురాశిర్వసర్వలక్షణ సారసంగ్రహోద్దామ శుద్ధాం
ధ్ర రామాయణ ప్రముఖబహుళ ప్రబంధ నిబంధన
బంధుర విధాన నవీనశబ్ద శాసన బిరుదాభిరామ
తిమ్మకవి సార్వభౌమ సహోదర గురుయశో
మేదుర వివిధవిద్వజ్జనవిధేయ జగన్నాధ
నామధేయ ప్రణీతంబైనచంద్రరేఖా
విలాపంబను హాస్యరస ప్రబంధ
రాజంబునం తృతీయా
శ్వాసంబు
సంపూర్ణము

కామగ్రంథమాల—నాలుగవ గ్రంథము.

శృంగారపంచకము

ఇందుగల గ్రంథములు

జాబులు
గ్రంథకర్త
సెట్టి లక్ష్మీనరసింహం

సరసోక్తియుక్త
కృష్ణశతకము
గ్రంథకర్త
సెట్టి లక్ష్మీనరసింహం

రసికాభిలాషము
గ్రంథకర్త
కవిసార్వభౌమ
శ్రీనాథుఁడు

సరసచాటువులు
గ్రంథకర్త
సెట్టి లక్ష్మీనరసింహం

పూర్వకవులు
చాటువులు

Copy Right
Reserved

చందాదారులకు మాత్రమే.
పోష్టుఖర్చులు సహా
వెల రు 1-4-0

భూమిక

మ. రా. రా. శ్రీ సెట్టిలక్ష్మీనరసింహము గారిచే రచింపఁబడిన 1 జాబులు – మొదటిభాగము. 2 జాబులు – రెండవ భాగము. 3 వరసోక్తియుక్త కృష్ణశతకము. 4 వరచాటువులు, 5 కవిసార్వభౌమ శ్రీనాథకృత మగు – రసికాభిలాషము. ఇంక నితరకవులచాటువులు. ఈయైదింటి నిందు ముద్రించి శృంగారపంచక మని నామకరణ మొనర్చి 4వ గ్రంథముగా వెలువరించితిమి. కావున మాచందాదారు లెల్లరు సాదరముగా నాదరింతురని తలంచు చున్నారము. మాకు సర్వహక్కుల నొసంగి యీశృంగారపంచకమును మాచే వెలువరింపఁజేసిన శ్రీ శ్రీ శ్రీ సెట్టి లక్ష్మీనరసింహముగారి కెంతయు కృతజ్ఞులము.

స్వవిషయము:— ఆంధ్రరతిరహస్యము కొఱకు చందాదారులందఱాత్రముతో వ్రాయు జాబు లందుకొను చున్నారము. రతిరహస్యమున మేము ప్రకటించిన యర్ధశౌశీతి కాక మిగిలిన యర్ధ చౌశీతి బొమ్మలు మా యశ్రద్ధవలన చెదపురుగుల పాలాయెను కనుక సంభోగసమయమున నిజముగాఁ దీయ బడిన యన్యదేశీయుల ఛాయపటముల నుండి చేయఁ బడిన చిత్రములతో నాంధ్ర రతి రహస్యమును వెలువరింపఁ దలఁచితిమి. ఇంక నారుమాసములలో 5 వ గ్రంథముగా నాంధ్ర రతిరహస్యమును వెలువరింపఁగల మని చందాదారులకుఁ దెల్పుకొను చున్నారము.

10-12-1922 }
పుదుచ్చేరి }

ఇట్లు
యస్. చిన్నయ్య.

శ్రీ ర స్తు.

★ జాబులు ★

మొదటి భాగము

శ్రీ మద్రమాకుమార స
తీమహితవిలాసవతిని దీర్ఘాయువుగా
ప్రేమంబున దీవించుచు,
ఆమీఁదటఁ బ్రియుఁడు వ్రాయునది యేమనఁగా.

ఉ, ఏనిమిషంబునందు నిను నేఁ గనుఁగొంటినొ యంతనుండి నా
మానసమన్యచింతలను మాని, యదేమి కతంబొ గాని, నీ
పైనె స్థిరంబుగా నిలిచి, పంతము పట్టినయట్టి మాడ్కి నీ
ధ్యానముతప్ప వేఱువిషయంబులు తోఁపగ నీయదో చెలీ. 2

చ, రమణుని నాల్కపై నౌశ సరస్వతిమాత్రమె సంతతంబు వా
సము నొనరించు నందు; రది; సత్యముకాదు, మదీయజిహ్వపై
రమణీ చిరనితనంబుగ నిరంతరమున్ వసియుంతు వీవు ధ్యా
నము జపమున్ ఫలించి, మఱి నాకు లభించుత నీదు పొందికన్. 3

ఉ. ఇంగిత యోర్తె తాను హృదయేశుని డెందము పాయ దన్న పే
రొందె నటంచు లోకు లనుచుందురు, నీవును గాపురంబు నా
డెందము నందుఁ బెట్టి కదలింపవు కాలిని నిన్ను నాదు భా
గ్యేందిర వందునో, స్మర జయేందిర వందునో! సుందరీమణీ. 4

ఉ. నగముశరీర మొక్కటె కొసంగ, శిరంబునఁ దాల్చె నొక్కఁడైన్
తగులము కల్గి యీశ్వరుఁడు తన్విరో, నేనును నీ నిమిత్తమై
నగ మయితిన్, భవచ్చరణ సారసముల్ శిరమందుఁ దాల్ప నం
టేఁ గనుకఁ గైకొనంగదవె నీ హృదయేశ్వరుఁగా గృపన్ ననున్

ఉ. కన్నులు వేయి యింద్రునకుఁ గల్గుట నిక్కము గాదొ గాని, వే
గన్నులు నేను బెట్టుకొని గౌతమనాతిని బోలు రూపసం
పన్నను, నిన్నుఁ గందుజుమి, భామిని నీ యెడ లెల్ల రాయి గా
కున్నను,నకటా! హృదయ మొక్కటి మాత్రము రాయియే
యగున్. 6

ఉ. చాలరు నీకుఁ గంతు దొరసానియు, మంతన కెక్కినట్టి యా
వేలుపుసానియున్ నరస విభ్రమరూప విలాససంపదన్,
లోలవిలోచనా, జగతిలో దొరసానులు సాను లెల్ల నీ
కాలిని గల్లు గోళ్ళ కెనగా రిఁక జక్కనిచుక్క లైననున్ 7

—♦ (గొలుసు సీసము) ♦—

సీ. ఓ బళా! యో యబలా నీ కులుకులు! రూ
పునకు గోవునను నిన్ బోలరు వర
లోకమున కలుకులును, వేలుపుఁ జిలుక
లకొలుకులు, నహాబళా! మదనుప
దను ములుకు లగుఁ గదా నీ కనుబెళుకు
లు ? బళీబళీ ! నీ జిలిబిలి పలుకు
లు? పులకండపలుకులు, బళీ! నీ మెయి తళు
కులు తొలి మెఱుపులకుం గరపుఁ గ

తే. గీ. ళుకులు, మొగము వెన్నెలలఁ జిలుకును, పెదవి
నుండి కెమోదవి! మధు వొలుకును, వృథివిని ని
తీకురు లసిత కాంతులతో నలుకును, ముంగు
రు లళికులమునకు సమకూరుచు నళుకును. 8

ఉ, సమ్ము సుమాస్త్రి నానగ ఘనమ్ముసుమా నెరవేణి, మేను నూ
నమ్ముసుమా, ముఖమ్ము నళినమ్ముసుమా, చిఱునవ్వు నవ్య ఫే
నమ్ముసుమా, మెఱుంగు రతనమ్ముసుమా యధరమ్ము, చూపు మీ
నమ్ముసుమా, మృగాక్షి గగనమ్ముసుమా నునుగౌను నీ కహా। 9

ఉ. చిల్వలరాయ దూడిగము చేయఁగ వచ్చును నీదు వేణికిన్,
కల్వలవిందు నీ మొగము కన్గొని సంతసె జో హుకమ్మనున్
కొ ల్వొనరించు నీదు తళుకుంగనుదోయికి గండుమీలు, నీ
చెల్వము నెన్న నల్వకును చిల్వలతేనికి నౌన చెల్వరో. 10

ఉ. కోకిలకాకలీధ్వనులకున్ గురుపీఠము నీదుకంఠ మిం
తీ, కలహంససంతతికి నీ గమనం బుపదేశకర్త, నీ
యాకృతి మేనకాదిలలనాంగులకున్ బడి పెద్ద, యద్దిరా!
నీకడనేకదా యొరులు నేర్పులు తీర్పులు నేర్చుకోవలెన్. 11

సీ. కడుపునఁ గన్నట్టి గారాబుబిడ్డలు
మొలకతుమ్మెదలు నీ ముంగురులకు,
దరిఁ జేరి తుళ్ళెడి దగ్గరచుట్టాలు
గండుబేడిసలు నీ కన్నుఁగవకు
చెవిలోన మంతనాల్ చెప్పునేస్తంబులు
పదరుకోయిలలు నీ పలుకులకును,
అడుగుల మడుగులొత్తెడి పనికత్తెలు
చిగురుగుత్తులు నీదు చేతులకును,
ఆ. వె. ఒదిగి మెదిగి తిరుగు చున్నట్టి యాశ్రితు
లంచగములు నీదుయానములకు,
జాతిబందుగులు వసందైనజాజులు
కలుకులాడి, నీదు పలువరుసకు. 12

ఉ. చాన సువర్ణదానమును సల్పును నీదు శరీర కాంతి, భూ
దానము సల్పు నీ కటి, సదా తిలదానముసల్పు నాస, యౌ
రా! నిరతాన్నదాన మమరాళికి సల్పును నీదు మోవియున్,
నే నిను నీవి వేఁడితిని నీవిక లే దనఁ బోకొసంగుమా. 17

చ. రజమును దాల్చు పుష్పనికరంబును, చెమ్మను బూను పల్లవ
వ్రజమును, తేజముం గల సువర్ణము, గాలికి నూఁగు తీఁగ ల
భ్రజనితమైన గ్రొమ్మెఱుఁగు పంక్తియు నీ తనువందుఁ గూర్చి ని
న్నజుఁడటు పంచభూతనిచయంబునఁ సృజియించెఁ గోమలీ. 18

ఉ. తేనె యనంటిపండ్లఁ గల తియ్యఁదనంబల దొండపండ్లలోఁ
గానఁగ వచ్చునేని, యటుగాక యన దొండపండ్ల కెం
పైనను గల్గెనేని, సరియౌ ననవచ్చును మోవికిన్,
మానిని! నీ బెడంగు లసమానము లై విలసిల్లు సృష్టిలోన్. 19

ఉ. తామరతూండ్లటంచును, లతాయుగమంచును, బువ్వుదండలం
చీ మొయి నీదు బాహువుల నెన్నుదు రన్నివిధాల నందఱున్,
కాముఁడు నీకునాడ నను గట్టిగఁ గట్టిన మోహపాశము
ల్గా మది నేఁ దనంచెదను గామిని, గంధగజేంద్రగామినీ. 20

చ. ఇలపయి నీదు కౌను గుఱియించి వివాదము లుద్భవిల్లఁగా,
కలదని, మింటికిం బయిని గ్రాలు నటంచును కొందఱాస్తికుల్
పలుకుదు రద్ది కేవల మబద్ధ, మొకింతయుఁ గాను నీకుఁ దా
య్యాలి, సఖీ, లేదు, లేదనుచు నాస్తికవాదము లేను సల్పెదన్. 21

చ. మదమునదంతి వాటకు సమంబుగ నీనడ లేన్గు నెన్నడల్
గద, తొడ లేన్గుతుండములె, గండరుచుల్ కరిదంతతుల్యముల్
గన, మరి యొక్క-సామ్యమును గద్దది చెప్పితినేని, నీకు ని
ౘవపు నటంచు జంకుమోయి నూరకయుండుఁ జకోరలోచనా, 22

ఉ. లేతగులాబిరేకుల వలెం జెలువారును నీ కపోలముల్,
వాతెఱ జాతికెంపవలెఁగ వచ్చును, సంపెంగ వాస, చంద్రులో
పాతిక నెన్నొసల్, కనులు పద్మదళంబులు. శ్రీలు కర్ణముల్
నాతి, భవన్ముఖంబు నలినంబుల వైరియె యెల్ల రీతులన్. 23

శా. పట్టాకత్తియె సుమ్ము నీదుజడ, యాపై కన్బొమల్ విండ్లె, య
ట్టిట్టుం బర్వెడి చూపులమ్ములె, యయారే! నీయొయారంబులే
కొట్టన్ వచ్చిన యట్టిమాడ్కిగను నాకుం జూడఁ జూడంగఁ జా
పట్టెన్. నిన్ శరణంటి నన్ గరుణఁ జేపట్టంగదే యంగనా. 24

సీ. గిరగిర నీదు ముంగురుల సుళ్ళంబడి
మరలలే కుండె నా మానసంబు,
బిరబిర నీదు బిత్తరపుఁ జూపుఁదూపు
గుములు నాఁటెను నాదు గుండెయందు,
గరగర లాడు నీబిగువు పయ్యెదవల
లోఁ జిక్కుపడియె నా లోచనములు,
జరజర నీదు కేశంబులం దొరఁగు చీఁ
కటి నాకు కామాంధకార మయ్యె,
గీ. పరపరన్ గుత్తుకను గోయు కిరుసుకత్తి
యాచు నీదు కీల్జడ నాకు దోఁచు చుండె
చుఱుచుఱన్ వెన్నెలట్లు నీ చిఱునగవును
సోఁకుచుండె నా మేనికి సుందరాంగి. 25

చ. దిరిసెనపూవె చూనె భవదీయశరీరము, నీదు నేత్రముల్
విరిసిన కల్వపువ్వు, లరవిందము నీవదనంబు, మల్లెపూ
వరుసను బోలుఁ బల్వరుస, వాతెఱ మంకెన, పువ్వుబోఁడి, నీ
దిరిసెన మబ్బు మున్ను సుమధ్వనుని బువ్వులఁ బూజచేసినన్. 26

సీ. చక్రసామ్యంబు నీ జఘనప్రదేశ మొ
కట్టికె కా, దింక రెండిటికిఁ గలదు
దాడిమీబీజయము నీ దంతవితాన మొ
కట్టికె కా, దింక రెండింటికిఁ గలదు
కరులతో వాదు నీగమనవిలాస మొ
కట్టికె కా, దింక రెండింటికిఁ గలదు,
బింబరూపము నీ పెదవి చక్కఁదన మొ
కట్టికె కా, దింక రెండింటికిఁ గలదు
గీ॥ తరుణి, సంఖ్యచే రెండని ద్వైతముగను
చెప్పుటే గాని, సరిగ చర్చించి చూచు
వారి కెల్ల నభేదభావంబు తోఁచు
చుంట నద్వైతముగఁ జెప్పు టుచితమేమొ. 23

శా॥ నాణెం బౌ రత గాలదుద్దులును, సొన్నాటంకపుం బేసు, వి
న్నాణంబౌ పుదుచేరిచేత జిగినీ నానున్ సువర్ణంపు టౌ
డ్డాణంబుం, దళమైన నాగరము మేల్పంకీలునున్.-కంకణాల్
రాణింపం మదరాసివాడ మన నారాణీ, విరాజిల్లవే. 24

ఉ. కామిని, పచ్చపట్టురవికన్ బిగి గల్గ ధరించి, మేలి బా
లామణిచీరఁ దాలిచి, తళత్తళ లాడెడి దుద్దు లాదిగా
హేమవిభూషణప్రతతు లెన్నిరొ మేనున బూని నట్టి నీ
గోము తలంచుచున్ మఱపు గొందుఁగదే యితరప్రపంచమున్.

శా. జాకెట్టున్ జలతారుచీరయును భూషల్ దాల్చి, దోషాకరుం
చేకొట్టం గలమోముతో వెలయు నీ చెల్వంబు వీక్షించినం
వాకట్టుఁ గద మెట్టివారికిని, చెల్వా విల్వకే యిత్తువో,
కాకట్టింతువొ? నీమనంబు వశ మొనరింపఁజేయుమా నాఁకికన్.

చ. విపులము గాఁగ కుచ్చెళులు వీడలమవ్వవ శోభచుండ పైఁ
టవరికిణీఁ కట్టుకొని, దగ్గఱిపింజలు కల్గినట్టి వ
న్నెపు తెలిరైకయుం దొడిగి, నాడెపుగుమ్మటమట్లు నీవు నా
కెపుడును దోఁచుచుందువుగదే జగదేక విలాసినీమణీ. 27

ఉ. జాఱుగ కేశముల్ ముడిచి చక్కనిదొక్క గులాబిపువ్వు పై
జేర్చి, బాగుగా చలువచేసిన తెల్లనిచీరకట్టి, క
ట్చాగవికన్ ధరించి, మెయి భారపుసొమ్ములులేని నీదు సిం
గారము కన్నవారలకు కన్నులపండుగ కన్నెమిన్నరో. 28

చ, వదులుగ వల్లినట్టిజడ, వంగి మొగంబున మూఁగుముంగురుల్
నుదుటి సిలాఖుచుక్కయు, కనుగవ కాటుకరేఖ, సన్నపై
పొదలెడి తెల్లవుట్టమును ఫుక్కిటవీడెము చేత నెఱనా
పెవవియు, నీకు పెట్టియును బెట్టనిసొమ్ములు కావెకొమ్మరో. 29

ఉ. బాపురె! నీ మొగంబునకు పౌడరుచల్లుటయేల! సబ్బుతో
రాపిడియేలమేని! కధరంబునకుం దనులంపుఁ గెంజగిం
దోఁపగ జేయనేల! కనుదోయికి కాటుకయేటికి? కో వదం
తీ! పునరుక్తిదోషమున కివ్వి యుదాహరణంబు లౌఁ జుమీ.

చ. దిటముగవల్లి గుండ్రముగ దీర్చినకీల్జడ యొక్కమారు, వ్రేల్
జట యొకమాఱు, గుత్తముగు జార్ముడి యింకొకమాఱు, మేలిము
చ్చటముడి యొక్కమారు, కడుచక్కనికొప్పుగ యొక్కమారుగా
కుటిలకచా, ధపత్కచము గూర్తువు నామది చిక్కుపొందగన్. 31

చ. విరియని మల్లెమొగ్గ లొకవేళను, వీడిన యుట్టిసంపెఁగల్
మఱియొకవేళ, చక్కని గులాబులు వేరొకవేళ, గేదగుల్
మఱియొకవేళ గాఁగ కుసుమంబులు వేణినిదాల్చి పువ్వుబోఁ
డిరో, పువ్వువిల్తునారసము సేవను నాఁటెదు నామనంబునన్. 32

చ. సగము శరీరమున్ దలుపుచాటున దాఁచి, సగంబు వీధిలో
కనపడు నట్లుగా నహరహంబును నిల్చినయట్టి నిన్ను ర
క్తిగఁ గనుచుండుటన్ భ్రమరకీటక నీతిని నాశరీరమున్
ముగుద సగంబె యయ్యెఁ బరిపూర్ణకృపం గనిపింపుమా యిఁకన్ 33

ఉ. పేశలవారి, స్నానమయి పెన్నెరులం దడియార్చి మేడపై
కేశచయంబు చిక్కుఁ దొలఁగించుచు నీవు పచారుచేయుచో,
రాశిగనున్న మబ్బులఁ దొరంగు శశాంకునిబోలు నీ మొగం
బాశ మదీయదృక్కువలయంబులకుం గలిగించు టబ్రమే, 34

శా. డాబామీఁదను సందెచీకటితటిన్ డాబొప్పఁగా నీవు ము
స్తాబై చల్లనిగాలికై తిరుగఁగా, స్వర్లోకమందుండి రం
భాబింబోష్ఠియె యేగుదెంచెనని విభ్రాంతిన్ దలంతుంగదే?
యో బాలా! నినుఁ గోరకుండెడి శుకుం డుర్వీస్థలిం గల్గునే. 35

ఉ. అద్దము ముందుపెట్టుకొని యందముగాఁ గనునీవు పాపటన్
దిద్దుచు నుండగా, తెరువదేయుచు చొచ్చిన నాదుచూపులో
ముద్దియ, రెండుచెంపలకు మూఁగి నొసంటకిసాఁగి చెక్కులన్
గొద్దిగ, నాఁగి, మోముపయి గ్రుమ్మరిసాగెను జాపలంబునన్. 36

ఉ. గానకళావిశారదవు గావున చల్లనివేళ, ముందు హా
ర్మోనియమీవు పెట్టుకొని మోహనగాత్రిరో, జంత్రిగాత్రముల్
వీనులకోకరీతి వినిపింపఁగఁ బాడిన పాటచేత నా
మానసమందు కోర్కె పలుమారుచిగిర్చె, ఫలించు టెన్నడో. 37

ఉ. బాలిక స్నానమున్ సలిపి, పట్టుదుకూలముఁ గట్టి నీవు దే
వాలయ సీమచేర నువవాసముచే పసివాడి ముచ్చటం
జాలఁగ గొల్పు నీ మొగము చందము కన్గొని మోహమొందితి, యా
వేళను నీదుపొందు నొదవింపుమటంచును సేవఁ గొల్చితిన్. 38

ఉ. చేతను బుస్తకంబులను జేకొని మెల్లగఁ బాఠశాలకై
యో తరళాక్షి, నీ వరుగుచున్నెడ, మన్మథబాధచేత నా
చేతము ప్రేలుచుండ, నినుఁ జేయుఁ గుట్టినయట్లు కాదయో
భూతదయాగుణం బెవను బుట్టని నీచదు వేలఁ జెప్పుమా? 39

చ. నెలఁత, కొళాయి కీవరిగి నీళ్ళను బట్టుచు నిల్చియుండఁగా,
బొళబొళ మంచు గొట్టమున బుట్టిననీళులు నీదుబిందెలో
పలఁ బడినట్టిరీతి నతిపాత్రమవౌ నిను జూచి నామన
స్థలిని ద్రవించుకోరికలు ధారనుగట్టి స్రవించెనీపయిన్. 40

ఉ. బోటికో, మొన్న నాటకము చూచుటకై చనుదెంచి, యచ్చటన్
బోటులలోల నిన్నుఁగని బుద్ధిమరల్పఁగ లేనివాఁడనై,
నాటక మేమియో యెఱుఁగ, నాయకివీవగు చిత్రనాటకం
బాటగ మన్మథుండు నను వాఁడగ జేసెను సూత్రధారుఁడై. 41

ఉ. సంబరమీావు చూచుటకు చక్కనివేషముతోడ బండిలో
నం బయి కాస్యమించుగ కనంబడునట్లుగ వంగియున్నచోఁ
శంబరనేత్ర. నేత్రములు నాపుగవిప్పుచు నిన్నుఁజూచుటే
సంబరమయ్యె నాకు, పయిసంబర మతయు వ్యర్థమీసుమీ. 42

శా. బొట్లుంజెప్పఁగ భూషితాంగి నగుచుం బువ్వొల్తు పట్టపులే
న్గట్టి వేగుచునుండ. దీపపువెలుగందున్ నినున్ గాంచి, చీఁ
కట్లన్ నీమొగుఁగారునవ్వులె తొలంగంజేసెనో. లేక గా
స్లైట్లమూలకుఁ ద్రోసెనో, యెఱుఁగ నాశ్చర్యంబు కంటింజెలీ. 43

ఉ బందుగులింటి పెండ్లికయి బాలరొ నీవును నేనుఁబోయి యం
దముఁ బెండ్లిసందడుల యందుమునింగి మెలంగఁగా, నదే
సందడియంచు నంటి మదిజ్ఞాపక మున్నదో లేదా? నాఁటి యా
నందము నిన్ను నేఁ గలిసినంగద క్రమ్మరఁ గల్గగావలెన్. 44

చ. చిలుకలు పిల్లుగాఁగ రొదసేయుఁ, బికంబులు కూయ, షట్పదం
బులు కడు మ్రోయఁ దీవగమిపూయఁగఁ బూవులు తావులీయఁగన్
గలిసి విహారమున్ సుమవనంబుల సల్పఁగ నేర నేని తో
య్యాలి, మఱి యీవసంతము నిరర్థకమే ఋతురాజమయ్యునన్.

ఉ. ఆతపతాప మొక్కదెస, నంగజతాప మింకొకదిక్కునన్
నా తను వేర్చు చున్నయవి నాతిరో, గంధపులేపపూతలన్
శీతలమైన నీ యెదను జేరిచి తాపము బాపకున్న, నే
రీతిగ నాతరం బగును గ్రీష్మదినంబుల నెల్ల దాటగన్. 46

చ, జలదము మూసిపెట్టి దివసంబుల రాత్రులఁ జేయుచుండ, లో
పలియడు గించుకేనియును పైకిడ నీయని వాన జోరుగా
ఇలఁబడుచుండ, వెచ్చఁదన మిచ్చెడి యింటను రేపవళ్ళు నిన్
గలిసి సుఖింపగా మదిని గాంక్ష జనించెను గామినీమణీ. 47

ఉ. నీరదపంక్తిలేమిని వినిర్మలమౌ గగనస్థలంబునన్
శారదపూర్ణచంద్రముఁడు చల్లెడి చల్లని చంద్రికల్ భవత్
స్మేరముచే నిరర్థకత చెందుచునుండఁగ, నిన్నుఁగూడి యిం
పాగసుభాంగి, వెన్నెలబయిళ్ళ సుఖించుట యింద్రభోగమే. 48

ఉ. ఇంతయు సందు లేక బిగియించిన గాఢపు కౌగలింతలన్
సంతస మీవు నా కొసఁగ సమ్మతిలవ వలె నల్లు కానిచో.
కాంతరో. మంచుచే వడఁకుగల్గగచేసెడి దీర్ఘమైన హే
మంతపురాత్రులం గడప మార్గము లేదు మఱేది యేనియున్. 49

చ. కుటిలశిరోజ, దట్టమగు కుంకుమచర్చలచేత రక్తిమన్
దిటముగఁ బూనినట్టి భవదీయకుచద్వితయంబు లొమ్మొకం
పటులవిధాన కట్టుకొని, మానినొ యీశిశిరంబునందు వ్రా
త్పుటమునసుండిపుట్టు చలి పోవున యింపు కెపాటుపడ్డటుల 50

ఉ. వీథినిబోవ తెప్పలను వేయకవన్ కనుగొంచుగాని, నా
బాధయెఱింగి నీదు మది భావము తెల్పు తెల్పఁ దలంపవేమి? శ్రీ
నాథుని ద్రావిడాంగనల నైజముచూపక, యేసియేసియున్
సాధనముగ వచింపగదే సారసలోచన, గూడి కేళికిన్. 51

ఉ. ఇష్టము నీకుగల్గినటు లించుకయేనియు నీవుపల్కు ని
స్పష్టము చేయకున్నయెడ, బాకులు కత్తులునై సుమంబులే
కష్టముపెట్టు నామదిని కామిని, నీదుకటాక్షమున్నచో,
ముష్టిశరంబులన్ మరుఁడు మూలకు పాఱఁగవైవఁగావలెన్, 52

ఉ: ఏర్పడజేయకుంటివికదే భవదీయమనంబు నీదు ని
ట్టూర్పులు, పైఁటజార్పులు నొకొక్కపుడాకనుగొల్పు, నంతటను
మార్పులు నీప్రవర్తనమునం గనుపట్టి నిరాశపుట్టు నే
నోర్పువహింప, దర్పకుఁడిఁకోర్పు వహించునె దర్పహీనుఁడై?

చ, అడిగినయంత నొప్పుకొనునట్టులె కన్పడి, వేడి నంత ని
వ్వెడఁ గడుబెట్టొనర్తు వహా! యియ్యదితొయ్యలి నీకెకాదు, మీ
పడఁతుకజాతికంతకు స్వభావము, భావమెఱింగి నిన్ను నే
విడువకయుంటి, నేలుకొనవే, యిటు బెట్టొనరింప నేటికే, 54

చ. అభిమత మున్న యట్లు లొకయప్పుడు, లేనటులొక్కయప్పుడో
యిభగమనా, కనంబడెద వేటికె? కాంతలచిత్తముల్ జగత్
ప్రభుఁడె యెఱుంగఁ డా నలయు తాపకత్తము తెల్పుకుంట, బె
ట్టో, భయమో? యిట్లుచంపఁగనెటుల్ మనుదున్ మనసిచ్చియేలవే

ఉ. నోటను నాకు తావకమనోవిధముం దెలుపంగ నీకు మో
మోటము కల్గె నేని, మునుమున్ కనుసైఁగలు లేవె? లేవె వ్రేల్
మీటులు? మందహాసములు లేవె? యవేవియు చేతగానిచో,
చీటులు లేవె? పంపుటకు చేటులు లేరె? యుపేక్ష యేటికే. 56

ఉ. సిగ్గును గొంతనుంగలుగు చేడియ లుండరు? వారు నీవలెన్
దగ్గఱ జెంతె చేరఁగనె దాఁగఁగ తుఱ్ఱునఁ పాఱిపోదురే?

ఇగ్గతి యిప్పుడైన, మఱియెట్లుగ కౌఁగిట నుండనేర్తువో?
దగ్గిన నూఁకుముక్క వనితా, యెటుతుమ్మిన నిల్వనేరుచున్ 57

ఉ. సిగ్గునఁ గొంకు చుంటివో? కా చిన్నవయస్సును జేసి వెక్కుకున్
తగ్గుచు నుంటివో? చతురతన్, మఱియున్ మురిపించు చుంటివో
యొగ్గును జూపుచుంటివో? కా! ముద్దియ, మత్కృతమైన దెద్దియో
యొగ్గు ఘటిల్లెనో? దయవహింపుము, దోసిలియొగ్గి వేడితిన్ 58

ఉ. గుట్టును నేను దాచనని కొంకుచునుంటివో? యట్టులైన, నే
నొట్టును బెట్టుకొందు వినుమో చెలి, నామది కాముఁడమ్ములన్
గట్టిగ గ్రుచ్చిచూచినను గన్పడకుండెడి లోతునందు నేఁ
బెట్టి, భవత్స్వరూపమును బ్రీతిని గాంచెద దైవసాక్షిగన్, 69

మ. నెలఁతా, కాళ్ళకుఁగఁగ నేఁ దిరిగితిన్, నిల్వంబడఁగా, వదే
నిలజాంటింజామి నిల్వబత్తెముగ, నే నిద్రింపనే, లేదు రా
త్రిలయుం, దిట్లుగ నాశ్రయించినను, నాకోఁ బల్కనుంబల్క, విం
దలిబాధన్ సగమేని వద్దయెలన్, స్వర్గంబె సాధింపనా. 60

ఉ. రోజునకొక్క రీతిని సరోజముఖీ, చరియించుచుందు, న
వ్యాజకృపావిశేషము నొకప్పుడు చూపెద, నొక్కయప్పుడే
దే జగడంబు పెట్టుకొని యొద్దకునైనను జేరనీయ, వ
న్నా! జవరాండ్రచిత్తగతులన్న, క్షణక్షణముల్ నిజంబుగన్ 61

ఉ, సమ్మతి నీకు లేదని నిటమ్ముగఁ దోఁచిన. లేదటంచు స్ప
ష్టమ్ముగఁ జెప్పకుండ నను జంపగ నేటికి. చెప్పినంత, ప్రే
మ మ్మొదవింపఁగాఁ గలుగు మందులు మ్రాకులు నెల్లఁ దెచ్చి న
శ్య మ్మొనరించుకొందు వనజాస్య, యవశ్యముగాఁగ నిశ్శకన్. 62

శా. అంగీకారము లేనిచోఁ దెలుపగాదా? పామునున్ చావకుం
డగాఁ, గఱ్ఱయు సైతమున్ విరుగకుండగా నిటేలా? ప్రసూ
నాంగీ, నీనిరపేక్ష తెల్పఁగనే, నిన్నర్థించు కష్టంబు నా
కుం గోపంబున జూపుకష్టము కనీకు, గల్గకుండుంగదా. 63

ఉ. దూతికతోడ నీకడకు తొయ్యలి, నేఁగబురంప. దానిసన్
బూతులుతిట్టి కొలితఁట! బుద్ధిహీనతయే, మఱొక్కతో
ఈ తెఱఁగౌ రహస్యమును నేనువచించుట; తప్పువచ్చె నేఁ
జేతులుమోడ్చి మ్రొక్కితిని, జేసినదోసము సైఁచియేలుమా. 64

శా. సంకేతస్థలి కేనుముందుచని, యో చానా, ఇంకన్ వత్తువో,
ఇంకేవత్తువో?" యందు కాచుకొని, నీవెన్నింటికిన్ రావు "ఆ
టంకంబేదియొకల్గి మానితివొ, యిష్టంబుడమిన్ రావొ?" యన్
శంకంబొందితి, మాకుకాగకలునిరాశల్ చేయ న్యాయంబటే? 64

ఉ. రాతిరిరాఁగ ప్రొద్దుటను రమ్మని, ప్రొద్దుటరాఁగ నింక నే
నీదోతతి రమ్మటంచు, నిటులో తరుణీమణి, నన్నుఁద్రిప్పుటే
తియఁటే! యేదోయొక నిర్ణయమౌ సమయంబు తెల్పినన్
చేతులు నేను గట్టుకొని చేరనె, యెట్టియకాలమైనన్. 66

ఉ. కోకలుకోరెవో, నగలుకోరెదో, కానుకలేవికోరెదో.
సూకలుకోరెదో, చెలియరో, తెలయుంగను జేయకీవు న
న్నీకరణిన్ శ్రమంపఱచె దేమిటికే? ఫలిజన్ము నేఁయయున్
కోకములెల్లఁజూచి తృటిలోఁ గొనివచ్చెద నీవుకోరినన్. 67

మ. ఉవిదా, యక్కర తీరునంతవఱకే యచ్చికల్ బుచ్చికల్
చెవికిష్టంబునఁబల్కు, యావెనుక నిన్ చేరంగ నేరానొ యు
న్న విచారంబును బెట్టుకోవలదు, మేనం బ్రాణముల్నిన్నినా
ళ్ళు విధేయుండను నీకు, నావలపు నేండ్లుంబూండ్లు తగ్గించునే. 68

ఉ. మక్కువనీకు కద్గసన మాత్రముచేత లాభమేమి? నా
యక్కర దానఁదీఱెనఁటె? యక్కట, నీయిదు ముద్దులబ్బెనో?
అక్కవనిన్నుఁ జేర్చుకొనుటబ్బెనొ? నీమధురాధరోష్ఠమున్
నొక్కుట యబ్బెనో! మఱి మనోహారి, పట్టిప్రియంబిదేటికే. 69

ఉ. వారికి వీరికిం దెలియ వచ్చునటంచును జంకుచున్న, నో
నీరజనేత్ర, యెన్నఁటికి నేనియుఁ గార్యము సానుకూలమౌ

నే? రమణీజనంబులకు నిండుగ సాహసముండు సందు; తే
దారియొచూపి, నాదుసరదా తీర దావడకుండఁ దీర్పుమా. 70
శా. పాతివ్రత్యము కల్గుదానివలెనే భాషించుచున్ నిష్ఫలుల్
నీతుల్ పల్కిన, ముద్దరాల ననుచున్ నిన్నెంచు రే? యెన్నియో
చేతుల్ చూచిన జాణవంచెరుఁగనా? చెల్వా, యిదేరీతిగా
చాతుర్యంబులు చూప కేలుకొనవే సంప్రీతిచేతస్కవై. 71
చ. మగఁడు మనంబునందు ననుమానముపొందెను గాన నన్నురాఁ
డగదని వార్తపంపితివి, తప్పుకొనన్ మిషగాని, నిశ్చయం
బుగ మదిలోననీవు వలపుం గలదాననయేని, భర్తక
న్నుఁగవనుగప్ప నేరవె మనోహరి, యింతటిజాణ వయ్యునున్, 72
శా. గోడల్ గొందులుదాటి, జంకుమతి నింతుగోలేక, కన్దోయికె
వ్వాఁడింపై కనిపించినన్ సరియె యవ్వానిను మదేచ్ఛను రతి
క్రీడం దేల్చిన ప్రౌఢవీవని ధరిత్రిన్ నీదువిఖ్యాతి వి
న్నాఁడను; నేఁడు ననున్ వరింతువని యున్నాఁడను వువుబోఁడిరో 73
ఉ. చెప్పెద నింటివారి కనిచీకటినన్ బెదరించెదేల? యే
తప్పును మోపి చెప్పెదవు? తావకకూనను చూడఁగూడదో
యొప్పమటంచు వేఁడనగదో? యటు చెప్పెదుగాని, ముందుగా
త్రిప్పులుపెట్ట కేలుముగదే జగదేక విలాసినీ ననున్. 74
చ. అతివరో. యింటఁ దెల్పెదనటంచును నన్ బెదరింపఁబోక, నీ
వు తెలుప, నేనుమాన, తగవున్ వినువారలె తీర్పుగాక, యె
ట్లు తొలుత నాశపెట్టితివో, లోఁకువయైతి నటంచు నెట్లునా
హితముము దీర్ప మానితివో, యూసకలంబును బైకి చాటెదన్. 75
శా. పాపంబీవనియుంచు నన్నిపుడు చేపట్టంగ రావేని? నీ
కే పాపంబయి, నాకు కాదె, నరకంబీవొంద, నేనొందుదుం
దాపం బచ్చటఁ బొందఁగా వలయు నన్నం దాపమిచ్చోట శే
నే? ప్రాఁబోఁడి భయంబు పోవిడిచి, నన్నేలంగదే సత్కృపన్. 76

ఉ. పాపమటంచు నన్నుఁ బరిపాలన చేయు కొప్పవేల! తా
రావతి నేలినట్టి గురురామకుఁ గలగని పుట్టిపాపమున్
గోపకుమారు గోపికలు కూడఁగ గల్గనియట్టి పాప మో
సీ పువుఁబోఁడి నీకొకతెకే యిపుడబ్బెనె యబ్బురంబుగన్. 77

మ. అతివా, అంగననమ్మురా, దనెడి పద్యంబెన్నడో మున్న చి
న్నతనంబందు పఠించినాఁడను, నదే నమ్మించి నమ్మించి, యి
ట్లుతుదన్ నీవొనరించు మోసమిపుడు డాలోకించుచును, దానికిన్
స్తుతి కా, దక్షరలక్షలీయఁదగు నంచున్ నేడు నేనెంచితిన్. 78

చ. నెలఁతరో, కన్నె ప్రాయమున నీవు మదంకమునెక్కి, నీమచం
కల గిలిగింతగొల్పుచును, కాయమునెల్ల స్పృశించి బుగ్గ ము
ద్దులుగొనుచున్, ననున్ వలచితివో వగలాడి! యటన్న విన్ "నా
వలపుల కాంత"నంటి; వలవాక్యము నిక్కము సేయుమియ్యెడన్. 79

ఉ. ఈడుకు నీవు వత్తువన, నింటనుగల్గినవారు నిన్నుఁ గా
పాడుచు చేడియాఁ బయట పాదము పెట్టఁగ నీని వేళ, నిన్
చూడఁగ నేను బద్ధశ్రమ చూచితి వేనియు, నిప్పుడైన నా
వేడుకదీర్పకుండుదువె వేవురు కాఁపుగ కూరుచుండినన్. 80

ఉ. ఎన్నటికింక నీ వెదిగి యీడుకు వత్తువొ యన్న వాంఛతో
కన్నులనీదు సొట్టవ మొగాదిగఁ జూచుచు వత్సరంబులే
న్నెన్నుచునుండ, నిప్పటికి నీవు రజస్వలవైతి, వింక నో
కన్నె యుపేక్షమాని వడిగా మదపేక్షను దీర్చిపోవుమా. 81

ఉ. సుందరి, పెద్దదానవయి శోభిలుకాలమునందు నొంటిగా
నందు లభించినంత, కనుసైగలు, నవ్వులు, మేనిరాపులున్
తొందరపాటు ముద్దులును దొంగతనంబుగ మాన్చుకొన్న యా
చందము నీకొకించుకయు జ్ఞప్తియు లేనటులుంటి వియ్యెడన్. 82

చ. ఇఱుకుగలట్టిదారి మనమిద్దఱ మొంటిగ తాఁకసిల్లఁగా,
చిఱునగవొప్ప నీభుజము చేనమఁ జెచ్చెరఁ ద్రోసికొంచు నీ

వరిగిన నాటిచందమును నందము డెందమునందు నాటుటన్
మఱవకయున్నవాడను సుమా కుసుమాంగి సుమాస్త్రినాగరా
ఉ. అంటెనో నీకు నూత్నముగ ఇచ్చుట నేదియొ? భాగ్యమత్తవా
రింటికిఁ బోయి వచ్చిన యిటీవల బాల్యపు నేస్తకానిఁన్
కంటను జూడనైతివి, ముఖాముఖియైన, మొగంబు వాల్చుకొం
చుంటివి, బాల్యకాలపుప్రియుల్ కనిపింతురె భర్తవచ్చినన్. 84
చ. పొరుగున కీవువచ్చుటను బుణ్యమువండెను నాకటంచు సం
బరపడుచుండ నన్నుఁగన వైకినిరా, నొకవేళ వచ్చినన్
శిరమును వొత్త, వత్తినను, జేసిన సైఁగకు మారుచేయ, వీ
విరుగునఁ జేరినట్టిఫలమే కనిపింపక తూన్నదో చెలీ. 85
సీ. బొట్టు పెట్టమి మచ్చకట్టకుండఁగఁ దేట
యై ముచ్చటం గొల్పు మోముతోడ
నగలు క్రిందను మీఁద దిగవేతుకొనమి న
ల్లొందక జిగి గల్గు నొడలితోడ
నూనె వాడుకను మానుటఁజేసి జిడ్డును
బొరయకయున్న పెన్నెఱులతోడ
రవికలేమిఁ దెలిచీరను స్పష్టమౌ నటు
కనిపించు మేని పొంకంబుతోడ
గీ. తరుణీ, యిప్పటి బాలవితంతురూప
మే! వెనుకకంటె నెక్కువ హితముగొల్పె
భర్తకంటెను నీకువభర్తనాచు
నెక్కువహితంబు కూర్చు నే నింకమీఁద, 86
మ. విధవాత్వంబున కీవు చింతిలకుమీ వీరేశలింగంబుగా
రు ధరన్ మీకొరకేజనించి రలవారున్ దారిచూపింపకు
న్న, ధృతిన్ మానఁగఁబోకు, నీకుదయ యున్నంజాలునో బాలికా
వృథగా నీమెల్ల ప్రాయముం గడపఁగా నీయంజమీ యెన్నఁడున్. 87

ఉ. బొట్టును బెట్టుకోఁ దగిన పుణ్యము పోయెనటంచుఁ గుందకే,
ఇట్టులు లేఁత ప్రాయమున స్వేచ్ఛ లభించుట భాగ్యమే గదా!
ఎట్టివిధంబులోప ముదయింపని యట్లుగ, నీకు బొట్టునుం
బెట్టి ప్రియంబునం బిలుఁతు ప్రేయసి, రాఁగదె నాదు ప్రక్కకున్.

సీ. ముంగురుల్ నొసటిపై ముసరితుం పెసలారఁ
గను నీవు నాట్య మాడిన తెఱంగు
వీనులఁ దేనెల సోనలఁ గురిపించు
చను నీవు పాట పాడిన తెఱంగు
కరకంకణముల నిక్వాణ మనుక్షణము గ
ల్లనఁగ నీవభినయించిన హొరంగు
తూపుల రూపున చూపఱ హృదయముల్
కలగించు నీదు చూపుల మెఱుంగు

గీ. మేళముల తోడి వారకామినుల తోడఁ
గూడి నీవున్న యట్టి యందును గనుంగొ
నంగనె యనంగుఁ డేచఁ గడంగె; నంగ
నామణీ నీమఱుంగు నొందంగ నిమ్ము

శా. శ్లోకంబును నేర్చి, వాక్కులను టక్కుల్ పెక్కుగా నేర్చి వే
శ్యాకర్త్రివ్వతె నీకు సాటియగు నోహో! వేశ్యలందేనియున్
రోకం బెంతయునర్ణ సరే యొసగెదన్ రో చేడెనో, వన్నికన్
చొక్కింపంగదె, నేర్పులెన్నికలవో చూపించుచున్ నుక్కవన్. 9

ఉ. కాంతలె మాయకత్తెలనఁగా వెలకాంతయు మాయకత్తె లం 10
చింతరో, వేఱె చెప్పనలెనే! యిది స్పష్టముగా నెఱింగియున్,
స్వాంతము నందు నిన్ వలచి వచ్చితి, తక్కిన వేశ్యలట్లె కా
వింతువొ, నమ్మకంబు నొదవింతువొ యీపయిఁ జూడగా వలెన్.

మ. మగవారల్ వశమౌట కెల్ల గణికల్ మందుల్ ప్రయోగింతురం
ట! గుణంబిచ్చునటంచు నాకెవియొ పెట్టంబోదు వేమోసుమీ;

వగలాడీయటు పెట్టుకున్నపుడె యోర్వఁగరాని యీబాళినిం
డెఁగదా! పెట్టిన, మన్మథుండసువు లేనిన్ నిల్వంగాఁచ్చునే! 92

సీ. చవిచూపితినె కాని చాన, నీయధరసు
ధల్ పల్మారులుగ్రుచ్చి త్రావనైతి,
ఆనించితినె కాని యతివ, చెక్కుటమోవి
ననుకొన్నరీతి ముద్దాడనైతి.
స్పృశియించితినె కాని చెలి, నీయురోజముల్
గట్టిగా పలుమారు పట్టనైతి,
తగిలించితినె కాని తరుణి, మేఁమేను న
ల్లికఁగొనఁగాఁ గౌఁగలింపనైతి,
గీ. మచ్చుచూచితినె కాని మగువ, ప్రథమ
నిధువనంబౌటఁ దృప్తిజనింపఁగా ర
మింపనైతిని, గాననేయింపుమై పు
నస్సమాగమనంబునకు నింతగఁ దపింతు. 93

ఉ. కౌఁగిట నిన్నుఁజేర్చుకొనఁ గల్గెడిభోగము నింద్రభోగముం
గా గణుతింతు, నెంతనినుఁ గౌఁగిటఁజేర్చినఁ దృప్తికల్గదే.
దో గజరాజయానా! యిఁకనొక్కపరిన్, మఱియొక్కమాఱు, త
ద్భోగము నేనుబొందఁదలఁతున్ వినువుంగన కట్లొసంగుమా 94

ఉ. కాముకవృత్తిపై రకరకంబుల భామలతోడ నేస్తమో
కామిని మున్నసల్పితివిగాని. యొకర్తుకతోని నేర్పునన్,
గోమున, నిన్నుబోలఁగలకోమలి కన్పడలేదు, నేనిఁకన్
కామునిసాక్షిగాఁగ నినుఁగాక మఱొక్కతె నొల్లనెన్నఁడున్. 95

ఉ, ఓ ఫణిరాజవేణి, మనమొండొరుమోములు చూచుకొన్న వే
ళాఫలమో, మఱేమిరొయొ, బళా! నినుఁ గన్నులఁగన్నదాదిగా
సాపుగ నన్యకామినుల సంగతిటన్ మనసొగ్గదాయె, ద్వై
రేఫము వేఱుపువ్వులఁజరించునె, నీరజమే లభించినన్. 96

చ. జలజదళాయతాక్షి సరసంబునకుం బొలయల్కయుండఁగా
వలయునటంచు నల్గితివొ? వ్యర్థపుఁగోపము తెచ్చుకొంచు, నీ
వులుకకపల్క కీరణి యూరకయుండుటనీతికాదు, నన్
సిలిచి. యథాప్రకారముగఁ బ్రేమనుగౌఁగిటఁ జేర్చుకొంగదే. 97

ఉ. ఇంకొకకామినిన్ మరగి యిప్పుడుపోవుచునుంటివటంచు నో
పంకజనేత్రి! యట్టియపవాదమునాపయి మోఁపెదేల? యి
ట్లింకులుగొన్న మోహమునవిప్పుడెకా, దిఁకనెప్పుడున్ భవత్
కింకరుఁడన్, మఱింకఁ దొలఁగించుకొనంగదె నీదుశంకలన్. 98

శా. ఏమాటంకములెన్నికల్గినను నిన్నే నేను, నన్నీవు కాం
తా! యున్నాళ్ళను నాశ్రయించుకొని యున్నా, మింతో
యంతో సుఖం
బే యెల్లప్పుడుఁ బొందనారముగదా! యిట్లున్న యన్నాళ్ళనున్
హాయింగూర్పఁగ నిన్నవేఁడుకొనెదన్. దైవంబు,
బాధ్రించెదన్, 99

సీ. మంగళం బగుఁగాక మానిని తారకా
సఖములౌ తావకనఖములకును!
మంగళంబగుఁగాక మగువ, చక్రప్రతి
బింబమౌ నీదునితంబునకును!
మంగళంబగుఁగాక మహిళామణీ, కోక
రాజములౌ నీయురోజములకు
మంగళంబగుఁగాక మదిరాక్షి. శశికళా
సదనమౌ భవదీయ వదనమునకు!

గీ. మధుపుక్రోవియౌ మోవికి మంగళంబు
మల్లెపువ్వులగు నవ్వులకు మంగళంబు!
మరులు గనులగు కనులకు మంగళంబు!
మధుకరులగు ముంగురులకు మంగళంబు!

ప్రథమ భాగము సంపూర్ణము.

—0—

★ జాబులు ★

రెండవ భాగము

శ్రీనందన సమసుందరుఁ
డైన మనోహరునకుఁ బ్రియురా లనురాగం
బూని కవుంగిట గాఢము
గా నణఁచుచు మ్రొక్కి, చేయఁగల విన్నపముల్.

ఉ. కంటికి నింపుగాఁగ నినుఁ గన్నది యాదిగ కామబాధచేఁ
గంటసమయ్యె నా బ్రతుకు, కంటికి నిద్దుర రాకయుండె, ఆ
కంటికి నన్నమైనఁ దినఁగా వెగటయ్యెను, నిన్నుఁగానమిన్
గంట యుగంబు కైవడిని గప్పుడుచున్నది ప్రాణనాయకా. 2

చ, అల దినమందు నా సమయమం, దల, చోటున, నీటుగోటు, లిం
పులు పలు సొంపు, లందమును బొల్పగు చందము, షోకుతీరు. లే
పులుబలుకోపులుంగల యపూర్వపు నీ చెలువంబుచూచి, నా
తలఁలు నీవయిన్ నిలిచె, తపవరో! యెటు ద్రిప్పుకొన్నను న్.

సీ. లేఁతవెన్నెలను బోలిన చిఱునవ్వుతో
మురియుచునున్న నీ ముద్దుమొగము
కర్ణరంధ్రములడ్డుగా రాఁగ నిల్చిన
గతిఁ బొల్పుచున్న నీకన్నుదోయి,

వలరాజు పూర్తిగా వంచిన విండ్లనై
ఖరిఁ జెలువారు నీ కన్నుబొమలు
మోవి తేనియ మీఁద ముసరు తుమ్మెదలట్లు
మిసమిసలాడు నీ మీసములను
గీ. నీవెడఁదఱొమ్ము వటియు నీనిడుఁదభుజయు
గమ్మ నీనడల్ నీయొడల్ గాంచి మది
రించి, తపియించుచుంటి నో ప్రియుఁడ యెట్టి
గతిగఁ బ్రోతువో? యిఁక నాదుగతివి నీవె. 4

ఉ. చక్కదనంబునన్ సరిగ సంపెఁగ మొగ్గయు, తమ్మిపువ్వు, నీ
ముక్కు, మొగంబు వానిఁగని మోహముపొందితి, నాదుప్రాణముల్
దక్కకయుండ, సంపెగలుఁ దామరలున్ మదనుండు నాపయిం
గ్రక్కున వేయసాగె, ననుఁ గావుము నీమనుగిచ్చి నాయకా.

ఉ. సంపెగమొగ్గతో తగవుసల్పెడిముక్కును, మల్లెమొగ్గలన్
చెంపలగొట్టు పల్వరుస, సింగములన్ బెదరించు మధ్యమున్
కెంపుమ నీరసంబనుచు గేలియొనర్చెడి మోవిదగ్గి, నీ
వింపుఘటింతువోయి హృదయేశ్వర, నాకనుదోయి కెప్పుడున్. 6

ఉ. తుమ్మెదఱెక్కజోడ తులఁదూఁగఁగజాలెడు నీదుమీసమున్,
తమ్ముల నేను నీకనులు, తల్పునుబోలె వెడందయైన నీ
ఱొమ్మునుగాంచి, మోహము నెఱుంగని నామది యిప్పుడక్కటా
కుమ్మరిసారెలోవల తగుల్కొనునట్లుగ నాయె నాయకా. 7

ఉ. నాపెనుమోహమంతయుఁ గనంబడునట్లుగ మాటిమాటికిం
జూపులఁ దెల్పుచుంటి, ననుఁజూచుచు నవ్వుచునుంటి వీవునన్
నాపయికూర్మి పుట్టి యటునవ్వితివో, యటుగాక నాదు సం
తాపముగాంచి బేలవని నవ్వితివో, యెఱుఁగన్ మనోహరా. 8

చ. సరిగను, మోడిగాఁగ, సరసంబుగ, తేలికగాఁగ, నోరగా
చుఱుకుగ, నన్నుఁజూతువు నల చూపులభావము నేనెఱుంగ; వల్
తెఱవక, యించుకే తెఱచి, లేఁతగ పూర్ణముగాఁగవిప్పి సుం
దరముగ నవ్వుచుందు, వలనవ్వులభావము నాకు నేర్పరా. 9

శా. నీ వెవ్వాఁడవు, నే నెవర్తె? నహహా! నీమీఁద నీమాడ్కి నా
భావం బేటికి నిల్వ, కల్వవిరికిన్ బద్మారిపై రీతి? యా
పూవుం బోలిక దూరపుం జెలిమి తాఁ బొందక నా కబ్బునో?
నీవున్ నేనును బూవుఁదావియుబలెన్ నెయ్యంబు మైకొందుమో. 10

చ. ఒకరికి మెచ్చుగొల్పు సొగ, సొక్కరికంటికి నచ్చదోయి నా
యక! భవదీయరూపము, మదక్షులకుం బ్రియమైనయట్టి పో
లిక గనె, నాదురూపమున లేని విలాసము లేని నీదు కం
టికిఁ గనిపించుత, న్మరుఁడు నేర్పు మెయిన్ ఘటియించు మాయచే! 11

ఉ. ఒక్కొకకాంత కొక్కొకప్రియుంగనువంతకు లోకమంతయున్
నిక్కముగా నెడారివలెనే కనుపట్టును, కన్నదాదియున్
చక్కని నందనోపవని చందమునం గనుపట్టు, నీవు నా
దృక్కులపడ్డయంతటనె, దిక్కులు పుష్పమయంబు లయ్యెరా 12

ఉ. ఓరమణుండ, స్త్రీపురుషులొండొరులన్ సమవాంఛ నేలఁగాఁ
బో "రతిజన్మవాసనయొహో" యని పెద్దలుపల్కలేదె! తా
గోరిన పూరుషుండు తనుఁగోరుటకంటెను భాగ్యమున్నె? నిన్
గోరితి, నీవు నాకు ననుకూలుఁడఁ వౌదువొ, లేదొ, యక్కటా! 13

చ. వలపెదలేనియట్టి మగవానిపయిన్ మనసుంచి, వానితోఁ
గలయఁగ గోరుకంటె నరకంబిక స్త్రీలకు వేఱె కల్గునే!
తెలియవె నీపయిన్ నిలిపితిన్ మది, నీవయి నీదుచిత్తవా
చెలువుఁడ నాదుభాగ్యమిదె చేతులుమోడ్చితి యేలుమా ననున్. 14

మ. వలపుం దాఁతురు గాని, పూరుషులతో వాయెత్తి స్పష్టంబుగం
దెలుపంజాలరు స్త్రీలు, నాదువలపున్ నేనాపుకోలేక, ల
జ్జిలకుండన్ వెలిఁ బెట్టుకొంటి ననుచున్ సిగ్గయ్యె, నెమ్మోమునిం
కిలలోఁ జూపఁగలేను, దాఁచుకొననిమ్మా నాథ నీగుండెపై.

ఉ. కన్యనొ యన్యకామినినొ కావలెనంచుఁ దలంపఁ బోక, సా
మాన్యగ నెంచి ప్రాపకము మాటతలంపుము నిన్నుఁ దక్కనే
నన్యుల కంటనైన నరయన్ రతివేళనె వేశ్య నౌచు నిన్
ధన్యునిగా నొనర్తుఁ, గులనారు లెఱుంగని యట్టినేర్పుతో. 16

మ. నినుఁజూడన్ వలెనంచు, వీలయినచో నీతోడ సంభాషణం
బు నొనర్పన్ వలెనంచు, వాకిటనె తేపున్మాపు నేఁ గాఁపురం
బొనరింపం దొరకొంటి, మోహమున నోహో! సాహసం బెక్కువా
యెను: నే నే చనుదెంచి, పైఁ బడెదజుమ్మీ నీవు రాకుండినన్.

ఉ. నిన్నుఁ గనంగ, నామనము నిక్కముగా సెగపొంత వెన్నయౌ,
"వెన్నవలెం గరంగు నలవేణుల కౌఁగిటఁ జేర్చుటే సుఖం,"
బన్న వరూథినీ వచన మారసి, నన్ వరియింపు, మట్లుగా
కున్నను, నామన స్సుమకునో నవమన్మథ, మన్మథాగ్నిచే. 18

మ. మగరాజా, బిగువేల? బ్రహ్మభవదాత్మం జేసెనా హేమఱా
యిగ? నేనే మగవాడనై, మఱియు నీవే కాంతవై, నాపఱుల్
మిగులన్ మోహముచేతఁ గ్రాఁగుచును నీకే నున్నచో. నూరకీ
వగిదిన్ బెట్టొనరించి నీయసురులన్ బాలాటకుం జూతునే.

ఉ. నమ్మిక మైనదాన ప్రియనాయక, నాహృదయంబు నీకు నే
నమ్మెద రమ్ము నీదయను, నయ్యది చాల ప్రియంబటంచు బే
రమ్మును బెట్టి నీవు కొసరం దొడఁగన్, వయిపెచ్చుగా మఱం
గమ్ము నొసంగెదన్ వదలఁగా వల దింతటి సౌకబేరమున్. 20

చ. అవసరముండి నేఁబలుకుమన్నను బల్కవు. పంచదార చి
ల్కవంటర! నిశ్చయం బగు శుకంబుగ నాభుజపంజరంబునన్
వివిధవినోదవాక్కులను వీనులవిందుగఁ బల్కుచున్ వసిం
తువనిన్, నీకు నాపెదవిదొండనుతిండిగఁ బెట్టెదం బ్రియా.

చ. వనిత దనంతఁ దా వలసివచ్చినఁ జుల్కనయంచు. నన్నుఁ జు
ల్కనగను జూడఁబోకుమురు. కాదని చుల్కగఁ జూడ నెంచుకొ
న్నను, పురుషాయితంబులను నామెయిభారముగాఁగనుండఁ బో
దసి యయినన్ ననుం గలయరా వలరాయనికేళి నాయకా.

చ. మగఁడన కంటకింపగుచు మక్కువగొల్పు నతండెయంచు ము
న్నగవును దెల్పెఁదార, యలతారకుఁ జంద్రుఁడునోలె నీవు నా
మగఁడవు తాఁడులేని యనుమానము తీఱఁగ, బాహుపాశమున్
బిగువుగ నాగళంబునను బ్రేమను గట్టఁగదోయి నాయకా.

సీ. ముద్దాడెదను రార మోహనాకార నన్
ముద్దాడ నీకు మోమాటమైన,
పెదవి నొక్కెద రార ప్రియనాయకా నాదు
పెదవి నొక్కుట నీకు బిడియమైన,
కౌఁగిలించెదరార కామినీమార నన్
కౌఁగిలించుట నీకు కష్టమైన,
సరస మాడెద రార సరసుఁడా, నాతోడ
సరసిమాడుట నీకు శంకయైన,

కటకటా! నోటవ్రేల్ వెట్ట కఱవలేని
కరణి నున్నావుగాని, యొందఱి పెదవుల
గఱచినట్టి భుజంగశిఖామణివి వౌరా!
ఎట్టిపుట్టలో, నేపాము యెవరికెఱుక?

శా. నీసౌందర్యము గాంచి యాశ వడితిన్ నీ చిత్తమేతీరొ నీ
మీసం బట్టుప్రసన్నమై తనరునో? యారీతిగాఁ గాక, నీ
మీసం బట్టులు వక్రిమో యెఱుఁగ; నీమీసాలలో నవ్వులున్
నా సందేహము వృద్ధిచేసె; నది మాన్పం జిత్తమిమ్మా ప్రియా.

ఉ. నాయక, నీవు నన్ వలచినాఁడ వటంచును నాకుఁ దెల్పఁగా
నే, నొడలెల్ల జల్లుమనియెన్, వలిగాలికి తీవకై వడిన్;
కాయము దాల్చినందులకుఁ గల్గె నదృష్టము నేఁటి: కింక నా
ప్రాయము ధన్యమయ్యె; నిటుపై మఱి యే దెటులైననున్ సరే

ఉ. ఎన్నఁడు నీకు మోహముదయించునొ నావయినంచు నుండగా
ఇన్నిదినాల కద్ది లభియించెను కాంతల ప్రాయమున్ననో
క్రొన్ననవంటి దోయి 'యిదిగో' యన నాఱునెలల్ గతింప కుం
డ, న్నను ధన్యురాలిఁగ నొనర్పఁగ రాఁగదవోయి నాయకా,

ఉ కోకలు గోర, రూకలును గోరను, సొమ్ముల బెట్టఁగోర, నే
శోకముగోర నీకరుణ సోకుటయే పదివేలు నాకు, నీ
రాకనె కోరుచుండెదను రాకను జెందొవ గోరుమాడ్కి న
ఱ్రాకలు నన్ను బెట్టకుమురా. కలకాలము నేలరా కృపన్. 28

చ. తనప్రియుఁ గూడకుండ వసుధం గులకాంతకు నత్తయంచు, మా
మని, మఱియాఁడుబిడ్డలని యడ్డులు గంగకు నొడ్డులట్లుగా
కని కనినాదు కాఁపురము గంగను దింప తెగింపు పుట్టెను, గం
గను శివుఁ డేలుకొన్నటులుగా నను నేలెద వన్నచో ప్రియా.

చ. పురుషవరేణ్య! స్వాతికయి ముత్తెపుఁ జిప్పలరీతి నాకనుల్
త్వరపడుచుండె తావకవిలావము కన్గొన స్వాతిబిందువుల్.
కురిసినగాని ముత్తియపు కోవ జనింపదు శుక్తులందు ని
న్నరయనికాలమందె యుదయంబగు నాకనులయందు ముత్యముల్

మ. నిదురన్మాని మెలఁగంగగా నలికితిన్ నీవచ్చుదారుల్ పదిం
బది నాకాలుకికన్నులం బఱపి, రమ్మా, నాకు కన్పించుగా,
ఎదురుం జూచుచు నుంటి 'ఇల్లలుకఁగానే పండుగా?' యంచున
వ్వేదవేమో? యొకయిల్లెగా, కలికతెన్ హేధిన్, మఱిన్వ్యాడయున్.

ఉ. మందులు మంత్రముల్, వలెనె మామకచిత్తము మెత్తఁజేయు నీ
సుందరమందహాసములె చొక్కఁగఁ జేసెడి మందులౌ, భవ
చ్ఛందసశీతలోక్తులె ముదం బిడు మంత్రము లౌనుఁ డెందమా
నందముఁ బొంద నట్టి కలిపి నవ్వుచు కేరుచు నుండరా ప్రియా.

చ. రమణుఁడ. నాదు మానస సరస్సుదరిన్ వలరాజు నీదు మీ
స మనెడి మేలిగాలపుకొసన్ ననుమోవియెరం దగిల్చి నే
ర్పు మెయిని వేటలాడఁగను. మోసమెఱుంగనిదై మదాత్మమ
త్స్యమకట! యందఁ జిక్కువడి యట్టిటు కొట్టుకొనంగఁ జొచ్చెరా.

శా. నాకున్ నీకున్ గొంత యున్నదని నానారీతులం బేరులన్
లేకుల్ వెట్టిరి, వాదు రాఁదగిన దెట్లుండ్ వచ్చె. హో దెన్నఁడున్
కాకుల్ లోకులనంగఁబోకు, జనవాక్యంబద్ది కర్తవ్యమే,
కైకొమ్మా ప్రియకాంత గాఁగ నను నేకాంతంబునం గాంతుఁడా.

ఉ. రోసముకల్గినట్టు లతిరూక్షముగాఁ గను నన్నుఁ జూచుచున్
మీసముత్రిప్పె దేమిటికి? మేటిమగండవె యైన జంకుశే
కో సుకుమార, రమ్మ తనుయుద్ధము నందు పెనంగి చూత. మా
యాసమటంచు ముందెవర మందుమొ వారలె యోడినట్లగున్.

ఉ. వ్యాకులమేల? వల్లభ, పరాంగనఁగూడినఁ బాపమంచు తా
టాకులలోన వ్రాసిరనియా? యల వ్రాతలెటున్న, నేమిరా
నీకును నాకు బ్రహ్మముసు నిక్కముగాఁగను వ్రాసియుంచె, నే
పోకలఁ బో యిసన్ జరుగుఁ బోతుద కాతని వ్రాఁత రీతిగన్.

ఉ. వాసనచూడ నట్టి పరివసంబు న టించును గొప్పలేల? వి
న్నాణ్ణ, సరసాళులకు వలపునం దనియించినదాన; నీవునున్
వాసిగ నిన్ని పూవులనొ ప్రాలిన తేటివి యూటచేత, ఏ
దీ; సరసుండ, నా పెదవి తేనెచుకల్ చవి చూచి చెప్పుమా.

మ. అనురాగం బెదసేకు నావయిని లే దన్నట్టి లోపంపు మా
టను బల్కంగనుబోకు; కుంకుమ కోడం గూడి వాసించు చం
దనపుం బూతల నెట్టినైన యురముం దాకించిన నిన్ గౌగిలిం
తును ప్రాణేశ్వర, దాన నీ హృదయమందున్ రక్తికల్గుంజుమీ.

శా. ఆకాంక్షన్ నిను నేంగనుగ వలచి నిద్రాహారముల్ మానుటం
జేసూరెన్ శివరాత్రి జాగరణసం సేవాఫలంబున్, విను
దైకాదశుపవాసపుణ్యఫలముం; బ్రాణేశ, కైలాసమున్
వైకుంఠంబునుగాంగ నీ కవుంగిలిన్ వాంఛించి నేం గాంచెదన్

చ ముదుపులు గట్టుకొంటి, మతి మ్రొక్కులు మ్రొక్కితి, దేవుండెవ్వండె
క్కడం గనంబడ్డ నీ గులిమి కల్గంగం గోరి: లభింపదాయె నా
ముదుపులు నీవె కైకొనుము, మ్రొక్కులుం గైకొను, మీవె నాదు దే
వుండవు, దయాస్వభావుడవు ప్రోవుము నన్నిక జీవితేశ్వరా.

చ. ఇలవయి నాండు దాచు ఒనియుంపంగరాదు, జనించె నేనియున్
వలపును బొందంగూడ, దనవా, కలపొందిన, లోనం గుళ్లంగా
నలయును నే కాని దాని మగవానికి జూపంగరాదు; చూపినన్,
చెలువకు రోంత మై బ్రిదుకు ఛీ యనిపించుం గదా మనోహరా.

చ. వదనము నైనం జూప; విడివాడంట రా? "యిటరార" యన్న నీ
"నదెయిదె" యందు; విద్దిమరియాడంటరా? స్ఫుటరాగమూనునన్
కదియవు: భార్యకౌగిట నెకైదటరా? కట! రాతిగుండె దా
ల్చెదవు; మదీయసంగమము చేదంటరా. విటరాజశేఖరా. 42

సీ. కంటిని కన్నులఁ కఱవు దీఱఁగ. నుమ
శరు ధిక్కరించు నీ చక్కదనము
వింటిని రతిశాస్త్ర వివిధరహస్యంబు
లెఱింగిన నెఱజాణ వీవ యనుచు
అంటిని "కరుణామయీ, నీకు నే దక్కి
తిని, నీవె నాకిక దిక్క"టంచు
ఉంటిని, "నీకృప యొకనాడు గాకున్న,
నొకనాఁటికైన నాకొదవు" ననుచు,
గీ. వింటిని శరాళిసంధించి విషమబాణుఁ
డొంటిని జుఱుక్కనం గొట్టుచుండె, వాలు
కంటి, నిదే కేలుమోడ్చి నేగతుల వేఁడు
కొంటిని, కవుంగిటంగప్పుకోడెగాఁడ.

ఆ. వె. నిన్నుఁ గన్న మొదలు నిముసమున్ మగనితో
అంకుతన మొనర్ప జంకుపుట్టె
నన్నుఁ జెట్టవట్టె నాదుపాతివ్రత్య
విధిని నిలుపు మయ్య విటవరేణ్య 44

ఉ. హేయపుమాట లన్యులన నీ, కులబంధువు లెల్లకున్ వెలిన్
వేయగనీ, చెలుల్ విడువనీ, పతి మున్నగువార లల్లరుల్
చేయగనీ, భయంపడను. చిత్తము నీకయి దాఁచియుంచినా
నోయిమగండ, వేరు మనముందము రమ్ము యథేచ్ఛగానికన్.

ఉ. సామి, యిదేమిపాప! యొక జాబునకైన జవాబు వ్రాయ వే
మీ! మృదులాంగుళంబులకు మిక్కిలి కష్టమటంచు వ్రాయ లే
దేమొ? యిదొక్కకష్టమని యింతభయంపడుచున్న నాయుర
స్సీమను జందనద్రవము చిక్కగ రాయుట కేమి యందువో!

ఉ. చిత్తజరూప నీవు కృపనుతను నాకిపుడంపినట్టి నీ
యుత్తరమందినంతనె, ప్రియున్ నినుఁగన్నటులాయె, జన్మమే
నెత్తుట రిత్తవోక, ఫలియించిన యట్లునాయె, నేలపై
హత్తక మిన్నుముట్టినటు లాయెను, చింతలన్నియున్.

తే. గీ. అక్షరము లమృతకణంబులౌచు మాట
లమృతపుం దేటలౌచు, వాక్యంబు లమృత
ధారలౌచు, నా జీవనాధారమయ్యె
నీవు వ్రాసిపంపినచీటి నీటుకాద.

ఉ. కంటిని నీదుజాబు వగకాడ, కనుంగవ కద్దుకొంటి, జె
క్కిటను జేర్చుకొంటి, నలుక్రేవల ముద్దిడుకొంటి, మానసం
బంటగ నొత్తుకొంటి, శిరమందిడుకొంటిని, దుంటవింటివాఁ
డింటను బంటుగాఁగనిక నేలగ నుంటిని నేఁటినుండియున్.

ఉ. సామిగ, నన్నురమ్మనుచు జాబును బంపితి, వట్లుసేయ, వ
మ్మో! మరియింక నేమయిన నున్నదె? యెందఱుకైన నేను కన్
బ్రాముదు? నా రహస్యమును పైఁబడకుండఁగ నీవుదాచెదో
యేమనియుంట గోర్కెగల దేని దలంపకుమిట్టి కోరికల్.

ఉ. వింటివా, లేదా? పైకడుగు వెట్టఁగఁ గూడని క్రొత్తకోడలన్
వెంటనె నీదు కోరికకు వీలొదవించుట కెట్లునేర్తు? పు
ట్టింటికి పోవు నంతవరకించుక యోపికపట్టితేన, నా
వంటిది యాటకత్తెల ధ్రువంబుగ లేదనిపింతు కాంతుఁడా. 51

ఉ. చాలును జాలు పూరుషుల సంగతి, యే సతులేని మీఁదయిన్
బేలతనంబునన్ మనసు పెట్టిన, వారల గుట్టు వీధిలో
నాలవనాటి కుండుగద! నానదు నోటను నూవుగింజయున్
బాలిశ, మీఁక, గోలనగు బాలను గానుర గోతిలో బడన్. 52

చ. సరసుఁడవయ్యు నన్ను వెతసల్పఁగఁ జెల్లునె? చిన్నవాన నే
మెఱుఁగను సిగ్గువీడు, కవి యెన్నివిధంబుల పాటపాడినన్,
మఱిమఱి ముట్టడించెదవు మామక చిత్తము నీదుపాటలం
గరఁగునొ? నీదుపుణ్యమగుఁ గాని, నను౯ విడుమయ్య జాణఁడా

చ. ఎవరిఁక నిన్ను నమ్మఁగల? రింటికి నింటికి మ్రుగ్గునెట్టినా
వవసర మంతయుం గడచి నంతటనే సుడిపెట్టినాఁడ; నె
ల్లవిభులు నూతనప్రియు లిలాస్థలి నన్నటులే చరించు చుం
టె నవుర! నీదు చెల్మికిని నీకును దండము జారశేఖరా. 54

మ. ఒకరా, యిద్దఱ, ముగ్గురా, మొదట నెందఱో నీవు నమ్మించి గొం
తుకలం గోసిన యాఁడువారు? పనులన్ నూల్లంగదా? వారు చా
లక, వన్గోతిని ద్రోయ నెంచితివొ? బేలంగాను, నా మోహ మా
పుకొనం జాతునుగాని, యెన్నఁడును నీపాత్రొల్ల జారాగ్రణీ

శా. నీపైనే తమయాశలెల్లగల కన్నెల్ వేనవేలో ప్రియా!
ఆపై నేనిఁక నేల? మీ చెలిమి కేనడ్డంబుగా వచ్చినన్,
పాపంబబ్బుచు, వారలన్ వదలి, నాపైనే తమిన్ నిల్పి, న
న్నే పాలింపుమనంగ న్యాయమగునా? నీనైనఁ బాలింతువా?

చ. విభుడ నను న్వరించుమనువిన్మకసంగతి, యివ్వనున్న యీ
రభసము తగ్గినంతటని రాకెడపెట్టితివేని, న్యాయపు౯
సభలకు నెక్కనేఁదగవు సల్పకమానను నిశ్చయంబుగా,
ఉభయుల మప్రతిష్ట వడకుండెడు మార్గము చూడుమిప్పుడే.

శా. న్యాయంబైన తెఱంగు నేఁ దెలిపెదన్, నాకీవు నీమానసం
బియన్ వచ్చును, మానవచ్చు నది నీయిష్టంబెయౌఁ, గాని వి
న్నా, యాదిన్ మనసిచ్చి, యా వెనుక మానంబోవ, నేనొప్పుకో
నోయీ నాయక, చక్కగా మొదటనే యూహించి నన్గోరుమా.

చ. పరవశమయ్యె నాయొడలు, భాగ్యవశంబున నిన్ని నాళ్ళకున్
దొరకిన నీదుపొందున. మనోహర యయ్యెడనొత్తుకొని మేల్
పరుపున మెత్తనౌవిరుల పైనెపరుంటిమొ, చాపమీద ని
ర్వ్యార మెడమీఁది గుత్తపుగవంగిట నుంటిమొ నేనెరుంగరా.

చ. ఒడలిని చేతితో నిమిరి, యొయ్యన చెక్కులు ముద్దులాడి, నీ
తొడఁ వసింపఁ జేసి, తమితోఁ బ్రియవాక్కుల బుజ్జగించి, నా
జడుపుడుగంగఁ జేసి రతిశాస్త్రము నేర్పిన యొజ్జవౌట నీ
కడఁకువతో నొసంగితి ప్రియా గురుదక్షిణగాఁగ కౌఁగిలిన్.

ఉ. నీదుకవుంగిలింతలును నీ గిలిగింతలు, నీదు వేసమున్
నీ దరహాసముల్, వగల నేర్పులు దీర్పులు, నీ సయాటలున్
నీ నయగల్లు మాటలును, నీమురిపెంపులు బుజ్జగింపులున్
నేఁ దలపోయుచున్ మఱవనేరనురా ప్రియ, నీదుకూటమిన్.

సీ. కను విప్పి నను నీవు కనుఁగొనం దెలికల్వ
విరులు జల్లునరాలు కరణిఁదోఁచు
మోవి విప్పి యొకింత నీవు నవ్వనఁ బండు
వెన్నెలన్ మునిఁగిన విధము తోఁచు,
పలువిప్పి తీయు పల్కులు నీవు పల్కిన
అమృతధారం రోగినట్లు తోఁచు,
కేల్గన విప్పి కౌఁగిట నీవు నను జేర్ప
స్వర్గంబు నందున్న సరణిఁ దోఁచు,

ఆ. వె. మనసువిప్పి నీవు మన్నింప, నాదు జ
న్మంబు ధన్యమైన మాడ్కిఁ దోచు
నీదు పొందు కంటె పైదలులకు లేదు,
లేదు, లేదుభాగ్యమో దయితుడ.

సీ. నీ పల్కులను విన్న నిమిషమందే నాకు
జల్లునఁ గన్నీరు చిమ్ముచుండు,

నీ కేలుతాకిన నిముసమందే, తను
వెల్లను నాకు జల్లుమనును
నీవు ముద్దాడిన నిముసంబునందె, చె
క్కులు మిక్కిలిగ నాకుఁ బులకరించు,
నీకౌగిలింగన్న నిముషమ్మునందె, డెం
దమ్ము దట్టమ్ముగా జెమ్మగిల్లు,
ఆ. వె. నిన్నుఁ గూడి నపుడె నెమ్మేను కంపించు
చేత లుడుగు గనులు మూతవడును.
హృదయ మదరఁ దొడగునది సుఖమొ, కష్ట
మొ, యెరుంగజాల నోయి సామి. 63

సీ. పలుమారు నిన్ను ముద్దులుగొంటి, నీదు చె
క్కిళ్ళు కందు నవిశంకింపకుండ,
ప్రియమారగా నీదు పెదవి నొక్కితిని, బ
ల్మోన నాటునంచు మోమోటపడక.
గాఢంబుగా నిన్నుఁ గౌగలించితిని, నీ
యురము నొచ్చునటన్న యూహలేక,
కసితీర నీతోడ గలిసి పెనంగితి,
వలయుదు వసియును దలఁపబోక
గీ. మున్ను నీ పొందుకై వాచియున్నదాన
నౌట, నివ మెత్తినటుగా నైతిఁ గాని
యింతయొత్తుడు కలిగింప నింకమీఁద,
బెదరు మాని క్రమ్మఱను రాగదర స్వామి. 64

చ. హృదయములోన భావముల నెల్లను దెల్పఁగఁ బోవ, భీతి నా
పెదవులు దాఁచియుంచి మన ప్రేమను సఫ్లుగవచ్చె, వాని నీ

పెదవుల బిగ్గఁ బట్టి పలుపీడ లొనర్చుచు శిక్షచేయరా
బెదరును మానుదుర్గ మణితభేదములన్ హితమున్ ఘటించురా,

శా. స్త్రీవశ్యంబు లెఱింగి, నామనసు స్వాధీనంబు కావించు కో
న్నా! వంచించెద? లేనిచో నెచట నైనన్ నావలెన్ సర్వమున్
నీవేయంచు దలంచి, యొక్కమగవానిన్ నమ్మికొన్నట్టి స్త్రీ
లీ విశ్వంబున నుందురా? చెపుము, నీవే యోయి ప్రాణేశ్వరా.

చ, తనివి జనింపకున్నయది తావకరూప మదెంత చూచు చు
న్నను, పలుమారు చూతు ననినం, జను దేఱక యుంటివీవు నన్
విను, నదుపాయ మొండు వినిపించెదఁ బూర్తిగ నిన్నుబోలు చ
క్కని మగవాని నొక్కరుని గాంచుము నావలనన్ మనోహరా.

సీ. అల్లంతదూరంబునందుండియే నేను
విన 'ఈలలఁ' వేసికొనుచు వత్తు,
నెవరినో వీథిఁ బోయెడివారలం బిల్చి
నటు గట్టిగను చప్పటు చఱచు,
వింటిగుమ్మమునకు నెదురుగా నిలుచుండి
కేండ్రించి యుమియుగా కేకరింతు,
వేను గన్పడినంతనే స్పష్టముగను జే
తుల నెత్తి నాకు సైగల నొనర్తు
గీ. నెవరు చూతురో యనియు నూహింపవేర?
మాయురే పండువంటి నా మనువునకును
నీళ్ళుపోయకయున్న చో, నీవు నాకు
రంకుమగడవు కావటర! విటకాడ. 68

చ నలువురిలోన నన్నుఁగని నవ్వుచు నిల్తువు, కంటిసైగలం
దలఁపు లెఱుంగజేసెద వెదం జెయిచేర్చి శిరంబు వంతు, వూ

స్పులు నిగిడింతు, వోష్ఠమును ముద్దుల కొగ్గెద, విట్టులైన, నె
ట్టులు మనగుట్టు నిల్చు? మగడుర్ బసివట్టుఁగదా మనోహరా!

చ. గడె కొకజాబు నంపెదవు, కన్పడకున్నను మాటిమాటి కి
క్కడ కరుదెంతు, వింతతమకంబున వేగిరపెట్ట నాకెటుల్
గడచును? నీవు కోరిన ప్రకారముగా నను రేపవళ్ళు నీ
కడఁ బడికావులుండుమనఁగా, వశమా? మగనాలరా ప్రియా.

చ. రమణుఁడ, నేను రామికిఁ జిరాకును జెందకు, కర్త్రికోత కా
డు మగఁడు బ్రహ్మరాక్షసునటుల్ ననుఁ గాఁచియెయుండు నెట్లుగా
సమయము చిక్కునో యెఱుఁగ, సందొకయించుక కల్గెనేని, నీ
సముఖమునందు వ్రాలుదును చప్పున రెక్కలు దాల్చియైననున్.

ఉ. ఇంచుకయేని పై కదుగ నీయవు, పై మగవారితోడ భా
షించుట కొప్ప, విల్ వెడలఁ జేరవలెన్ నిను, పుస్తెకట్టి పో
షించుమగండు నీ యమలు చేయదలంపడు, నీకు లొంగినా
నంచును, వింత లోకువటరా యొనరింతువు జారశేఖరా!

ఉ. అమ్మక చెల్ల! కంచు పదునైనది నీ మది యం చెఱింగి, నా
నమ్మతి మెల్లఁ జంపుకొని, సాధ్య మసాధ్యము నెంచ కీవు న
న్నెమ్మెయిఁ ద్రిప్పుకొన్న నటులే తిరుగాడుచు నుంటి, నిట్లుగా
నమ్మతిఁగాన, నెన్నడును నన్నడబాయకుఁ బ్రాణనాయకా.

చ. "వలవదు నీదు చెల్మి, మగవారల నమ్మఁగరా" దటంచు నేఁ
బలుకఁగ, నమ్ము మంచు పలు బాసలు సేయుచు నాదు నమ్మతిన్
బలిమిని బుచ్చుకొంటి, విటుపైఁ గద నీదు నిజం బెఱుంగఁగా
వలెఁ? వగకాడ, "నమ్మి చెడువారలె" రనుమాట నిల్పరా.

ఉ. అసలు పుట్టునట్టులుగ నచ్చికబుచ్చిక లాడి, యెన్నియో
బాసలు చేసి, యూపయి సెబాసు? మొగంబును జూపవైతి వో

యీ సరసుండ, మోసము సహింపను నీవిటు కృష్ణవేషమున్
వేసిన, భామవేషమును వేసి జడన్ నినుఁ గొట్టెదంజుమీ 75

చ. సరసుఁడవంచు నిన్ గని పసందొనరించితిఁ గాని, సందులం
దిరుగు పదారవిందములు నీవన, నెందుకు మోహమొందుదున్!
దిరిగెడికాలు నీ దయినఁ దిట్టెదు నట్టిది నాదునోరు, వే
గిరి మరుదెంచి, ముద్దుల బిగింపుము నాపెదవుల్ మనోహరా.

ఉ తప్పిద మీవు చేసియును దప్పులు నాపయి మోఁపి చప్పనం
జెప్పక లేచిపోతి వతిచిత్రముగా! నిను నేను వేఁడుకొ
న్నప్పుడె రాఁ దలంచితివొ? నట్టుగ బెట్టుగకూరుచున్న, నే
నొప్పను నీవె ముందుగఁ బ్రియుండ, ననున్ బ్రతిమాలుకోవలెన్

ఉ. ఏమిటి నేను తప్పు ఘటియించితిఁ గన్నుల నెఱ్ఱచేసి నె
మ్మోము ముడించి పోవుటకు? ముక్కున నింతటికోపమా? యిదే
ప్రేమకు లక్షణంబొ? యిటు బెట్టొనరించినఁ దాఁళఁజాల, రా
రా మఱి యల్క పెండ్లికొడుకా! బ్రతిమాలితి నేనెముందుగా

ఉ. ఆఁడుది యల్గినం బురుషుఁ డామెను దేర్చుటపోయి. నావయిన్
నేఁ డిటు నీవె యల్గుటయి నేను నిను బ్రతిమాలుకొంటయుం
జూడఁగ వాడవాడలను సుందరు లందఱు నవ్వకుందురా?
మోడిని మాని రాఁ గదర మ్రొక్కెద నీదు పసిండికాళ్లకున్

ఉ. అట్టి విశేషమోహమున నాఁడుదియు న్మగవాఁడునుండ, గన్
కుట్టును ముండదైవమునకున్ మన యిద్దఱప్రేమఁ జూచి, యి
ప్పట్టున నన్యదేశములఁ బటఁగఁ జేసెను నిన్ను దేవుఁ! డే
నెట్టు భవద్వియోగము సహింపఁగఁ జాలుదురా మనోహరా!

ఉ. లేచిన దాది నిద్రకయి లేచినగాఁకను నిన్నుఁ గూర్చి యా
లోచనయే కదా! కలలలో నినుఁ జూచుటయే కదా! నినుం
జూఁచిన దాఁక తాళననుఁ జూడగ వీలుఘటిల్లినంతనే
వే చనుదెమ్ము, క్షేమమును వెంటనె వ్రాయుము మోమునాయకా.

చ. ఉదయమునుండి రాత్రివఱకుఁ బ్రియ, నిన్ను గుఱించి నేఁబవిం
బదిగఁదలంచుచుండెదను, బాపమెటుల్ వలబాఱుచుందువో
గద? యొకమాఱు నే వటులుగాఁ బలభాషలు లేను. నన్ను నీ
వు దలఁచుచుందువో, తలఁపవో వయివింతలలోన ముగ్ధమున్!
ఉ. ఆ వయిచోట కుల్కు జవరాండ్రును జక్కసిమాయలాండ్రనుం
గాఁపుర ముండ్రు, వారలు వగల్ కురియింతురు, లేనిమోహమున్
జూపుదు, రిచ్చకంబులకుఁ జొత్తురు, వారలమాయ లందు నీ
వేపగిదిం దగుల్కొనక యిచ్చటికిన్ మరలంగ వత్తువో! 83
ఉ. ఆ నెవ, రా సమాదరణ మానల, నాయభిమాన, మా ప్రియం
బానయ, మిన్నియున్ సతములంచుఁ దలంచుచు పొంగుచుంటినే
గాని, హతాత్తు రాఁగ మన కాఁపుర మిట్టులు తెల్లవారునం
చే నెఱుఁగన్ దినంబులిఁక నెట్టుల దాటుదు నాదువల్లభా 84
ఉ. కన్నులనీటిచే కరఁగి. కాటుక రేఖలు నాదు చెక్కులం
దున్నవి నీవు నిర్దయఁ బ్రియుండ నమున్ విడనాడినంత నుం
డి, న్నిరతంబు నే బడిన నెవ్వగ నియ్యవి లేఖలొచుఁ దె
ల్పు న్నయనంబులం దెఱచి, పూర్ణకృపం దిలకింపు నాదెసన్
ఉ. కోరినవ్రాకుష్షుండు సమకూరెను, గోరిన యట్లతండు నా
గూరిమిఁ జూచుచుండె, రమణుల్ మఱియెవ్వరు నాకు సాటి? యం
చూరక నేను గొండనయినుండఁగ, నన్ విడనాడి నీవు నా
కోరికలెల్ల నేలకును గూలిచినాఁడవు నిర్దయాత్ముఁడా 86
చ. వలచితి నిన్ను, నీ వలపు వాంఛ యొనర్చి గడించితిన్ నినుం
గలిసితి, నీవునన్ కలియఁగా సుఖవార్ధిని మునిఁ తేలితిం
జెలువుఁడ, జన్మ సార్థకత చెందితి, నీ వెడఁబాసి తంచుఁ జిం
తిల, నలనాఁటిసౌఖ్యమె మదిం దలపోయుచుఁ దృప్తిఁ జెందెదన్
చ. [illegible]చితి వారు పీరవక విశ్వము నీకొఱ కట్టి నన్నుఁ బో
[illegible]! యొకప్పుడును వీడను టన్న ప్రమాణవాక్యముల్

విడిచితివా? ధరాజనులు నిన్నను సిగ్గును నన్నభీతియున్
విడిచితివా? సరే, విడిచిపెట్టుము దోసెడు నీళ్లు నాకు నై.

మ. పిటరాయా, మటుమాయమాటలను వేవేలాడి మున్నీవు న
న్నెటులో యిప్పుడుఁ జేసినాఁడ, వదినేఁడేమయ్యె? మానాన్నాళేము
చ్చటకా నిన్నటు విధిఁ బెట్టితి? వెడగా జంకై ననుం బుట్ట లే
దటరా? యిప్పుడె క్రొత్తమింత చెడి యాహా! ప్రాఁతిరోతయ్యెనా

ఉ. వేళ లభింపదాయెనని, వీలుఘటిల్లక యున్నదంచు, ని
ల్లాలికి కోపమంచు, మిషలన్ వచియించెద వేర నా పయిన్
జాలి నశించె నన్నదెని బద్ధిర నీకిపుడొక్క చొక్కపున్
బాలికయే తటస్థ మయినన్ గ్రహింపక మానుకొందువా?

చ. మనసు నొసంగనో మిగుల మక్కువ చూపనో? భక్తిఁ గోడ నీ
పనుపు లొనర్పనో? హృదయపద్మములోపల నిన్ను దేవుఁగా
ననుదినమున్ స్మరింపనో! ప్రియా ననుఁ బాయుట కేమిదోష మే
నొనరించితిన్ ప్రమాద మెగిరొ ఘటిల్లిన సైఁపఁజెల్లదే?

చ. కుతికము గట్టె మున్న ననుఁగూడుట కాతమి యెల్ల నిప్పుడ
ద్భుతముగఁ బోయె నో ప్రియుఁడ దూరపుకొండలు చేసునై నఖ
క్షతముల నున్నపాయుటనో? కాక తినం దినగా రెలందుఁ జే
దు తగులు నల్లుగా నరుచి దోఁచెనొ నామధురాధరంబునన్

చ. ఒడఁబడకుండ నే బిగిసియున్న దినంబుల నాదు పొందు కై
పడఁగను రాని పాట్లుపడి పల్మరునన్ బ్రతిమాలుకొంటి. వి
య్యెడ మొగమైనఁ జూప విదియేమిరా యక్కఱ తీరినంత, నె
క్కడ ప్రియు లన్నపాట నగకాఁడ, యదార్థము చేసినాఁడవా

ఉ. నొచ్చునటంచు నీ పెదవి నొక్కఁగనైతిని, నొచ్చునంచు నిన్
గుచ్చి కవుంగిలింప మదికోర్కులు తీఱఁగ కాల మున్న దం

చిచ్చు యడంచుకొంచుఁ జరియించుచు నుండఁగ, నింతలోన నే
తెచ్చు వియోగ మయ్యెయొ! విధిన్ మఱియెవ్విధిఁదిట్టుదుం బ్రియా

మ. సరసుండై సరిగాఁగఁ జెక్కుసతులన్ సంప్రీతి శ్రీకృష్ణుఁ డొ
క్కరుఁడే నల్పఁగఁజాలె, తక్కురుల కక్కార్యంబు శక్యంబె? "యు
ద్దటి పొందేలర? మద్దువ" ద్దనిన, మున్ దర్పంబు వీవాడి య
ద్దిర! నేఁడింటిధయంబు నొక్కమిషగాఁ దెల్పంగ నెట్లొప్పుదున్

మ. ఎలమిన్ నీవిటులుండ, నేసవతి యో యేరాలొ యీనూని క
న్నులలో నిప్పులు పోసికొంచు మన పొందుంబాపె, నీకోఁగిటం
గులుకం గోరియొ? దాని నాయుసు రిఁకం గొట్టన్వలెన్నాథ! నా
వలెనే యద్దియు నీకు దూర మయి తీవ్రగ్లాని పొందన్ వలెన్॥

శా. నీవింకొకతెమీఁద రంగుపడి దానింగూడి యుప్పొంగుచున్
వేవేభంగులకిందమీఁదఁబడ మీస్వేచ్ఛావిహారంబులన్
నేవారింపగనుగాని, యొక్కటి మదిన్ సక్కంబుగా నెంచుకో
మ్మావంతైనను నీకు నాయుబును లేదన్నటులుండన్ వలెన్

ఉ. వింటెని వింటి నీకిపుడు వేఁడుకకత్తెయొకర్తు క్రొత్తగా
నంటనవుమ్యోనంట! యటులౌటను నన్నడఁ బెట్టి తంట నా
యింటికి రాకయుండ నదియే మొలలోఁ జెయివెట్టియాఁపెనో!
వెంటనె యాఫలం బనుభవించెద, వుండర నీవుధూర్తుఁడా 98

ఉ. ఓరి, ననుం ద్వజించి మఱియొక్కతెకుం దగులాట మైతివా!
కూరిమి మీరలిద్దఱును గుల్కఁదలంచితిరా! సరే మిమున్
దూరము చేసి, నాసవితి తుళ్ళడఁగించి కలంపకున్న నా
పేరును బెట్టి నన్నిఁకను బిల్వకురా సరివారి లోపలన్. 99

ఉ. మంగళ మేను నీకుఁ బలుమారును గోరెద, నీవు నన్ను నే
భంగిఁగఁ జేసినన్ సరియె, పాలనుముంపుము, నీళ్ళముంపు, మా
సంగతితోడ నాకొకప్రసక్తియు లేదు, శుభాంగ, నిత్యమున్
మంగళ మహాలనీకు, జయమంగళమున్, శుభమంగళంబునున్. 100

జాబులు రెండుభాగములు సంపూర్ణము.

సరసోక్తియుక్త

కృష్ణశతకము

గ్రంథకర్త:

సెట్టి లక్ష్మీనరసింహ్వాము.

సరసోక్తులు.

— (౦) —

'రామాయణము అంటె, భారతము బొంకు'

'బూతుమాటలాడితే, కాళ్ళకు సంకెళ్ళు పడతవి'

'బూతు లేదు; ఆతు లేదు; కాలెత్తివమ్మా కర్ర పెడతాను'

సరసోక్తియుక్త

కృష్ణశతకము.

శ్రీరమణీకళత్ర, సర
సీరుహాపత్ర విశాలనేత్ర, వి
స్తారకృపారసంబునఁ బ్ర
జాపరిరక్షణ మీవొనర్ప భూ
భారము వృద్ధి గాక, నది
పాపఁగఁ గృష్ణుడ వై జనింపవే?
'నేరక వచ్చినన్ గఱుపు
నేరుపుఁగోడనె దించుకో వలెన్',

క. హరిహరి! 'గాడిద మొడ్డయె
గరుడస్తంభంబు' గాగ గాడిద కాళ్లన్
శిర మిడె వసుదేవుం డది
యఱచిన నీకారి, గల్గ నని శ్రీకృష్ణా.

క. ప్రియమున దేవకి కనె ని
న్నా, యశోదకు నేగతిం దనూజుండవు నీ
వయితో? "దెంగులు గుఱ్ఱము
నియుఁ బిల్ల దివాణము' దను విధమున గృష్ణా. ౩

ఉ. అంగన లెల్ల గొడ్డు ముసలమ్మ యశోద కుమారు గాంచె నం
చుంగమలాయతాక్ష, నిను జూడగ నాగిరి యద్భుతంబు హె
చ్చంగ 'విచిత్రవిప్రునకు చన్నులు పుట్టగ నిప్ప నందు, వం
చాంగపుబ్రాహ్మణుండు సారులు జూచుచు నవ్వి నట్లుగన్.

ఆ. వె. నీదుబొడ్డు తమ్మిని విరించి యుంట నీ
బొడ్డుకోయ, నతని మొడ్డ తెగునొ?
"బొడ్డుకోయ, బోయి మొడ్డ గోసిన యట్లు"
లనుచు జంకె దాది యబ్జనాభ. ౫

తే. గీ. కంసువంపున నిన్ జంప గా దలంచి
యురుగు వెంచిన పూతన యాదిగాగ
నసురవితతి నీచే గూలె నౌర! 'వెంగ
ళాయి వెగించుకొను' టిదే లోయజాక్ష. 6

తే. గీ. చక్కని యొయారి యై వచ్చి చన్నుగుడుపు
పూతనను నీవు గూల్ప బెన్భూతి వాగుచు
మడిసె. 'ఇల్లాలియొడిలోని మర్మ మంతి,
విప్పిచూడ చుల్లుకుగల చొప్పన' హా. 7

మ. ప్రకటంబౌ సుడిగాలిచందమున నీకా శైశవప్రాయ... చం
పకయున్ నొంపకయున్ దురాత్ముడు తృణావర్తుండు నీకా వాలి
గకముల్ గప్పెను, 'దేంద్రునాకొడుకు వెంగన్ లేడు; నంగన్ లే
డిక బూ కెల్లను పాడుచేసె' నను టిట్టెకాదే దామోదరా!

ఉ. బాలుడ వైనకాలమున బల్లిదు గొల్లనెలందు లుట్లపై
వేలగ గట్టు చట్టి గల వెన్నను సంటికి ముద్దచొప్పనం
గ్రోలగ నీకు దృప్తి గలుగుం గద! 'ఇంటికి నొక్క యూర. యి
ల్లాలికి నొక్కగొంగళి' గదా? నవనీతహరా. పరాత్పరా. 9

ఉ. పెట్టిన యుట్టి గొంపెములు వేసిన బీగము లట్టె యున్న, నె
వ్వట్టున నీవు నీజవని పట్టనె యున్నను బాలు మాయ నా
నుట్టిని! "మూద్ర ముద్రితమై నుండగ, ముగ్గురుబిడ్డ లెట్టులో
పుట్టి" రటన్నమాటయిది పోగదు వీధ్వజ. యో యధోక్షజా

చ. దుడుకొదనంబునన్ గడవ దొంతుల మీగడ లీవు పూర్తిగా
గుడిచి పరున్న వేల యగు కోడలిమూతికి రుద్ది, దానిన
ప్పు డడచె నత్త! దొంగకొని పోయిన వారికి వెంగులే, కరం
దడకను దీయు నాతనిది తప్పను చొప్పది నందనందనా. 11

ఆ. వె. నీదు చిన్ని బొజ్జ నిఖిలలోకము లెట్లు
పట్టె? అత్త పూకు ప్రతిగింజ,
మామ మొడ్డ దొడ్డ మంచపుకోడను
నట్లుండె, తల్లి యరయ కృష్ణ. 12

చ. మునులమనమ్ములందు, సిరి ముద్దియుసందు కవుంగిటన్ సత

మ్మను మునుకట్టి పొందు నిను మూషతనోడ యశోదపోట బం
ధన మొనరింప నెంచినఁట దాన భయంపడినాఁడవే హరీ!
"చిరిఁగినపూరకు దొంగ యకసీ జనుపుం గనునే" యె కప్పుడున్?

శా. రాకాసుల్ నిను వేనవేలు బరిమార్పన్ బృంద యందుంటచే
నీ కేళిసమయంబు లందొకొకఁడే నిన్నా ఖలుల్ దాఁక రే?
కాకుల్ గల్గినయూర నేకులను నేకం, గాకియే తెంచి తాఁ
బూకుం బొడ్చె' న టన్న సామెతగతిన్ భూమీద వా, మాధవా

క. నినుఁ బరమాణుసమానుని
జను కుక్షి నిలుపుకొనఁగఁ దలఁచి జతుఁడు మిం
గె నహా! గం పంతటివృ
షనా గాడిదమొడ్డ చిక్కుకొను నెమురారి! 15

క. కరంమదిగిన యెడలను
శరంబును దెగ దటన్న సామెత యోహై
కుంతా, యేమయ్యో బకుడ
కుంటితగతి నిన్ను (గోట) కూలినవేళన్ 16

చ. మదమున నిన్ను బట్టిపరి మార్చ నెదం దలఁచి కాళియుం
డెమురుగొనంగ, వానితల లెల్లను బిప్పిగ నీదు కాళ్ళతో
జదువగ లేదె నీవు? సరసంబునకున్ సరసుండునోవ, జ
న్ను దలిగి కన్న వోపుట కనుంగొన నిట్టివె? గోపడింభకా. 17

— మ త కో కి ల —

ఈతపండ్లకు బెట్టు నెక్కెగ, నిత్తుపైములునాఁటిన
స్త్రీత లాడ గళిందజానది నీవు మున్జగ గాళియుం
డీతముల్ ఎఱుగంగ దెంగఁగ నెంచునన్ నడిబట్టి, యా
హా! తుదన్ పగనొంచె శేషపయాన యోగరుడధ్వజా 18

గిలకకు నీకునున్ దిగిన కేవలబాలుని నిన్ను బిల్చి, నీ
తళుకు మెఱుంగు చెక్కిలి ముదంబున నొక్క, స్తనద్వయం బుర
స్థలమునఁ గ్రుమ్మి, రాధ రతి సల్పఁగ, అవ్వకు దూల తీఱిన
ట్టులు, మనుమందు నేర్చిన యటులు గనుపట్టెను గాదె మాధవా?

ఉ. మాధవ, పక్కెలలో మలకసంచముపై నిను వేసికొంచు తా
బాధలు చిన్నటంబడియె, బాల్యమునం బురుబొమ్మ మీఁద ని
న్నే ధవుకిశాఁ జేర్చికొని యొంటియు మాన్యకటాక్షములు గనన్
రాధిక కచ్చు నుచ్చయును, పైకను జేయు యటన్న నైఖ్యాన్

ఉ. కొంచెపువారియ మందె సిసిరం డగుమం గసి దీప రాధికన్
దంచెను చిన్నికృష్ణుఁడు మురిం బోనఁ గూర్చుచు సన్నవాస్త చా
టించిన యప్లు ధాత్రిఁ బ్రికటిల్లెను. పూకను దెప్పచేసి వా
యించుట" యన్నమాట కిదియే యగు కారణ మంధ్రిధారకా

చ. వలు విరహాంపునొప్పులకుఁ బాల్పడి మోహముగన్న గోపికల్
కటకట! నీవు ప్రక్కఁబడఁగాఁ గనుఁ గోరియు, వస్త్రహీన లై
తెలుకునఁ బిలుఁ గన్పడఁగఁ దద్దయు జంకిరి "మంత్రసానిముం
దటనె యిపస్త దాఁచిన" విధంబున గోపవధూమనోహరా 22

తే. గీ. 'సదిని నెల్యడి చేయెత్తి నాకు మ్రొక్క,
చేలముల నిత్తు', నని నీవు చెప్ప, గొల్ల
పడఁతులకు "పూకులోఁ బురు, బావగారి
వైద్య" మాను పట్టు లాయె నో వారిజాక్ష 23

—♦ రత్నావళి ♦—

"అమ్మ ఘువ్రజాతరిన్ మానినచో నాపద వాటిల్లు నటంచుఁ
నెమ్మది భయపడనేల? "పూకు పెండ్లికి నగరకలుగ పురుఁ బొజా
నుమ్మా, మొడ్డపెండ్లికి ముఖలింగపుసాన్నాయిను"మ్మనుటయిదియే
నమ్మా." డని నీవు గొల్లలన్ మాన్పు, నగము నెత్తితివే శౌరీ

తే. గీ. వ్రజి సంరంభమున జాల వాన కురిసి
తుదకు. 'నత్త, నీకొడుకు గందోళిగాఁడె,
పత్తమీఁద చేతిని వేసి పల్కకుండు
నను నటులచేసె, కృష్ణ, నీ వదినెత్త! 25

తే. గీ. వనజనాభ నీ మొగముసొం పునకు వలచి,
పడఁతు లెందఱో నీవయిఁ బడిరి "మొగము
తేట పూకుకు చేటను మాట గలదు,
మొగము తేట మొడ్డకును జేటగుటగ్రొత్త 26

ఉ. అవ్వలిమాట మాచుకొనరా! మగరాజుల కేమి? మొడ్డకుం
బువ్వుంగ మట్టుఁ బెట్టుకొని పోదురు ఎన్ జతగూడ యుండినం
ద వ్యాఘకాంపుగంబునుఁ సదా తలవంపులు మీకుఁగల్గునో
జవ్వనులారా” యన్నను వ్రజప్రమదల్ విసిరా రమావరా? 27

తే. గీ. గొల్లతలు స్నానమున నీ బుల్లిపండు
గుడిచి, ప్రియంబునన్ మోవి కొఱికిరి. యమున
శాల. అసలున కన్యోష పానము, మఱి
వష్టికిన్ శిశ్నపాన మన్ నడుస మార్చి 28

చ. ... తిమిరెంపుఁ బ్రగా మమునం బైఁబడ వచ్చిన గొల్లయన్నుమి
న్నలుఁ గవగూడుచున్. ముదమునన్ యమునాతటభూములందు వ
ర్రెలుదు రావె నీవెపుడు? దెంగఁగ నేర్చిన మొడ్డ...రే
ఖల వరతమ్ముఁ గాంచు నను పోలిక సుందరగోపబాలకా 29

ఉ. ఉద్ధవసుత్రఁ గొల్లెతల యొద్ద పరుండి, భగంబులం గనన్
బుద్ధియు. ఎంతి వారవలి మోమయినన్ గటు లాటుఁగా గుణం.
లిద్దరిన్ జయింపఁగని యేర్పడి నీకహా? ప్రాకుఁ జూచినన్
బుద్ధియు, గుద్దఁజూడ గుణయుడె మది కన్నది టున్వయించితో

క. పెరిగిన గొల్లల నెన్నను,
మరిగితి వా గోపసతుల! మఱి వే కేలా?
ఇసు గమ్మ నండిపెట్టఁగ,
పౌరు గమ్మయు దెంగిపెట్టు ...ల్కి యిదె హరీ 31

ఆ. వె. “పత్త్ర దేవళంబు, పై సిండ లింగంబు,
వంకు లోని సాడె యమ్మ' మగుసు
నాదు శిశ్నభక్త” కటంచు గోపకాం
తలకుఁ జెప్పదువుగదా? ముకుంద 32

శా. కాళిందీతట సైకతంబుల రతుల్ గావించి నీతో, వ్రజ
స్త్రీలెల్లం దుడువంగ నీయవుగదా దేహంబు లందంటు తె
ద్ధూళుల్, ద్వద్వమరాంఘ్రిచిహ్నముల నొందుం గావునన్ శ్రీహరీ
జోలీ! 'అంకుమగందు వీపు తుడువం' డం చుల్లసం బాడుచున్

ఉ. వేణుకళాంచిత ధ్వని వనవీథిఁ జెలంగి చనంగ, గొల్లపూ
బోఁడులు నీదు వేషమున బూనుచుఁ గొందఱుఁ, గొందఱతి తుకై
క్రీడ యొనర్చినారఁట! హారీ, విరహంబున నేమిలాభమూ!
బోడియు బోడియుంగలియ బూడిదరాలు వటం చెఱుంగరో!

ఆ. వె. బృంద యందుఁ దిరిగి పెనుగానిన్ సాధింప
నేగ కాంచి! కంసి నృపతిచేత
కాని మగఁడు పూఱుపైని గ్రుద్ధివయ్యల్లు
నీమపితలఁ జెఱను నిలిపె కృష్ణ 35

చ. అవయము గోపికాజన సహస్రముతోడను రాసకేళిఁగోఁ
దవరుచు బృంద నున్న నినుఁ దా మధురన్ వధియింపఁ బిల్వ బం
పిన యల కంసు డిత్తె గద? వెన్గున గ్గిన కొరుగ్రి తీసి గు
ద్ధను దిగ గొట్టుకొంటను నీ దర్పన మిద్దె సుదర్శనాయుధా. 36

తే, గీ. అదనువాకు వస్త్రగంధమాల్యాదులు లభి
యింపగ గ్రహించి కుబ్జతో నింపున రమి
యించి, కంసుని బరిమార్చ నేగితి వాఁడు
ఆడవితో వెంగి యాకున దుఃఖిచి నట్లు. 37

శా. ఓరీ బాలకా, వజ్రకర్కశమదీ యోరస్థలం బైన గ
న్గోరా పోరక పోర యంచుఁ బను చాణూరుం డనన్, వానితో
నిరేజేక్షణా, పూకు పూకెదురు, పైనిర్దోసె దన్నట్టులే
రారా రావు లోసర్ప? పోరగను రా రా, యంచిలం గూల్పవా.

తే. గీ. దుష్టులగు వారు నీకు బంధువులెయైన,
నవని గూల్పవె వారి? మేనత్త కొడుక,
మెల్లగా దొంగరా యన్న మిన్న కుండు
నట్టి వెఱ్ఱియు గలడె కంసాసురారి, 39

ఉ, గోకులభూమికిన్ మగుడగొబ్బున రామిని నీదు రాకకున్
రాకకుఁ గల్వలట్లు ప్రతిరాత్రియుఁ జూచుచు మన్మథజ్వర
వ్యాకులలైన గొల్లజవరాండ్రకు నక్కట! మిక్కుటంబుగా
పూకునఁబోటు, బుజ్జనలుపుం" గలిగెన్ మధురాపురీచరా

తే. గీ. మిగుల మఱుగుజ్జు గాన నివ్వెలంత మేన

నెగువభాగంబు కంటెను దగువకుఱుచ,
నాడె మగువాయరాలికి నడుమ బొక్క-
టంచు నెగనెత్తవేకుబ్జ నబ్జనాభ? 41

చ. ఘనతరులైన మాగధముఖప్రతికూలనృపాలపాళిచే
దినదినగండ మౌటను మదింగని, రాధ వరాధరామృతం
బనయము గ్రోలు చుండువట! అత్తనుదెంగిన నాయువెక్కువౌ
ననియెడిమాట నిక్కముగ యాదవశేఖర, రాధికావరా. 42

ఉ. "ఇక్కడయుద్ధమేల, జయ మేటికి? వీనిని నాదువెన్కనే
కుక్కను బోలె త్రిప్పి ముచికుందుని జేర్చిన జచ్చు, 'గొట్టగా
నక్కఱలేదు, తిట్టుటయు నక్కఱ లే, దని పట్టి వట్టలన్
నొక్కినయట్టు కాలయవనున్ వధియింపవె? యో చతుర్భుజా.

తే. గీ. పెంచి యుశోద రాధిక నీకు పెండ్లిచేయ నిన్ను; రాధికం,
బాసి యాకన్నె నీల్గదొడగ, పెంచుకోదియె యిత్తు
పొడిచి నట్టి లీల దయమాలి, యోవనమాలి మున్ను. 44

చ. రమణుడ, నన్నుజేకొనగ రమ్మని రుక్మిణి వ్రాసిపంప, నా
కమలదళాక్షి నాకరణి గైకొని, యచ్చెలిమిన్నయన్న మీ
సములను నున్నగా గొరిగి సైతము వచ్చితి వౌర వీపు గో
కు మనిన, చన్నుపట్టుకొను కుఱ్ఱతనంబునుజూపి కేశవా. 45

ఉ. చేవ దలిర్పఁగా దనదు చెల్లెలిఁ జైద్యున కిత్తునంచు సం
భావన రుక్మి చేసినను, మాగధముఖ్యనృపాలు రడ్డిపన్.
కేవలశౌరి వీ వగుటఁ గేవల మిందిర యైన రుక్మిణీ
దేవిగఁ గొంటెఁ గాదె హరి! దెంగఁగఁబోయిన, అఁతులక్షునా?

తే. గీ. చాలురా చాలు, బావమీసలను గొఱుగఁగూడదని బలరా
ముండు, కోపపడఁగ అట్టె వదలితి రెండవతెట్టు, సగము
పెట్టి మేనత్తవావి యన్నట్టు కృష్ణ 47

చ. తమిఁ దనయన్న మీస మొకతట్టునఁ బోయెనటంచు రుక్మిణీ
రమణి విచారమొంద నది కృష్ణుఁడు వచ్చుట యెంత యంచు హా
స్యము నొనరింపవే? మగఁడుచచ్చె నటంచును మొత్తుకొంగ అం
కుమగఁడు చన్నుఁబట్టి పిసుకుంగదె? యంగజరూప, శ్రీపతీ 48

ఉ. దక్కఁగఁబోయె రుక్మిణి వృథాగ నటంచును జైద్యుఁ డేడ్వఁగా,
మిక్కిలి రుక్మి దుఃఖపడె మీసము దక్కక పోయెనే యటం
చక్కట! ఇల్లు కాలిన దటంచు నొకం డొకఁ ప్రక్క నేడ్వ, వే
ఱొకఁడు సుల్లకాలెనని యొక్కెడ నేడ్చినటులు, జనార్దనా

మ. తనభక్తిన్ దిననాథునిం దనిపి సత్రాజిత్తు మాణిక్యముం,
గొనితే, నయ్యది సత్యకెంబెదవిరంగుం గల్గుటం గోరి, దెం
గును నీవూరక తెచ్చుకొంటివిగదా! గూ డెల్లఁగానున్న గూ
దను దెమ్మం చడుగన్ మతేమియగు? నో దామోదరా శ్రీధరా

తే. గీ. ఓ హృషీకేశ, దెంగఁగా నొప్పకొనెదొ, మొడ్డఁ గోసికొమ్మనెదొ
యఁగ పోల్క సత్య పారిజాతంబు తేకున్న ప్రాణములను
విడుతునన్నఁ, దెచ్చితివది పుడమి కదిర! 51

తే. గీ. తాను వేడఁగా నరకవధం బొనర్చి తనిన మోమోటమును
లేక, యమరతరువుఁ గూర్చి వజ్రినిఁ బోరొనర్చి కృష్ణ
ఒడ్డు గడప మొడ్డను జూపు టున్న దెగద? 52

తే. గీ. గర్వమున బాణుఁ డధికుతోఁ గలనుకోరు కొనఁగ, నీచేత
బాహువులు కూలెఁ గృష్ణ! గొప్పకుం దొప్పి కాలుచుకొనఁగ, వేగి
నంత కెరుపును మంటయు వన్న యట్లు

ఉ. చేతులు వేయి నీకగుటచేతనె మేటిమగండ వౌదె? వృ
ధ్వితల మం దొకించుకయు దెంగఁగఁజాలని యట్టి మొడ్డె యా
రా! తెగ బారెడంత విన వా? యని యుల్లస మాడి నాణుసిన్
శాతశరాళి నొంచితివి సారసలోచన, పాపమోచనా 53

చ. నినుఁ గని, శంఖచక్రములు నీవలెనే దరియించి, నీగతిం
సినకను వాసుదేవుఁ డను నామము కద్దను పౌండ్రకుండిలన్
మును తెగటార్చె, నెమ్మివలె పూరుడు పెట్టయు గుద్దు వెట్టెఁ జో
చ్చిన యెడల పూకు బ్రద్దలయి చెచ్చెఁ జచ్చునుగాదె? యచ్యుతా

ఉత్సాహ

బిట్టు భక్తితోడ నిన్ను భీష్మముఖులు కొలచి క
న్నట్టి మోదమున రవంతయైన దా నెరుంగమిం,
దిట్టె సభను నన్ బురాణపూరుషా

పుట్టుకుంక యేమి మెరుఁగు పోటునందు గల రుచిన్?

శా. పంతంబున్ విడు. నూరుతప్పులను గావచ్చెంజుమా, నిన్నిఁకన్
ద్రుంతున్ వే శిశుపాల హేళనపు మాటలు పీకుకో. కంచకా
యంతేఁటి కంతులు పుట్టుఁజుమ్మని యనంతా, నీవు వారించినన్
గంతులు మానని వాని పళ్ళెరమునన్ ఖండింపవే వింతగన్?

చ. మచ్చరమూర నిన్ను బలు మాఱవమాన మొనర్చు చైద్యుపై
దెచ్చెర పళ్ళెరం బొకటి చేతను గైకొని నీవు వేయగా
నచ్చట వార జచ్చెనుగదా? గ్రహచారము చాల కున్నచో,
కచ్చను గల్గు మొద్దు భుజగం బయి చంపును గాదె శ్రీహరి.

చ. మిగులఁగ గల్మి యిత్తు వని మిత్రుఁడు రాగ, కుచేల, నాకు నీ
యగఁ గొని తెచ్చితే యడుకు? అంచు భుజించితి వౌర కృష్ణ! ఇ
ప్లిగురుచు దెంగుచుంటి, విపుడేమియొసంగదొ? యన్ను మెప్పుగొ
ల్పగ, తలగుడ్డ యిత్తునని భావనచేసితి వన్నయట్లుగన్, 59

ఆ. వె. పిడికెడటుకు లిచ్చి యనుఁగుల నొత్తించుకొని, కుచేలు డొందె
గొప్పతనము "పాత్ర డబ్బులిచ్చి, పత్తను జినుగంగ
దెంగు టిదె, కదా యనంగజనక? 60

ఆ. వె. అల్ల సురేంద్రఖాండవము నగ్ని దహింపగ గోరి నిన్ను దా
దొల్లి సమాశ్రయింప, నరు తోడను పాయ మొసంగి, ఖాండవం
బెల్లను గాల్పసి వతనిని కీయఁగ లేదె యనుజ్ఞ? అత్త పూ
కల్లుడు ధార పోసె నను నట్లుగ నాయె గదా గదాధరా?

ఉ. పుట్టము లొల్వ బుట్టములు పుట్టగ నీకృపచేత గృష్ణ. కిం
కెట్టులు మానభంగ మిపుడీ మెకు నే నొవరింప జాలుదున్?
పెట్టిన యంతయున్న యదె పెండిలికూతుర, యన్నయట్లు క
స్పట్టె నటంచు కౌరవు డుపాయము శోచక మానె శ్రీహరీ.

ఉ. హెచ్చుగ వద్దు, పాండవుల కేవురి కైదు గ్రామకయూరలెక్కనే
యిచ్చిన జాలు కౌరవ పతీ యని సంధిని నీవొసర్పగా
వచ్చిన ధిఃకరించి చెడె వాడు మొకల్ చెడి మొద్దు చేతికిన్
వచ్చినటుల్ ఘటిల్లెను దివాకరవిక్రమ, యోత్రివిక్రమా.

ఉ. తల్లి సహోదరుండొకడు తత్పుత్రుడొక్కడు, నైన లోకము

జల్లరి బావ గంసు, నరకాసురు, ద్రుంపవె? కృష్ణ, బంధువులం
దెల్లర గూల్పగా నరున కికగీతలు చెప్పుట బ్రమే
తల్లిని దెంగు పట్ల పిన తల్లియు శమ్మసమానయే సుమా.

ఉ. తాతలు తండ్రు లన్నలును, దమ్ములు పుత్రులు కోడివారు జా
మాతి లెకుర్చుటం 'దొలిస మర్తనె గూద' య లన్న రీతిగా
చేతుల విల్లు వూనుటకె? చిత్రము గొల్లని సవ్యసాచికిన్
గీత లుపన్యసించి మది ఖేదముఁ బాపితి పార్థసారథీ.

ఉ. దొంగతనంబునం బసుల తోఁకలకుం బసివాండ్ర జుట్లు లం
టంగనుగట్టి యల్లరి యొనర్చిన నీకు నృపాలకోటిలో
సంగర ముద్భవిల్లు నటు సల్పుట శ్రోత్రమొ? సానిపాపకున్
దెంగులు నేర్పఁగా వలెనె? దీనజనావన, భవ్యజీవనా.

తే. గీ. ఈవు కురుయుద్ధమున జక్రిమెత్తననియు, శాంతవునిమీఁది
కెత్తితివే చక్రిహస్త? 'మాటలకు నాతుల కభేద' మాట,
మాటమంటివేమొ? నిల్పుకొన. నీకైన వశమె.

శా. "భంగిందెల్పెదద్రోణుఁగూల్ప 'పడె నశ్వత్థామ' యంచంతమా
తండం బన్నని ధర్మనూనునకు బోధంజేసి, సత్యంబు మా
ర్చంగా నాతిడు బంక, నీవతనికో, శాస్త్రప్రకారంబుగా
దెంగం, బుట్టును గుక్కపిల్ల" లన లేదె? ధూర్తగోపాలకా. 68

చ. గదగొని భీమసేనుడును గాండివముంగొని క్రీడి నిల్వగా;
కదనమునందు నీ వెపుడు గాచెదు పాండవసేన గర్ణు పొం
దొదవుట జేసి గెల్వగ సుయోధను డూహయొనర్చె నద్దిరా!
ఇదె కద, 'బుడ్డనమ్ముకొని యేటను బడ్డ విధంబు మాధవా.

క. తొలుతటిజన్మమునందుం జెలియలగు సుభద్ర సతిగఁ జేకొంటిగదా
బళిర! మనుమేఁ? నీకుఁ దలతమ్మఁడు, గుద్దబావ, తాండవకృష్ణా

ఆ వె. వనజభవునికైన వర్ణింపరాని నీమహిమయందుమూఢమానసుండ
నెంత పొగడనేర్తునేన్? దోమదెంగఁగ నెంతసాదుకార నెంత? కృష్ణ

ఉ. నాకొలదిమది వనంశంబై కన్పడు నీదుమహిమనంతయు నిలువం
జేకురునె, పిల్లివూకున రోకటిఁందూర్చి నట్టి రూపునఁగృష్ణా? 72

క. అద్యుఁడ, విశ్వేశ్వరుఁడ, వ త్యధికుడవు, నిన్ను గొల్వ బ్ర

హృన్లద్యము రాశినేర్చ. రటులయ్యెనుఁ బూర్వముగానిభక్తితో
ఉద్యమ మే నొనర్చితిని నుల్లము నీకిడ, గొల్లగిల్లనై
వేద్యముపెట్టఁ గల్గు లరవిందదళాక్ష యెటుల్ గ్రహించెదో

క. ఘనుఁడ వగునీకు నేమదిననయుంబును నల్పు సేవయల్పమయినఁ గై
కొనుమా, కొండంతటి దేవునకున్ సిండంతపత్రి పోల్కినిగృష్ణా

చ. కమలదళాక్ష నీపయిని కాంక్ష మదీయమనోబిసప్రసూ
నము నిపుడే సమర్పణ మొనర్పఁగ వచ్చితిఁ, బాపవాంఛిత
భ్రమరసమాకులం బగుటఁబట్టి గ్రహింపఁగ మానెదేమొ? పు
ణ్యమునకుఁ బూకొసంగునెడ, నాతులుగల్గుట కల్గి నట్లుగా

క. ఆత్మనొసఁగు వాఁకె పరమాత్మా! మోక్షమని నీకు నర్పించితినా
యాత్మను, హాత్మపైనా మాత్మలవడాయటన్న చొప్పిదియెకదా!

క. చేతమున దైవభక్తి ప్రభూతం బగువేళ నిన్ను బోలిన దైవం
బితటి నాకులభించుట, ఆఁతులలోఁ దేనెపట్టె నట్లయ్యె హరీ 71

తే.గీ. ఎన్నడో నీపదధ్యాన మేను సలుపుచున్న, ప్రతినిమిషంబును
సన్నఁబోవడాయ రమ్మందు ఇచ్చుట డబ్బుగాని,
ద్రొబ్బుటౌక జాము నరయు, నో తో యజాక్ష 78

క. దానతపోజపలములు, నెమ్మనిపవిత్రత, యువస్థ మినహా కన్యా
దానంబు రీతి వ్యర్థములే, నీపదభక్తిలేనియెడలన్ గృష్ణా 79

మ. జనులీలోకపు దుచ్ఛసౌఖ్యముల నిచ్చంగోరి ఉచ్చాప్రవ
ర్తనులైనన్ మఱవంగ, వాసలకు నంతం బందు రాకుండఁ ద
ప్పను జన్మక్షయమోక్షసౌఖ్యచయముల్ మాట్టోలికింబూకునా
కిన ముప్పావల కమ్మి చిక్కపడు భంగిన్ దేవకీనందనా 80

తే.గీ. నీదు సేవచే నాకు జనించుపుణ్య గణము చెడుఁ, జెడుకోర్కెలఁ
గలిగెడిఁ దురితములచే అవ్వతీయు గంధంబు తాత
బుడ్డకున్ సరి యనియెడి పోల్కిఁ గృష్ణ 81

చ. అనుపమతావకాంఘ్రియుగ శాధికచింతన బాపబుద్ధి న
శ్మనమున బుట్ట దట్లయిన, మామకచిత్తమఘౌఘ మందునే
మునిగెను, గొడ్డువూకునకు మొద్దలు దండుగ యన్న యట్టిరీ
తిని, పురుషోత్తమా, నను మ దంగరుణించి, యఘాళి బాపమే

మ. "ఇది నాయింద్రియవర్గమట్లగుటచే స్వేచ్ఛన్ మెలంగింతు," నం
చు దలంపగను, బాపురే! విహితు డంచున్నీవు నెక్కించుకొ
న్న, దిగంజారుచు గుద్ద దెంగె నను చం దానన్ బడంద్రోసె ను
న్మదలీల న్నమదింద్రియంబులు, ముకుందా, రమ్యకందాన్వగా

— స్వ గ్ధి ణి —

దెంగుచున్నన్, సదా దెంగుటే, మాని వే
యంగ, లింగండు తె య్యంచు లోంగం డికే
భంగిగా నిల్చు నీ పైని నాయాత్మ? నే
"దెంగనా, మాననా దేవకీనందనా?

క. ఏటికి నిను దలవగ నఘ
కోటి దొలతు వనెడిబిగుదు గొంటివయో! మో
మోటుమునకు బోవగ, గడు
పౌ టెఱుగవె? పాప వే మ దఘముల జక్రి? 85

— ర త్నా వ ళి —

మ. భవబంధంబుల యందు జిక్కువడి నే బాపంబులం జేసినన్
భవదీయాశ్రితరక్షణత్వబిరుదే పాడై చనన్నీకు పా
పివిశేషంబుగ నంచు వీడకుమి నన్ పెండ్లాముపై గోపము
ద్భవిలన్ చుల్లగ గోసికొన్నట్లు యశోదా. శ్రీయశోదాత్మజా,

ఆ.వె. "గుడ్డివాని కెపుకు మొడ్డమీదనె లోక
మెటులో", యటులె జ్ఞాన దృష్టిలేని
నాకు బాపమంటె లోక మయ్యాంబికే
యునికి బోలెజూపు నొసగు కృష్ణ. 89

యాదవాన్వయాంబోధిచంద్ర, చంద్రాభనిర్మలయశస్సాంద్రా
నాదు మానసంబున బుట్టిన యజ్ఞానము పోవుట దుర్లభమా
"గూదకు రాసిన యారికతవుడున్ గుంజినన్ వదల" దనుదీటిన్

నీదయాప్రవాహమున నెపుడు నానిచి, యేగతి దోలగించెదవో?

ఉ. చాల నఘాళి నామనము స్వల్ప దొడంగగ, నింద్రియంబునన్
వీలగు నంత దోడుపడి వెంటనె వర్తిలు ఉత్తమంపుటి
ల్లాలెప్పుడైన నూరువెడ లంగనె, యూరిని గల్గుచుల్ల ల
జ్జాలకు సారికావడుల భంగిని వచ్చును గాదె యచ్యుతా.

ఆ. వె. ఒడలు సోమరితన మొందింప మదిపావ
చింతగోలుప, నీదు సేవ మరతు
కుక్క గూడ పట్టుకొని లాగ, అత్తయు
సిగను బట్టిలాగు పగిది కృష్ణ. 91

ఉ. అంబుజనాభు నందు మన మా, వినయంబునుబూను, మన్న స
త్యంబుగ ధూర్త లక్షణమ దంచును బూనదు డెంద, మేమిక
ర్మంబొకో సాడుతాగ్రిగర సమాదిగ యన్నసహించదమ్మయాం
బం బొవరించు న న్నటు కృపన్ వినయం బొనగూర్పు శ్రీహరీ.

శా. ఊహాతీతము నీమహాత్త్వమది యత్యుత్కృష్టమే యైనను౯
సాహంకారులు దేవతాధముల మాహాత్మ్యంబె వర్ణింతు రెం
తే హాస్యంబున! మాచకమ్మ చనుదోయిం గాంచి సన్యాసిగా
డాహా! చంకలు గుద్దుకొన్న గతి సత్యాచిత్తసత్యప్రియా. 92

తే. గీ నీకు నన్యదైవతముల కే కరసిని
పోల్కి గలుగంగ నేర్చునే? బూతుపిల్లి
గడ్డకు౯ మరి గాడిద మొడ్డకు నెట్లు
సామ్యమగు వార్ధిశయన యో జలజనయన. 93

ఉ ఇచ్చనుగోరు వాంఛితములెల్లను దైవతధేనువట్లుగా
నిచ్చలునిచ్చునిన్ విడిచి, నీచులు పైఁబడి బాధపెట్టఁగాఁ
జొచ్చెడి క్షుద్రదేవతల జూచి భజించెద రో ముకుంద, పా
లిచ్చెడి యావు నమ్మి పయికెక్కుచు దెంగెడియెద్దు గొన్నటుల్

ఆ. వె. ఆతనుజనక పాపతతిఁ బాపుకొన నీదు
సేవలేదె, క్షుద్రదేవసేవఁ

గాసిలంగ నేల? కత్తిలేదే యీశ
కొఱకు పూజకాల్పుఁ గొనఁగ నేల?

తే.గీ. దేవదేవ, చిన్నాలును లేవు, సాతి
కలుములేవు! సిండను నీళ్ళకారె నన్న
భంగిక్షుద్రదైవముల గొల్వంగ ముక్తి
యీదు సిరి యీదు మదిక్షోభయే ఫలంబు 96

ఉ. ఏ కడనేని రౌద్రగుణమే వహియించిన క్షుద్రదేవతా
నీకములన్ భజించినను నిశ్చయముగాఁ దమరౌద్రభావమే
కాక మ జేమి చూపుదురు? కంసవిమర్ధన, యోజనార్ధనా
పూజనుబూజసేయుటకుఁ బోయిన నిత్తువె చూపు నత్తఱిన్

చ. అసదృశత్కృపన్ శ్రితజనాళిని బ్రోచెడి నీకుసల్ప పూ
జ సలుపఁ, దృప్తిగాంతు, వుపచారశతంబుల క్షుద్రదేవతల్
పిసరును నంతసంపడరు, పెట్టనిపోయని యస్మృగండె పి
త్తసిరుగ చెంగుచుందును గదా! మురళీధర. రామసోదరా

క. నినునమ్మితిగావున, నా
మనమున సుగుణములకొఱకు, మాటికి వెదుకం
జన దో కౌస్తుభధర, యా
"స్తనిశల్యపరీక్ష" కాఁగఁ జాలదుటసుమ్మీ. 99

ఉ. నా మన సెట్టి దుర్గుణగణంబులతోడను నిండియున్న, న
న్నోముదు లక్ష్మి నీవుఁ, దనయుం దలిదండ్రులువోలె నెంతయుఁ
బ్రేతు, స నా ర తంబుమిముపీడకయుండెదఁ "కుక్క కెంక" నాన్
స్వామి, నృ సిం హ పుణ్యపురుషా, దయాపయోనిధీ.

సరసోక్తియుక్త

శ్రీకృష్ణశతకము

సంపూర్ణము

ర సి కా భి లా ష ము

★

గ్రంథకర్త:
కవిసార్వభౌమ
నాథుం

పీఠిక

పూర్వకవీంద్రులచే రచింపఁబడిన గ్రంథము లింక నెన్ని యెన్ని యెక్కడ నెక్కడ నడఁగియున్నవో యెవరి కెఱుక! ఈవైశాఖమాసమున మాబంధువులలో నొకరి యింటనైన వివాహమునకు సింహాచలపుఁ దడివారమునకుఁ బోయి యుండి యక్కడనొక శ్రీవైష్ణవ గృహస్థునింట బ్రాఁతతాటియాకుల పొత్తములను దిరుగవేయుచుండ నాకు "రసికాభిలాషము" అను నీచిన్నిపొత్తము లభించినది. కవియెవరో తెలియదు. "వీధినాటకము" కూడ దీనితోఁ గలసి యున్నందున శ్రీనాథుఁడాయని యనుమానించి, కవితా శైలియుఁ గల్పనాప్రౌఢిమయు శృంగారరసవిస్తరతయు నాయనుమానమును బలపఱుపఁగాఁ జివరనుజూచి, గద్యము లేకపోయినను దుదిపద్యము చక్రబంధమగుటఁ బోల్చి, యందు "శృంగార శ్రీనాథ" యను పేరేర్పడుటచే శ్రీనాథుని గ్రంథమేయని సిద్ధాంతము చేసితిని, గ్రంథమంతయు సావకాశముగాఁ జదివిన వెనుక 38, 89, పద్యములవలన మిగిలిన కొంచెము సంశయమును నిర్మ్మూలమైనది. శృంగారమన్న విషప్రాయముగాఁ జూడవలయునని చెప్పు నిప్పటియాంధ్రులకు శృంగారభూయిష్ఠమగు నీపుస్తకము రుచింపమి విదితమే. కావున దీనిని బ్రచురింపఁగూడదని మొదట నిశ్చయించినను, శ్రీనాథకవి యంతటివాని గ్రంథముల లోకమున వెల్లడిచేయుటకుఁ జేయకపోవుటకు నొకరియుత్తము కాదని తలఁచి తుదకుఁ బ్రచురింప నిశ్చయించి విశాఖపట్టణమునందలి శ్రీశారదాముకుట ముద్రాక్షరశాలాధికారులగు మ. రా. రా. చిన్నకోట అప్పలనరసింహ శాస్త్రిగారికి జూప వారు దానిని దామే ప్రచురింపఁ గోరి తీసికొనిరి. దీనిని నవీన కవియే యొకఁడు రచించి ప్రచురించినచో విమర్శకు లెట్లు దూషించియుందురో దేవునికే తెలియును!

శ్రీనాథుని వీధినాటకము లోకమునఁ బ్రచురమయ్యు నీరసికాభిలాషము కానందులకుఁ గారణము లేకపోలేదు. ఇందుఁ గవి యుద్దేశించిన నాయిక గొప్పరాజులయింటిదనుట నిశ్చయము. 8 వ పద్యమునందలి "యందని మ్రానిపండు" వను మాటయు, 49వ పద్యమునందలి 'భోగినీముదిత' వనుమాటయు దానికి నిదర్శనములు. శ్రీనాథునికి కోరిక తీరినట్లు కాని తీఱు ననునాసయున్నట్లు కాని యెక్కడను గనఁబడదు. ఈమె యెవతెయో! యెక్కడిదో? కన్య కాదని 21 వ పదమునదలి "పరకాంత నిన్ను" వనుమాటయు, జారచింత గలదని 19 వపద్యమునందలి "భుజంగుల పాలౌ, వనుమాటయు దెల్పుచున్నవి. రసికుఁడగు శ్రీనాథుని యభిలాషమేమయ్యెనో?

"కవిసార్వభౌము"డని సార్థకబిరుదము గాంచిన శ్రీనాథుని కవిత్వముం గూర్చి నేనిక్కడ వేఱుగాఁ జర్చింపవలసిన యవసరము లేదు. అయినఁ గవి దీని నెట్టి వయసున వ్రాసినాఁడో యాలోచింపవలసియున్నది. ఈతడు యౌవన దశను స్త్రీలోలుఁడై విచ్చలవిడి దిరిగెనని చెప్పుదురు. ఆకాలముననే వీధినాటకమునందలి పద్యములఁ జెప్పెననియు వాడుక, రసికాభిలాషము కూడ నప్పటిదే యయినచో నది నూనూఁగు మీసాల నూత్నయౌవనమున"నే విరచింపఁబడియుండును అయిన నొక్క బాధకమున్నది. 89వ పద్యమునఁ "కవిసార్వభౌమని" పదము వాడఁబడి యున్నది. ఈబిరుదము శృంగారనైషధము వ్రాసిన వెనకనే యాతనికి రాయలయొద్దఁ బొదుకొల్ప బడినట్లువిందుము. ఈపద్యము తరువాతఁ గలుపఁబడినదేమో!

రసికాభిలాషమున శ్రీనాథుడు తెచ్చిన కల్పనలను గొన్నిటిని బూర్వకవు లలోఁ గొంద ఱిటీవల నుపయోగించిరి, అందుచేత వారిలోఁ గొందఱియొద్దనైన నీగ్రంథ ముండెనని తోఁచుచున్నది. ఎందఱు శ్రీనాథుని కల్పనల దొంగిలించిరో, యెందఱికిఁ గ్రొత్తగా నాతని యూహాలే తట్టినవో చదువరులే నిర్ణయించుటకు వానినిక్కడఁ జూపించుచున్నాను.

i కూచిమంచి తిమ్మకవిని నడివీథిలోఁ గౌగలించిన వృద్ధవేశ్య

"చ. చతురులలోన నెంతయును, జాణ వటంచును నేను కౌగలిం
చితి, నిటుమాఱుమో మిడఁగఁ జెల్లునె యోరసికావతంస!"

యన్నప్పుడు "అ
ద్భుత మగునట్టి బంగరపు, బొంగరపుంగవఁ బోలు నీకుచ
ద్వితయము ట్రొమ్ముసాటి యల, కిఁపున దూసెనటంచుఁ జూచితిన్"

అన్న ప్రతి వచనముయొక్క సమయస్ఫూర్తి నెంతయుఁ గదా! ఇందలి 29 వ పద్యముఁ జూడుడు.

ii తాను ప్రక్కనుజేరగా మొగముఁ ద్రిప్పి పన్నుండిన వేశ్యగూర్చి కాములింగఁడన్న

"మ. కరబింబాధరముం బయోధరములు, న్వక్త్రాళికంబు ల్మనో
హరలోలాక్షులు చూప కవ్వలి మొగం, బైనంత నే మాయె? నీ
గురుభాస్వజ్జఘనంబుఁ గ్రొమ్ముడియు మాకుం జాలవే? ఒంగక
ద్దరి మే లిద్దరిఁ గీడు నుంగలదె?, యుద్యద్రాజబింబాననా!"

అను పద్యమునందలి భావము దీనిలోని 40 వ పద్యములోనిదే, ఇందు "సౌందర్యంగంగాఝురి, యని చెప్పి యంతుల కనుగుణ్యముగా భావమంతయు నడుపుట విశేషము.

iii "సీ. బింబోష్ఠియని నీవు, పెనఁగ రాదు కుశంబ!
సాంకవగంధి యాపంకజాక్షి"

యను రసికజనమనోభిరామమునందలి పద్యము చాటుకవి కిందలి 8 వ పద్యమునుబోలును.

iv రంభాద్యప్సరస కాంతల నామములు తారాశశాంకాది ప్రబంధములః శ్లేషింపఁ బడుటకుఁ బూర్వమే యిందలి 46 వ పద్యమున నట్లుపయోగింపఁ బడినవి.

v మనుచరిత్రలోని "మీఁటినయంత నిచ్చు చనుమట్టు" లను మాటయు విజయవిలాసములోని "మీఁటిన నిచ్చు చనుదోయి" యనుమాటయు క్రొత్తది కాదని యిందలి 6వ, పద్యము తెలుపును.

vi. అలాగున నే "జగతి నెంతటి యుపకారి శంబరారి' యన్న విజయ విలాస పద్యభాగము దీనిలోని 11వ పద్యముననున్న "యుపకారియగుంగద శంబరారి!' యను దానిని జూచి వ్రాయఁబడినదా యనిపించును.

నాకు లభించిన ప్రతి మిగులఁ బ్రాఁతదైనందునఁ గొన్నియెడలఁ జినిఁగి పోయినది అట్టిచోటులఁ బోయిన మాటలను నేనే పూరించితిని. అట్లుకలుపఁ బడిన భాగము లేవో శ్రీనాథవిరచితభాగము లేవో తెలుఁగువారు దెలిసికొనుట సులభముగాన వానిని వేఱువేఱుగా జూపలేదు.

దీని ప్రతి మఱియెవ్వరియొద్దనైన నున్నచో నాకు బంపినయెడల రెండవ కూర్పునందైన నిందలి లోపముల సవరింతును.

విశాఖపట్టణము. సెట్టి లక్ష్మీనరసింహము. బి. ఎ.
1. ఆగష్టు 1905 రుక్మిణీకల్యాణ నాటకగ్రంథకర్త.
మిస్సెస్సవియన్ కాలేజిలో నుపాధ్యాయుడు.

కృతివిమర్శనము

రసికాభిలాషము—ఇది యొక్కటే యాశ్వాసముగల చిన్న ప్రబంధము. ఈపుస్తకము విశాఖపట్టణనివాసులు రుక్మిణీకల్యాణ నాటకగ్రంథకర్తలు పట్టపరీక్ష యందు కృతార్థులు నగు మ.రా.శ్రీ. సెట్టి లక్ష్మీనరసింహముగారి పీఠికతో చిన్నకోటఅప్పలనరసయ్య శ్రేష్ఠిగారి శారదాముకుట ముద్రాక్షరశాలలో ముద్రితమయి ప్రకటింపబడియె. ఆసెట్టి లక్ష్మీనరసింహముగారు కడచిన వేసంగి సెలవులలో బంధువులయింట వివాహము నిమిత్తము సింహాచలపుటడివారమునకు బోయి యుండగా నక్కడ నొక శ్రీవైష్ణవుని గృహములో నీపుస్తకము వారికి లభించినదట. ఈగ్రంథము శ్రీనాథుని వీధినాటకముతో గలసి యొక్క తాటియాకుల పుస్తకముమీద వ్రాయబడి యుండుటచేతను గ్రంథాంతమున చక్రబంధ పద్యమునందు శృంగార శ్రీనాథ యను నామము గనంబడుటచేతను కవిత్వముకల్పనలు రసవంతముగ నుండుటచేతను గద్యములేకపోయినను శృంగార నైషధము, కాశీఖండము, భీమఖండము, హరవిలాసము రచియించిన మహాకవి శ్రీనాథుడే దీనిని రచియించెనని యాలక్ష్మీనరసింహము గారు పీఠికలో సిద్ధాంతముచేసిరి. కాని యా సిద్ధాంతము మాకంత యుక్తియుక్తముగ గనబడలేదు.

మే మెన్నిసారులు వారిపీఠికను మూలగ్రథమును శ్రద్ధతోఁ జదివినను శ్రీనాథుఁ డీగ్రంథమును రచియించియుండఁ డనియు విషయాసక్తుడయి పడుచు తనవు గర్వముచేత నొడలెరుగక తిరుగు ధూర్తవిటు డెవండో తనదుష్పాండిత్యము మెరయ నీపద్యముల వ్రాసియుండవచ్చుననియు మాకుం దోచుచున్నది. ఇట్లు మాకుందోచుటకు గల కారణముల గొన్నింటి నీక్రింద నుదాహరించుచున్నారము. గ్రంథాంతము నందు గద్యముగాని గ్రంథారంభమునందు కవి వంశాదులు కాని లేవుగదా? అందుచేత మన మూహలుచేసి కవిపేరు కనుగొనవలయు ననుట స్పష్టము- చివర చక్రబంధములో నేర్పడు శృంగార శ్రీనాథ పదముల చేత శ్రీనాథుడే గ్రంథకర్తయని మన మూహింపదగదా? అట్లూహింప వీలులేదు- శ్రీనాథునకు శృంగార శ్రీనాథుడని యెక్కడను ప్రసిద్ధిలేదు- శృంగారమువారు శృంగారకవివారు తెనుగు దేశమందు వైష్ణవులలోను నద్వైతులలోను ననేకులున్నారు- వారిలో నెవరయిన శ్రీనాథనామము గలవాడొక డుండవచ్చును- అతడే తనదురభిలాష బహ్యరూపకముగా బయటికి వెల్లడించి

యుండవచ్చును. అంతియేకాని కమలనాభామాత్యపౌత్రుడు. మారయామాత్య పుత్రుడు నగు మహాకవి శ్రీనాథుండీగ్రంథకర్త కాఁడు, అదిగాక శ్రీనాథుని గ్రంథము లన్నిటినుండి తన లక్షణగ్రంథమునకు లక్ష్యపద్యములను దీసికొనిన యప్పకవిగాని కూచిమంచి తిమ్మనామాత్యుఁడుగాని యుడిదము సూరకవిగాని మఱి యితరలాక్షణికు లెవ్వరు గాని యీగ్రంథము పేరయినఁ దల పెట్టకుండుటకుఁ గారణమేమి? ప్రాచీన మహాకవుల కెవ్వరికిం దెలియని యీగ్రంథము నేఁడుక్రొత్తగా శ్రీనాథునిదని యొకరు చెప్పినంతమాత్రమున జను లొప్పుకొన వచ్చునా?

ఆ కారణముల నటుండనిచ్చి యిందు ప్రస్తావింపఁబడిన యంశమును విచారింతము, ఒక రసికుడు వివాహితయయి భర్తతోఁ గాపురము చేయుచున్న యొక కులకాంతను మోహించి నఖశిఖపర్యంతము నామె సకలావయవముల వర్ణించి యామెతో గూడినట్లు స్వప్నములఁ గాంచి యాస్వప్నములఁ దలంచుకొనుచు విరహతాపము నొందుచు నామె చక్కఁదనముదలంచి యూటలూరుచుండుటయే యిందలి కథాంశము. పరకాంత, కన్యయైనఁగాదు, వేరొకనిభార్యయగు దానిని వలచి, వలచినందులకు సిగ్గుపడక పైపెచ్చు బూతుపద్యముల వ్రాసి శ్రీనాథుఁడు విరహతాపము పొందెనని చెప్పుట పరమభాగవతోత్తముఁడు నైష్ఠికుఁడు నగు శ్రీనాథునికీర్తి పాడుచేయుట, శ్రీనాథునకే గాదు, ఈపద్యములు తనవని యెవఁడు చెప్పుకొనునో వాని కప్రతిష్ఠయే గాని ప్రతిష్ఠ కాదు, అందుచేతనే కవి గ్రంథమునందు మొదటనైన జివరనైన తనపేరు విస్పష్టముగ వేసికొనుటకు సిగ్గుపడియెను. మఱియుఁ జక్రబంధమునందున్న శృంగార శ్రీనాథపదములు కేవల మొకపురుష నామమును దెలియఁజేయవు శృంగార శ్రీయనగా శృంగార లక్ష్మి. దానికి నాథుఁడు శృంగార శ్రీనాథుఁడు గ్రంథము దుర్నీతిబోధకమగుటచేతనో మఱియెందుచేతనో కవి గద్య వేసికొనుట మానినప్పుడు తనపేరు వేఱువిధముగాఁ దెలియఁ జేసికొనుట కిష్టపడునా? ఇష్టపడకపోవుటచేతనే తానొక శృంగారనాయకుఁడ నను మానము మాత్రము సూచించెను. అందుచేత నది యొక మనుష్యుని పేరుగా గ్రహించుటకు వీలులేదు. శ్రీనాథునకుఁ గవిసార్వభౌమ బిరుద మున్నదనియు నాపదమిందుఁ బ్రయోగింపఁబడుటచే నతఁడే దీనిని రచియించెననియుఁ బీఠికలో వ్రాయబడినది. కవిసార్వభౌమ బిరుదమనేకులకుఁగలదు. కూచిమంచి తిమ్మనామాత్యునకు లేదా? ప్రతికవియు నాలుగుపద్యము లల్లినతోడనే తాను కవీశ్వరుఁడ ననియుఁ గవిసార్వభౌముఁడననియు బుస్తకములలో బ్రయోగించుకొనుచుండును. కావున కర్తృత్వము శ్రీనాథున కారోపించుట కదియొక కారణముగాదు.

ఇందుపద్యముల శైలియుఁ గవిత్వచాతుర్యము నించుక శోధించిచూతము, కల్పన లెక్కుడనోగాని తరచుగాఁ బ్రౌఢముగాలేవు శైలియు శ్రీనాథుని శైలితో

నెంతమాత్రముం బోలదు. శ్రీనాథుని కడుగుతనపు పోకడ లిందెక్కడను గానరావు, అదియునుంగాక యీగ్రంథ మాధునికుఁ డెవ్వఁడో రచియించెనని స్పష్టముగ చెప్పుటకు తగిన యుదాహరణములు కొన్ని కానఁబడుచున్నవి. పదునేనవ పద్యమునందు "తయారుగానె తను" అను పదమున్నది. తయారన్నది తురక మాట గాని తెలుఁగుమాట కాదు. ప్రాచీనకవు లెవ్వరును ముఖ్యముగ శ్రీనాథుఁడు నిట్టి పదముం బ్రయోగించినట్లులేదు. ఇట్లే నలుబదిమూడవ పద్యమున 'ఖయిదు బాహుపాశములఁ గట్టవే,' అని యున్నది. ఇదియును శ్రీనాథాది ప్రాచీనులు ప్రయోగింపని హిందూస్తానీ పదమే. పంతొమ్మిదవ పద్యమునందు 'నాకుంగూడ నాభాగ్యమెట్టుల నేనాఁటికి గల్గునో' యని యున్నది. 'నాకుంగూడ,' ఇట్టి ప్రయోగము లాధునికుల గ్రంథములలోనే గాని ప్రాచీనుల గ్రంథమునందుఁ గానఁబడవు. ఇందు 'గూడ' యను పదము సముచ్చయార్థమగును, వర్ణకమునకు బదులుగ నాధునికులు ప్రయోగించుచున్నారు. ముప్పదినాలుగవ పద్యములో లజ్జిలినాఁటు యని యున్నది, లజ్జిలినాఁడ నని యుండవలయును గాని నాను యని యుండుట యసాధువు. ఇట్లు శ్రీనాథుఁడు ప్రయోగింపఁడు. ఈపుస్తకము నందలి మేఁబది పద్యములలో నిట్టివింకం గొన్ని యున్నవి. గ్రంథవిస్తరణభీతిచేత నిచట నుదాహరింపక యుంటిమి, పూర్వోదాహృతము లయిన ప్రయోగములం బట్టి చూడ నీగ్రంథ మెవఁడో నవీనుఁడు రచించి యుండవచ్చునుగాని శ్రీనాథాదులగు ప్రాచీను లెవ్వరును రచించియుండరనిసయితము తోఁచుచున్నది. సెట్టి లక్ష్మీనరసింహముగారు వ్రాసినపీఠికలో శృంగార మన్న విషప్రాయముగఁ జూడవలయునని చెప్పు నిప్పటి యాంధ్రులకు శృంగార భూయిష్ఠమగు నీపుస్తకము రుచింపమి విదితమే యని యొక చోటను, దీనిని నవీనకవియే యొకఁడు రచియించి ప్రచురించినచో విమర్శకు లెల్ల దూషించియుందురో దేవునికే తెలియునని వేరొకచోటను వ్రాసిరి. ఈనాటి యాంధ్రులలో నెవ్వరు శృంగారమన్న విషప్రాయముగ జూచుటలేదు- శృంగారము పేరుపెట్టి యిచ్చవచ్చినపచ్చిబూతులు వ్రాసినవారి కబ్బముల నీనాటి వారు విషప్రాయములుగ జూచుచున్న మాట నిశ్చయమే. శృంగారరసమునకు నాగరికులు జదువ సిగ్గుపడు మృదువు దప్పిన వాక్యమునకు భేదము తెలిసికొనలేక యీలక్ష్మీనరసింహముగారిట్టి వెఱ్ఱివ్రాతలు వ్రాసినందుకు మేము తద్దయు విచారించుచున్నారము- కాళిదాసాదులగు సంస్కృతకవులు కవిత్రయము నాచ పింగళి సూరన్న మొదలగు తెలుఁగుకవులు శృంగారరసము వర్ణింపలేదా? ఆశృంగార రసము నీనాటి యాంధ్రులాదరించుటలేదా? పురుషార్థయుతం బదియని తలఁచుకొనవలసిన బండబూతులుగల కవ్యము గాని రసము శృంగారరసము గానేరదు- ఇట్టిగ్రంథముల నాదరించుట నాంధ్రభూమిలో విమర్శకులం బొమట, ప్రాచీనులు రచియించి

నంతమాత్రమున నిది వంద్యముగాదు. నవీనులు రచించినచో నింద్యముగాదు. బూతు లెవ్వరు నాగరికదూష్యములే యగును. సెట్టి లక్ష్మీనరసింహముగారు తాము పీఠికలో వ్రాసిన యుత్తరప్రతిహతము లనుకొని శ్రీనాథుండే యీ గ్రంథకర్తయని సిద్ధాంతముచేసి తెనాలిరామకృష్ణుడు, చేమకూర వెంకటకవి. కూచిమంచి తిమ్మకవి, ఆంధ్రకవితాపితామహుండు మొదలగుమహాకవులందరు నేబదిపద్యములకంటె నెక్కువలేని యీబూతుల ప్రబంధములోనుండి కొన్నికల్పనల దొంగిలించినారని వ్రాయుట సాహసించిరి. ఈగ్రంథము మూలపడక దొరికినకి ప్రకటించిన సాహసమే తాము యీసాహసములు గూడ నేమనవలయునో తెలియకున్నయది. ఆమహాకవు లీగ్రంథ నుండి దొంగిలించినారనుటకంటె నవీనుండెవ్వడో యీగ్రంథము రచించి మంచి కల్పనలు లోపము నీగ్రంథచౌర్యమునుజేసి యుండునన్న బాగుండును. గ్రంథము ప్రాతదగుటచేఁగొన్నితావులయందు శిథిలము కాగా సెట్టి లక్ష్మీనరసింహము గారక్కడక్కడ నాయాభాగములు తాము పూరించితిమనియు శైలులంబట్టి భేదములు తెలియును గనుక నట్టిభాగములకు గుర్తులు వ్రాయలేదని పీఠికలో తెల్పియుండిరి. మాబుద్ధికిఁ జూడ గ్రంథమంతయంతట నొక్క శైలియే కనబడుచున్నదిగాని వేర్వేరు శైలులు కానఁబడుట లేదు. కవిత్వశైలిం దెలుపుట కిం దుదాహరింపవలసిన మృదువయిన పద్యములు లేకుండుటచే మానితిమి.

★

ప్రతివిమర్శనము

రసికాభిరామము— శ్రీమనోరమాపత్రిక 1907 సం॥రం ఆగస్టునెల సంచికలో ప్రబంధమునుగూర్చి వ్రాయఁబడినవిమర్శనమందు శృంగారనైషధాదుల రచియించిన మహాకవి శ్రీనాథుఁడు రసికాభిరామము రచియింపలేదని వాదింపఁబడినది. అందులకుఁబడిన హేతువు లెంతయుక్తియుక్తములో యీ క్రిందుగ విమర్శింపఁబడుచున్నవి.

i చివర చక్రబంధములో శృంగారశ్రీనాథనామ మేర్పడుచున్నను మారనామాత్య పుత్రుఁడగు శ్రీనాథునికి శృంగారనాముఁ డను ప్రసిద్ధి లేదు గనుక నితఁడు వేరు కవి యట! చక్రబంధములో నాగక్షరముల నామమే యిముడ్చ వలయునుగాని యంతకంటె నెక్కువగాఁ గాని తక్కువగాఁ గాని వలను పడదనుట బంధకవిత్వము చేయు వారికందరకుఁ దెలిసినవిషయమే కావున శ్రీనాథపదమునకు ముందు మూడక్షరములు చేర్పఁబడవలయును. నైషధమునకు శృంగారనైషధమని పేరు పెట్టియుండుటచే శ్రీనాథునికి శృంగారపదముపైఁగల నభిమానమైనదని స్పష్టము గదా! అదిగాక తాను వ్రాయుచున్నది శృంగారభూయిష్ఠము తానొకప్రసిద్ధుఁడగు శృంగారనాయకుఁడు. అందుచేత "శృంగారశ్రీనాథ" మని వాడియుండఁగూడదా? తక్కిన కారణముల వలన శృంగారనైషధగ్రంథకర్తయే రసికాభిరామగ్రంథకర్త యని తేలుచున్నమొదల శృంగారశబ్దమున్నదన్న హేతువుచేతనే యనుమానించుట కూడునా? శృంగారశ్రీనాథపదమునకు శృంగారశ్రీనాథుఁడు. శృంగారనాయకుఁ డని యర్థము స్ఫురించుచున్నదని విమర్శనమందు సెలవీఁబడినది. అట్లుతననామమును శ్లేషించుటయే శ్రీనాథుని యభిప్రాయమేమో అట్లయి యుండుననియే శ్రీనాథప్రణీతము మాత్రమే యని కాక ముఖపత్రము మీఁద శృంగారశ్రీనాథప్రణీత మని యచ్చొత్తింపబడినది. అదివిమర్శకులు తిలకించిరా? కారణమేమని యూహించిరి లేక తెనుఁగుదేశములోని శృంగారమువారు శృంగారకవివారు మొదలగునింటిపేరులవారిని వైష్ణవుల యందు నద్వైతులయందు వెదకుచుఁ గూరుచుండినందున వీరికి ముఖపత్రమును జూచుటకు నావకాశము లేకపోయెనా? ప్రౌఢకవి మల్లన్న యన్న పేరు విన్నయెడల వీరు ప్రౌఢమువారుప్రౌఢకవి వారు వైష్ణవులయందు ద్వైతులయందుఁ దెలుఁగు దేశమునందుఁ గానవచ్చుచున్నారని వ్రాయుదురేమో!

ii కవిసార్వభౌమ బిరుదము రసికాభిరామమున బ్రయోగింపబడినను

సహితము ప్రయోగింపఁబడినవి. ఈరెండును గలసి యాలోచించినచో నీగ్రంథము శ్రీనాథునిదన్న యూహాపరిత బలముగాదా! ఆసంగతిగూర్చి విమర్శకు లేల నన్న నన్నగా నూరకుండిరి! తమవాదమునకు విరుద్ధముగా నుండునానిని విడుచుటయూ విమర్శకలక్షణము! కవిసార్వభౌమబిరుదము ననేకులకుఁ గలదట! శ్రీనాథునికిని గూడ మంచి తిమ్మన్నకవికిని గాక యితరుల కెవ్వరి కున్నదో విమర్శకులు సెలవిచ్చిన వినఁదము. కవిసార్వభౌమబిరుదమును శ్రీనాథనామమును గలిసి ప్రయోగింపఁబడుటచే మనముకూడ మంచి తిమ్మనను విడిచి శ్రీనాథునినే తీసికొనవలసి వచ్చునుగదా? ప్రతికవియు నాలుగుపద్యములల్లినతోడనే తాను కవిసార్వభౌముఁడనని పుస్తకములలోఁ బ్రయోగించుకొనుచుండునటు? ఈవిమర్శకులు నాలుగుపద్యములు అల్లియుండిరేమో? కవిసార్వభౌములమని పుస్తకములలోఁ బ్రయోగించుకొనిరా! పోనిండు. విమర్శక సార్వభౌములమని యైనఁ జెప్పికొందురా? వారు గాక పోయిన, నట్లు ప్రయోగించుకొనిన వారిపేరులు కొన్ని సెలవిచ్చెదరా! వాగనుశాసన ప్రబంధ పరమేశ్వరాంధ్ర కవితాపితామహాది బిరుదములుగూడ నాలాగునే యితరుల నుపయోగింపఁబడెనా! మరియొకటి. గ్రంథము దున్నతిబోధకమగుటచేతనో మరియెందుచేతనో కవి గద్య వేసికొనుటమానినందున మరి యేవిధముగాఁ గూడ నాకర్తృత్వమును దెలియఁజేయుట కిష్టపడి యుండఁడని వీరి నిర్ధారణ చేయుచున్నారు. కవి గద్య వేసికొనుట మానెనని యెవ్వరికిఁ దెలియును? ఇప్పుడు లభించిన ప్రతిని వ్రాసికొనినవాఁడు గద్య విడిచిపెట్టి యుండవచ్చును. గద్యవేసికొనలేదు పో, రసికాభిరామము గద్యవ్రాయవలసినంత పెద్దగ్రంథము? వీధినాటకమునకుఁ గవియేగద్య వేసికొనెను! మన్మథబోధకమని మానెనన్నచో, గూచిమంచి జగ్గకవి తన చంద్రరేఖా విలాపము మన్మథబోధకమనియే కాఁబోలు దానియందుఁ గద్య వేసికొనెను.

iii శ్రీనాథుని గ్రంథము లన్నిటినుండి తమలక్షణగ్రంథములకు లక్ష్యపద్యములఁ గైకొనిన యప్పకవి మొదలగు లాక్షణికులు రసికాభిరామము పేరునైనఁ దలపెట్టకుండుటకుఁ గారణమేమని విమర్శకులు ప్రశ్నచేయుచున్నారు. నేఁటి లాక్షణికులు మూలమును శ్రద్ధతో నెన్నియో మారులు చదివిరట! అట్లనా. గ్రుడ్డిసారము డెబ్బదిపదునొకండు మారులు చదివినను దెలివిపోని విద్యార్థికిది యెట్లు పనికివచ్చును" శ్రీనాథుని వీధినాటకము లోకమునఁ బ్రచురమయ్యు రసికాభిరామము కానందములకు గారణము లేకపోలేదు. ఇందుగవియుద్దేసించిన నాయికి గొప్పరాజుల యింటిదనుట నిశ్చయ" మని పీఠికలో స్పష్టముగాఁ దెలుపబడి యుండఁగా. వీరి కుశంకకింక నవకాశమేది? అదియేల విరుచూడరైరి! చూచినచో నేల ఖండింపరైరి! వ్రాసినది తిన్నగాఁ జూచి యర్థము చేసికొనగలశక్తి వచ్చినవెనుకనే విమర్శనముల నారంభము మంచిదేమో. పోనిండు కారణము చెప్పబడలేదే యను కొందము

అయినను దనులక్షణ గ్రంథముల చెప్పకవ్యాదులు పద్యము నుదాహరింప మానినంతనే పూర్వగ్రంథముల గూర్చియును మానము పడుటకూడునా! మనుద్రాజ చరిత్ర, పండితారాధ్యచరిత్ర, శాలివాహన సప్తశతి, పల్నాటివీర చరిత్ర, యను గ్రంథములనుండి మాత్రము నానుదాహరణముల గైకొని గ్రంథసూత్రము చేసెనని శ్రీనాథునివి కావనుచున్నామా? భోజరాజీయము, విజ్ఞానేశ్వరీయము, మార్కండేయపురాణము, ప్రబోధచంద్రోదయము, నవనాథచరిత్రము, భానుమతీపరిణయము మొదలగు నెన్ని గ్రంథముల నుండి యప్పకవి మొదలగువారి పద్యము లుదాహరించుట మానలేదు? లాక్షణికులు తమకవసరమైన లక్ష్యముల బూర్వప్రబంధము లన్నింటినుండియు దీసికొనవలయునా?

శైలి శ్రీనాథుని శైలితో నెంతమాత్రమును బోలదట! శ్రీనాథుని దేశైలిని బోలదు? వీధినాటకమందలి శైలితోడనా? శృంగారనైషధమందలి శైలితోడనా, హరవిలాసమునందలి శైలితోడనా? ఒక్కకవియే వేరువేరు ప్రాయములప్పుడు వ్రాసినయెడల కవిత్వమునకు వేరువేరు శైలులు వచ్చును. కవిబ్రహ్మయను పేరుతనకు వచ్చుటకు దగినట్టుగా భారతభాగము నాంధ్రీకరించిన తిక్కయజ్వ సోమయాజి కాకపూర్వము రచించిన నిర్వచనోత్తర రామాయణమును జూచిన, నది యాతనిదా యనుపించదు. కవిరాజమనోరంజనము పిల్లలపసుచరిత్రకుని చేసి వయసంత ప్రౌఢముగా రచియించిన కనుపర్తి సుబ్బన్న చిన్నతనమునందు వ్రాసిన యనిరుద్ధచరిత్రమును జూచిన, నదియాతనిదాయనుపించుచున్నను, చామకూర మంచి పాకమునఁబడినదని మెప్పుడు గాంచునట్లు విజయవిలాసమును విరచించిన వెంకటకవి యంతకు బూర్వముచేసిన సారంగధరచరిత్ర చూచిన, నది యాతనిదాయనుపించదు. ఈసంగతులను మనస్సునందుంచుకొని యుండినచో విమర్శకులు శైలిపోలదని వ్రాసియుండరు. రసికాభిరామము శృంగారనైషధాదులవలె సంస్కృతభూయిష్టము కాదు గాని కొంతవరకు వీధినాటకకవిత్వమును బోలుచున్నదనవచ్చును, వీధినాటకము వ్రాసినవయస్సునకును భిన్నమైన ప్రాయమున వ్రాయబడి యుండినచో వీధినాటకశైలికంటెఁ గూడ దీనిశైలి భిన్నమైయుండవచ్చును. శ్రీనాథుని గడుసుదనపుఁబోకడ లిందెక్కడ గానరావట! శ్రీనాథుని గడుసుదనపుఁబోకడ లేమిగాని నైషధాదులయందున్న గడుసుదనపుఁ బోకడలేవో రసికాభిరామమునందు లేనిచో దృష్టాంతములతోఁ జూపి, తమవాదము హేతువులతో సిద్ధాంతీకరించుకొనక వట్టిమాటలమాత్రముచేత గాలక్షేపము చేసిన యీవిమర్శకుల గడుసుదనపుఁ బోకడను మాత్రమెంతైనను మెచ్చవచ్చును. అలాగుననే కల్పన లెక్కడో కానితరుచు గాఁబొత్తిగా లేవని నోరుమాటమాత్రముచేతనే స్థాపింప జూచుచున్నారు! 'కాదన్నవాఁడు కరణ' మన్నట్లు వ్రాసిన

యీ వ్రాతలవలన ప్రయోజన మేమి? రసికాభిరామము శ్రీనాథునిదని హేతువులతోఁ జెప్పినను జనులొప్పుకొనఁ గూడదట! కాని యీ విమర్శకులేమి చెప్పినను, చెప్పినంత మాత్రముననే యొప్పుకొన వలయునుగాబోలు! 1. 2. 26. 27. 50. పద్యములు దప్ప రసికాభిరామమునందు గల్పనలు లేని పద్యములు కెరు మరియెన్ని పాదములు వ్యాలములు చదివియైనను జూపగలరా? వానిలోని కల్పనలు మాత్రమే ప్రౌఢముగా నున్నవని సిరియుఖ్యోయనూ, లెక్కిన వేలకావో కారణసహితముగా నీవు నిరూపించి నగదా తిరిగి యేమి చెప్పుటకైన వీలుండును!

5. రసికాభిరామమునందు శ్రీనాథుడు ప్రయోగించి యుండడని యాధునిక ప్రయోగము లున్నవట! ఈసంగతి పోల్చుకొనుట కుపయోగించిన కుశాగ్రబుద్ధినిమరి కొంత యుపయోగించి వీరు పైసంగతి కూడ గ్రహింపలేకపోవుట చిత్రముగా నున్నది శిథిలములైన స్థలముల క్రొత్తగా బూరింప బడిన భాగములు కుండలీకరింప వలసినయ వసరము లేకుండ సులభముగా బోల్చుకొనగలుగుట కవ్వోటుల నెల్ల వీరైనవరకు నాధునిక ప్రయోగములే చేయుబడియుండగా "మాయింటికి జూడ గ్రంధమందంతట నొక్కశైలియే కనబడుచున్నది కాని వేర్వేరు శైలులు కనబడుటలే" దని వీరువ్రాసిన దదియెంత హాస్యాస్పదముగా నున్నదో చూడుడు. ఆధునిక ప్రయోగములు జూప గలుటచే శ్రీనాధుని గ్రంధము కాదని స్థాపింపఁగలిగితి మని వీరుసంతోషింతురు గాని. క్రొత్తగ బూరింపఁ బడినభాగము లున్నవే, యీ నవీనప్రయోగము లందలివే నేమో యనుసంశయము నైన వీరు పొందరైరే. పాపము, తమయుక్తి యుపహత మగునని వీరయుత్సాహమునకు భంగము కలిగినందులకు విచారింప వలసినదే. "లజ్జిలినాను" అనునది కేవలము సాను దని వ్రాయుచున్నారు. "ఉన్నాడను, అనుదానికి ఉన్నాను" అనునది రూపాంతరం మయినట్లు ., లజ్జిలినాడను, అనుదానికి, లజ్జిలినాను" అను రూపాంత మునట్లు నుత్తాంతకము గలదు. ఆధునికప్రయోగములు గలవు. కావలసినచో మనోరమాపత్రికాధిపతులచే రచింపబడి మనోరమయందు ప్రచురింపబడిన ప్రసన్న యాదవనాటకమున 31 వ పుట చూడుడు. అందు "బ్రతికినాఁడు" అనురూపము ప్రయోగింప బడినది. ఇది సాధువైన నసాధువైన బ్రకృతాంశము కొక్కటియే. శ్రీనాథు డిట్టి ప్రయోగించియుండ డన్నదానితో నిర్వివాదముగ నేకీభవింప వచ్చును విమర్శకులు కష్టపడి యుదాహరించిన ప్రయోగములం బట్టి చూడ, గ్రంథమునందు క్రొత్తగా బూరింపబడిన భాగములే నవీనుడు రచించినట్లు తోచును కాని గ్రంథమెల్లను శ్రీనాథాదులగు ప్రాచీను లెవ్వరయిన వ్రాసి యుందురని తోచవలసిన యావసరములేదు.

6. శ్రీనాథుడు పరమభాగవతోత్తముడట. నైష్ఠికుడట ఇట్టిగ్రంథమును వ్రాసివుండ డట యాత్రకొరకు వచ్చెడి సకలజాతుల నాతులను

జూచి వర్ణించుటకై నేమి, సింహాచలము వంటి పుణ్యశైలముమీద సంతతమును గూర్చుండిన మహానుభావుడు పరమభాగవతోత్తము డనవలసినదే. నీళ్ళ రేవులకు వచ్చెడి మంగలి, చాకలి, తెలికలపడుచులను సయితము వలసిననేమి, వారిచేత శ్రీకాళీకేశ్వరపర ణాములకై నోట్లు వేయించుకొనిన ధన్యాత్ముడు వైష్ణవుడనవలసినదే. "ఈతడు యౌవనదశయందు శృంగారనాయకుఁడనై స్త్రీలోలుఁడనైతిరిగె" ననియొక పాటను, "అవసానదశయం దృష్టి కష్టముల కిల్లు గారణము యౌవనదశయందు గామవశముచేత స్వేచ్ఛగా విహరించి చేసియున్న ధనమును బోగొట్టుకొన్న పాపఫలము తక్క వేఱొక్కటి కానరా" దని వేఱొక పాటను. కవిచరిత్రయందు వ్రాసిన రావుబహద్దరు వీరేశలింగంపంతులుగారి విమర్శకుల నాటియెఱుంగరు కాబోలు! "విధవివాహము శేక వేశ్యకాంతలఁ వేశ్యాధరసుధాసహారులఁ గొల్లలు" ,, చుండిన కాళహస్తీశ్వర మహాత్మ్య గ్రంథకర్తయగు ధూర్జటి మాత్రము పరమభాగవతోత్తముఁడును వైష్ణవుఁడును గాఁడా? లేక, "ప్రమత్తునిం జేయుఁడనంగ రాదు వేఁచుచుం బరకాంతలఁ గూడె నేనియున్" అని విమర్శకుల యుద్దేశమా? శ్రీనాథుని గ్రంథప్రసిద్ధి యుద్ధమైనదని విమర్శకులు శ్రేష్ఠమైనఁ గారణములుచూపి పరమభాగవతోత్తముఁడును వైష్ణవుడు ననిన బాగుగానుండును. రసికాభిలాషము వ్రాయునపుడికి శ్రీనాథుఁడు శృంగారనాయకు డనుట స్పష్టము. శృంగారనాయకుడనని తెలియజేసికొనుటకే తననామమును శ్లేషించుచు శృంగారశ్రీనాథపదము నుపయోగించియుండును. రసికాభిలాషము శ్రీనాథునిదని చెప్పుటవలన నాతని కీర్తి పాడగునేమో యని విమర్శకులు జడియు నవసరములేదు. వీధినాటకము మాతనిదని చెప్పుటవలనకంటె నిప్పు డెక్కువగా నాతనికీర్తి పాడుకాదు. రసికాభిలాషమున బూతు విస్తారముగా నున్నదని శ్రీనాథుని గ్రంథములెవదని తెలియఁజేసికొనుటకు సిగ్గుపడెన నుట యాలోచనలేని వ్రాత. ఈమాత్ర శృంగారపద్యములనతఁడు తక్కిన గ్రంథములలో వ్రాసియేయున్నాఁడు— వీధినాటకములోనివని యుప్పుకవి యాహరించిన "కుసుమం బద్దిన చీరకొంగు.," "కంతుని కేళిపల్వలము ప్రకాశమునన్," మొదలగు పద్యములు బూతు లేనివా? అస్సీ! కమలనాభామాత్య పౌత్రుడు మారయామాత్య పుత్రుడు నగు సుకవి! శ్రీనాథుడు రచించినదేకదా! ఒక్క గ్రంథమునందే యన్న మాటయేమి? శృంగారుడు శ్రీనాథకవి,, యని వ్రాసిన శతావధాని తిరుపతి వెంకటేశ్వరకవుల కీమాత్రము తెలిసినది కాదు కాబోలు. వయస్సు ముదిరి తరువాత గ్రంథములలో వ్రాసిన శ్రీరంగ నీతులు వృద్ధనారీపాతివ్రత్యమును సూచించునని యెఱుఁగక వీరిట్టి వెఱ్ఱివ్రాతలు వ్రాసిరి. కాశీఖండ భీమఖండ గ్రంథకర్త యగుట మాత్రముచేతనే శ్రీనాథుడు సతతమును బరమభాగవతోత్తముఁడును వైష్ణవుఁడు నయినచో, "భువనైక మోహనోద్ధతి సుకుమారవారవనితా జనతా ఘనతాపహారి సంతతమధురాప్రబంధముల

వ్రాసిన సంస్కృతాంధ్ర కవులెల్లరు నిప్పటివునకు బాహుగా దోచు నీమాత్ర ప్ర శృంగారమును వాడిమేయున్నారు విమర్శకులు గ్రంథపరిశోధన నాలకరో చదివిన మరచిరో కాళిదాసాదులగు సంస్కృతకవులు కవిత్రయమువారు పింగళి సూరన్న మొదలగు తెలుగువారు శృంగారరసము రసికాభిలాషములో నున్న దానికంటె దక్కువగా వ్రాసిరని చెప్పసాహసించిరి. ఆకురాని నాటిలో సయితము నీగుబ్బల నుబ్బించిన నీయౌవన ప్రాదుర్భావమునే నిందించుకొను చున్న మాటలు పెట్టిన కాళిదాసుని శృంగారము వీరికి రుచించినది. పురాణకవులగు కవిత్రయము వారిమాటకేమిగాని ప్రభావతీ ప్రద్యుమ్నుల సమాగమము మొదలుకొని నారతత్యాగములను విజృంభించి వర్ణించిన పింగళి సూరన్న శృంగారము వీరికి రుచించినది స్త్రీవర్ణనము నఖశిఖపర్యంతము నొక్కయవయవమైనను విడువకుండ జేసి రతివర్ణనము సయితము మానని తక్కిన శృంగారప్రబంధకవుల శృంగారమెల్ల వీరికి రుచించినది గాని యే హేతువు చేతనో యీ రసికాభిలాషము సంగతి శృంగారమున్న మాత్రము వీరికి వదల కంటగించినది పేరు పెట్టుట ఎందులకు గాని వర్ణనలలో సంఘ సంస్కర్తలైనవారు సహితము చేసిన శృంగార రసికాభిలాషములోని దానికంటె హెచ్చేటి! కాని విమర్శకు లంత యేమాదరింతురు? పూర్వోదాహృత కవుల గ్రంథములు సర్వకళాశాలాధికారులు పరీక్షలకు గూడ నియమించు చున్నారే. విద్యార్థులు తలవంచుకొనియైన జదువనే చదువుచున్నారే. శృంగారభూయిష్ఠములని తెలపక వైజయంతీవిలాస విజయవిలాస ముఖ్యప్రబంధముల నాగరిక పత్రికాధిపతులును ముద్రింపించి ప్రచురించుచున్నారే. ఆవిమర్శకశ్రేష్ఠుల గూడ నవిమర్శకులేల యూరకుండిరు? శ్రీనాథునిదన్న హేతువు చేత రసికాభిలాషమును మూలనడగ ద్రొక్క ప్రకటించుట యొక సాహసము కాదు కాని. యావిమర్శకులకు దెలిసియు దెలియని విమర్శనము వ్రాయుట సాహసమే. వెనుకముందు లాలోచింపక తొందరపడి వ్రాసిన యీ విమర్శనమును జూడగా నిది విమర్శనాశక్తిలేని నాడెలుంగక యున్న పూర్వ విమర్శకుడెవ్వడో వ్రాసియుండవచ్చునని తోచుచున్నది. కవిత్వశైలిం దెలుపుటకు నుదాహరింపవలసిన మృదువయిన పద్యములు రసికాభిలాషమున లేవా? వీరు నెన్నియోసారులు చదివినను లాభింపకుండుట కిది నిదర్శనము. లాభించియుండినయెడల 1. 2. 8. 10. 17. 26. 32. 45. వ పద్యము లుదాహరించిన నష్టమేమో తెలిసికొనక పోయియుండునా? అందు రెండు శైలి తెలుపుటకు దిగువ నుదాహరింప బడుచున్నవి.

ఉ. మత్సరితాపమంబుజప • మంచితనక్త్రి • నకోకపుల్లనాం
చత్సరిభాసితాంఘ్రిని.ర • సాలసమూహర, మల్లికాంగి. నీ
కోత్పలనేత్ర నిన్నుఁ గను • చున్న కొలదిని హెచ్చుఁ జొచ్చె నా
యుత్పలగంధి! పంచశరుఁ • డామశరంబులనిగ్గనోకనా! 16

ఉ. నీమొలనవ్వు నాకిపము • నీమెయి నాయుయు నారయంగ గం
గాయము నాసరస్వతులు • గాహృదయంబున నిశ్చయించితిన్
మాయురే! పుణ్యభూమిని సుమా! నినుఁ జేరినవారి కెల్లనున్
మాయుమనోజతాపములు • మానిని! నన్నుఁ జేరఁ జేయుమా. 17

విశాఖపట్టణము.
1వ సెప్టెంబరు 1907 సం॥ [illegible] శ్రీనరసింహము

శ్రీరస్తు.

ర సి కా భి లా ష ము

శ్రీ పుత్రసతీసన్నిభ
రూపవతీ! మదవతీ! మ ♦ రుఁడు తనపూవుం
దూపులనా? నీవాలుం
జూపులనా? నన్నుఁగొట్టు ♦ చు న్బాధించున్?॥

సీ॥ కోదమతుమ్మెదచాలు ♦ నదలింపఁగం జాలు
కప్పుదోఁ దనకు నే ♦ గ్గొప్పుతోడ,
వెన్నెలలం జల్లి ♦ విలసిల్లుజాబిల్లి
గోముంతోఁ దనకు నె ♦ మ్మోముతోడఁ
బదను వెట్టిన మారు ♦ బాణమ్ముల న్మెఱు
న్నెపుంతోఁ దనకు నా ♦ ఱాచ్చపుతోడఁ
దోగను మొందుగఁ బండు ♦ దొండపండున నుండు
కావితోఁ దనకు కే ♦ మ్మోవితోడ,
తే॥ గీ॥ సంచెవేళను మేడపైఁ ♦ జల్లగాలి
కోఁజకు విహరించు నిన్ను గ ♦ న్గొన్న యంత
నీపయినె కడు దృఢముగా ♦ నిలిచియుండి
నాకు వశము గాకున్నది ♦ నామనమ్ము॥ 2

ఉ॥ సుందరి! పంట నొక్కుటను ♦ జొక్కుపుమోవి సుధారసంబు, చే
తం దుడుకారఁ బట్టఁ బలి ♦ తంపుఁజను ల్వాలియొగ్గు కుంభముల్,
సందిటఁబట్టి నిల్పఁగను ♦ సన్ననికౌ నల మిన్ను; గాన నీ
'వందనిమ్రానిపండు' వని ♦ యాసను మానదు డెంద మయ్యయో!

చ॥ పిడికిటఁ బట్ట నిట్టటులు ♦ బిట్టుగ మిట్టి పడంగఁ జొచ్చనీ

దుడుకుఁజనుంగనం బలెనె - త్రుళ్ళుచునాహృదయంబు గూడనా
క్కడను నడంగ కున్నయది;-యియ్యెడ గుబ్బల నాదుకొమ్మ నం
దడఁగఁగఁ బట్టి యుంచు, తగి - నట్టిన యాయ్యని జట్టి పట్టఁగన్॥

సీ॥ చెలువ! నీచక్కని - చెక్కిలి నొక్కి మ
న్నన నేను నొక్కించు - కొనుట యెపుడొ?
రమణి! నీ మధురాధ - రమ్మును గొఱికి మ
న్నన నేను గొఱికించు - కొనుట యెపుడొ?
కొమ్మ! నీ ఱొమ్మునా - ఱొమ్మునం గ్రుమ్మి మ
న్నన నేను గ్రుమ్మించు - కొనుట యెపుడొ?
కాంత! నీ నెమ్మేను - కౌగిటం జేర్చి మ
న్నన నేను జేర్పించు - కొనుట యెపుడొ?

ఆ॥ వె॥ తెలివ, నిన్ను రతులఁ - దేలిచి నేను దే
లించుకొనుట యెపుడొ? - లేమ, నేను
నీవు ననెడుభేద - మే విధంబున లేక
యుండఁ గలుగు టెప్పు - డొక్కొ యింక?॥

ఉ॥ కాముఁడు మనస్థలిని -గల్గిన ధైర్యధనంబు నెల్లనో
కోమలి దొంగిలించి యిఱు - కుంజనుకొండలసందు నందుఁబో
నీ మెయిఁబొత్తి పెట్టెనుగ-దే నను జూచుకొనంగ నీయు మా
సీమను; సంశయస్థలులఁ - జేతులఁ గ్రుమ్మెద, గోళ్ళఁ ద్రవ్వెదన్

మ॥ "అహాహా! నీ కచ పుంగజాతగుణము, - న్హానంబు చంద్రప్రభ.
స్మహాత్రాక్షుల్పవనాశ్వముం గెలిచె, 'న - న్నన' నన్ను బాధింపనా
కుహాను లుప్పని రిడె గిరీశసమన ♦ తేజా, తమోవేణి! యో
యహీరోమావళి! ప్రోవరమ్మ, నినుఁజు-మ్మా నెమ్మదిన్నమ్మితిన్॥

సీ॥ నీ కుచ ల్నిముర నే - నేర్చు నంతకె హేమ
నాస! తుమ్మెద నన్ను - గాసి పెట్టు;

నీ పల్కుల న్విన – నేర్చెదన్కనె సంకు
మదగంధి, చిలుక న – న్పదర – జేయు,
నీ గళస్వర మెన్న – నేర్చుపర్యంపమె
రామ, కోయిలనన్ను – రా పోనన్చు,
నీ నెన్నడలఁ జూడ – నేర్చెదాకఁనె ఘన
వేణి, రాయంచ న – న్వెతల ముంచు,

ఆ॥ వె॥ మరునిరాజ్యమునకుఁ ♦ గరుణ న న్పట్టాభి
షిక్తుఁ గాఁగ నీవు ♦ చేయునపుడె
మరునిబలఁగ మిట్టి ♦ మాడ్కిని నన్ను బా
ధించు చుండు నో ర ♦ తీ విలాస॥

చ॥ మదనుధనుర్గుణంబు ♦ మార్గణపాళి పయి న్ధనుస్సు పై
మది నుదయించునాదుపగ ♦ మానఁగ నంగజసంగరంబున
న్మదనతి, నీదుకొప్పుడిసి ♦ మాటికిఁ బట్టుకొనంగ, నీమొడ
ల్పదిగ నల్కం, నీపెదవిఁ బంటను సారెకు నొక్కఁ గోరితిన్॥

ఉ॥ మత్పరితాపమంబుజన ♦ మంచితవక్త్రి, నృశోకపల్లవాం
చత్పరిభాసితాంఘ్రిని, ర ♦ సాలసమాధర, మల్లికాంగి, నీ
లోత్పల నేత్ర, నిన్నుఁ గను♦ మనన కొలందిని హెచ్చుఁజొచ్చెనో
యుత్పలగంధి, పంచశరుఁ ♦ డానుశరంబులనిగ్గునో కదా?॥ 10

చ॥ కవు లెటు లన్న నేమి? యువ ♦ కారి యగుం గద శంబరారి? ని
న్గవుఁగిట బిగ్గఁ జేర్చుకొనఁ ♦ గా నుబుకుం కలయట్టి నీదు చ
న్గవ నడిభాగమం దిముడఁ ♦ కాఁ గడుఁ గష్ట మటంచు నెంచియో,
తపురఁగఁ దూపులం బఱిపి ♦ తద్దయు గ్రుచ్చెడు నాయురస్థలిన్॥

చ॥ విరహపువేఁడిచే మిగుల ♦ వేదనఁ బొందుచు నున్న వాఁడ, దు
ష్కరముభరింపఁ న్సనగవుఁ ♦ గప్పురముం, జనుతిమ్మ మొగ్గలుం,
గరకిసలంబు, లూర్పునలి ♦ గాలులు, బాహుమృణాళము, ల్నిరం

తరమును నేఁడు జేర్చెదఁ గ - దా ముగుదా, యుపశాంతిఁ గ్రమ్మెడున్॥

చ॥ బిగువును బింకముం దనర - బిట్టుగ లోపలఁ గ్రుమ్ములాడుచు, న్నా
పఁగ మఱియెంత క్రుళ్ళిపడుఁ, - బైకిఁ భేదము లేనియట్టులే
యగపడు నీదునిబ్బరపు - టబ్బురపుస్బిగుబ్బ; లాఁపనే
నగ నగు? "మర్ధనంబె గుణ - వర్ధన," మట్లులు చేయనీయుమా॥

ఉ॥ తైకముడి సడల్చి కడు - జంపిలు నీ బలితంపుఁజన్నుల
న్నా కర మందుఁ బెట్టుమని - నం, కరమం దవి పట్ట నంపవే?
కోకముడి సడల్చి పలు - పంగవ్రనుం గయికొంట కష్టమే
మో? కమలాక్షి! "సూక్ష్మమున -మోక్షము" గల్గినరీతిగాఁ గదే.

మ॥ కనకాంగీతిలకంబ, కుంకుమపరా - గంబుం బయిం బూసికొం
చును మే లారాధన చేయు బల్లిద్రిము - చ్చు, గాన నీ నిస్తు
స్త్రనము? ల్పాలఁ దయాముగో నె తగు. లే - తంబిక్కనే? కంచుకం
బును విప్పంగ నొకప్డు పట్టు గల నేమో నే బ్రయత్నించెదన్॥

శా॥ కాంతా! మీఁటినయంత విచ్చుపటులే - కస్పట్టును స్నిగ్ధ చ
స్బంతు ల్చిక్కొనంగ మిట్టి పడున - న్నా! నాలిగ్రుచ్చు గ్గదా?
యేంటో సిగ్గున జాటుగా బయటులో - నే యున్న యట్లుండియు
న్నుంకైనం దము నెవ్వరేసి గన బి - ల్చుం బట్ట రండం చహా!

ఉ॥ నీ యెలనవ్వు, నీ కచము - నీ మెయిచాయయు నారయంగ గం
గాఘమునాసరస్వతులు - గా హృదయంబున నిశ్చయించితిన్,
మానెమురే! పుణ్యభూమివి సు - మా! నిను జేరినవారి కెల్లను
న్మాయు మనోజతాపములు; - మానిని, నన్నిక జేర దీయుమా!

చ॥ పొలతిరో! నీదుమోవిఫలి - ము. న్వచనాంబుకణంబు, లగాఁర్పుగా
లుతె నిరతంబు గ్రోలుదును - లోపల చెలువంబె చూచుచు
స్ఫలితపుగుబ్బగుబ్బలుల - పై దప మే నొనరింతు; గూర్మియ
గ్గలముగ నీవిమోక్షమును - గల్గగ జేయుమ నాకు నీవికన్॥

మ॥ కలికీ! పువ్విలుకాని క్రొమ్మలికె, ని-క్కంబిద్దె: నూగారుచీ
సాలభోగ్గై పయి పెట్టుపుట్ట లగు జు-మ్మా నీ కుచమ్ముల్! ఉబ్బఁజ
గులపాణా నని చెప్పఁగా వలెనె? నా - కుంగూడ నా భాగ్యమె
ట్టులి కేనాటికిఁ గల్గునో యెఱుఁగ కి - ట్టు ఖేదనం బొందెదన్॥

చ॥ అటు నటు జక్రపాలనము-నందు నితంబకుచంబు లున్నసుం
గటకట మధ్యనాభిసుడి - గల్గుటచే నిటుపేద యయ్యె నీ
కిటకట లాడుకొను; పరి - కింపవు కావున బాధ బెట్టెదం
గటని గుచంబులు. స్మితేయు - గాను సుక్షింపగ ముష్టి బెట్టెదన్॥

మ॥ పరకాంత న్నన్ను బట్టి బట్టుకొనఁగా - భావించుపాపంబు నా
కరము ల్పెపికొనంగ దాపకకటి - తుమ్మచక్రమం దెల్లడం
నినుగ, న్నీ కుచ-చక్రవస్త్రశైలము రప్పై-నిక ఁడెర, నీసుస్మితా
మరకల్లోలిత సంగోన ముగ్ధ గమణ - ర్గంబు గల్గింపుమా॥

సీ॥ గొప్ప దా నీ కప్పు - గొప్పచీకటిని గ-
గమ్ముల గొప్పనక - రాజనేదు.
గమ్మనె నీముద్దు - గమ్మనిసుధను బొం
దుట గల్గిన స్వర్గము - క్షేమంది నేదు
గులుక్కు లా నీ కుచ - కుంభముల న్గొళ్ళ
మునిచినం బుసుపసిం - హాయింప నేను,
సన్నపూ నీ కౌను - మిన్నును విడువ కే-
న్నండును బట్టఘు - నుండనేదు.

తే॥ గీ॥ నింక వేయును నేల? నీ - వెపుడు నన్ను
మదనకదనంబున న్మెచ్చి - మనునిరాజ్య
మునకు బట్టంటు గట్టెదో - పొందు నాదు
జన్మ మపుడె సార్థకత ని - శ్చయము గాగ॥ 22

చ॥ భ్రమగొని మోవిబింబమును - బంటను నొక్కి శుకుండు, జన్నుకుం

భ్రమ:లను గోళ్ల నిచ్చెమెయు - బ్రచ్చిన గేసరిడింభకుండ, సం
భ్రమమున వేణీసర్పమును - బట్టుకొనంగ వినాయకుండనుం
జుమి. యిటువీమపొం దొదవు-చో నిరతమ్మును బ్రహ్మచారినే॥23

శా॥ ఏలా యో బలుసోఁచుగంబులకు దీ - పీ! జాలముం జేయ? నే
నే లీల న్విరహాబ్ధి నీదుమను? ని - న్నేలాగునం జేసుమఁ?
జాలిం జూపకయున్న మన్మథశరా - సారమ్ముచే మున్గదం?
దేలింపం గదె గుబ్బకుండలను గుం - డె న్నోమి సన్నీయెడన్॥ 24

సీ॥ నలుదిక్కులం జీక - టులు గ్రమ్మ గబరీభ
ర మ్మును హాలాహ - లమ్ము చెదర.
మిగుల బొంకంబుగా - బిగిగబ్బిగుబ్బ ల
న్వాలినేన్గుకుంభము - లెవ్వలికి దోప,
నడ్డంబుగా బాహు - లను బట్టి వేలుపు
ద్రాకులే గొమ్మలు - పైకిలేవ,
నల్లెడ న్వెన్నెల - ల్పల్లుమ జిలుగ-
వనెడు చంద్రప్రభ - జనన మొంద.

తే॥ గీ॥ వసుస నిల్లు నీ సౌదర్య - వారధి రతి
మథనమును నొనర్చి యధర - మధురసుధను
బొందు టెన్నఁడో? యో జగ - న్మోహినీ! భ
వత్కరుణ లేక యది పొంద వశమె నాకు? 25

చ॥ కనికర మించు కేనియును - గల్గినదానవు కా నటంచు ని
న్ననగలనా? దినంబు లల - నా, కల లందున నెన నాత్రులం
గనబడి నన్ను దన్పుదువు - గా? పది వే లదె, "లేని మామక
నన్నుగడు గ్రుడ్డిమామ యయి నన్నయ" మన్నది యున్న దేకదా
సీ॥ ఎదురొత్తు కులుకు గ - ద్దద మెత్తు పలుకును
నలరెడు రతిసమ - యంపువెరవు,

జెలరేగు కుసుమ ను - య్యాల రూగుసకులును
నిండాను పుష్పాయి - తంపు హాసువు,
నర డిందుచూపు జం - దర చెందురూపును
దనరు చున్న సురతాం - తంపు దెఱపు,
పడకాలు హైకపె - మ్మడి జాఱుకోకయు
దగ బాన్పుపై నుండి - డిగెడుమునుపు,

తే॥ గీ॥ గలలలోపల బలుమాఱు - గాంచి కాంచి,
కాంక్షదీఱ ని న్నెలమలఁ - గౌఁగలించి,
యంతలో నిద్రమేల్కాంచి - యెంతో వంత
గాంచు చుందు నిద్రాఁక కో - మించు బోణి! 27

చ॥ కల నొకమాఱు నీవు ఆపి - కద్దరియింపక జిల్గుబయ్యెదం
దొలఁగఁగ ద్రోయ నిక్కుజను -దోయి ఖచిక్కుస గ్రమ్మనాయుర
స్థలి నపడమాఱి చిక్కనడి - వచ్చిన రా నటు! నూత్నపార్వతీ
శులనలెనస్లియుంచు నట - చోద్యముగా మన మెల్లకాలమున్

చ॥ ఇక మఱియొక్కమాఱు నిను - సే బిగియారగ గౌఁగలింపగా
ఎకపిక లాడు నీ చనులు - వీపున దూసిన వంట! నేవికా
సకను 'విచిత్రపుష్పిజునే -- నీపున జన్నులు పుట్టె!' నంచు దా
నికి నెడనవ్వు నవ్వుచును- నిద్దుర లేచితి, నంద జే మనక్ 2[illegible]

చ॥ మఱియొకమాఱు వెల్లకిల మంచముమీద బమండి వంట! నే
దొఱఁగగ నీదుపయ్యెదను - ద్రోయగ బుస్సున నూగుటాడు పా
ము, రవిక విప్ప వాడిమొన ముక్కులతో జనుజక్కవల్ననుం
గఱవగ వచ్చెనంట! యది - కన్గొని భీతిని మేలు కాంచితిన్ 3[illegible]

చ॥ ఎలమి మ ఱొక్కమాఱు మన ♦ మిద్యారముం బసివార సైకలం
బలుమము నాటలాడు నెడ ♦ బాలరో! నీదు నితంబసైకత
స్థలములమీదికా ననెడ ♦ సన్నని పుల్లను నేనుగాంచగా

గలుగమి నీకుఁగోడి యిక - గల్గిని గ్రుచ్చెట చుమ్మి నీచనుల్! 31

ఉ॥ "తీయనిమోనితేనె కసు - బెంచెదు నా రసుచీనుబాగు దా
నో యెలనాగ, దూరమున - నుండగనే కని వెన్కకు న్వడిం
బోయెను భీతిచేత బల - ముం గల దయ్యెను వేణిసర్ప, ము
ద్దో!" యని మేలుకొంటినిను - యొక్కతటి న్విను వామనాస్వగా

ఉ॥ వేళో కస్వప్న మందు నిను - వేడుక నేను గవుంగలింప, వే
మాఱును నాశరీరమున-మారుడు నాటిన మోహబీజము
లీఱనిచెమ్మటం దడిసి - లేచె గడుం బులకాంకురంబు లై,
నాఱును బోసి యమ్మరుడు- నాటినవాడట వాని గ్రమ్మఱన్

ఉ॥ ఇమ్ముగ నవ్వుసాదరస-మొల్కెడు నిండిన నీదు చెక్కుట
ద్దమ్ముల నా మొగమ్మె సుర-తమ్మున నేగని, వేళ యొక్కనా
డు మ్మెయి నిన్ను ము ద్దిడి ర-టంపును బట్టగ బోవ నీకపో
లమ్ములె చేత జిక్కెనట! - లజ్జినా నట నీవు సస్వగా! 34

ఉ॥ "అక్కట! తాము చక్రవిజ-యంబును బొందిన సంచు నీ చను
ల్నిక్కుచు విఱ్ఱవీగుచును-నిల్చుచు నున్నని, చేత జిక్కెన
న్నొక్కెదు" నన్న 'గోళ్ల గద-నొక్కుదు; నాడుతనంబు గాని నీ
గొక్కబలంబె?' యంటి వెక-నొక్కకలం గలహంసగామినీ॥ 35

సీ॥ ఉపరతి నీవు న గ్గలసి ♦ యొకకల న్నలుపంగ బూన నా
విపులలునకు మందుగడు ♦ వేడుకతో నలరాచబిడ్డ డె
ట్లప్పుడును దిప్పుబొంగరము ♦ లట్టులనే కనుపట్టె నీదు పొం
కపుజనుదోయి, జాలెవలె ♦ గన్గొన నయ్యెను నాదు మాయురే!॥

శా॥ భామారత్నమ! నీ విశోక్కకల బుం ♦ భావంబు గావించుచో
నా మై నీ జడలోనసనుండి సుమసం ♦ తానంబు రాల న్మనర
జ్యాము క ప్రసవాశుగంబు లని నే ♦ నాకంపముం బొందగా
ప్రేమన్నీ చనుడాలులం గరములం ♦ బెట్టంగలేదా కలన్?॥ 37

మ॥ మగలా గీ ఢాకస్వప్న మందు నొనరిం - ప, న్నేను సొంపారఁబై
కెగయం జేతుల రెంట నీడుచనుదో - యిం గట్టిగా బట్టఁగా
నగి, గోవర్ధనమందరంబులను శ్రీ - నాథుండు నే ఢాక్కసా
రిగ మోాసెంగమ?, డంచుబల్కితివి సం - ప్రీతాత్మవై నాతిరో 38

మ॥ చెలియా! యెన్నియొ యింద్రజాలముల నే ర్చెన్నీ చనుల్చాందనం
బలదంగా హిమనంతము, ల్వసువు పూ-యన్మేగువు ల్కుంకుమం
బొలయుంగా నుదయంబులు , న్మోగమం - బొప్పారగా నంజనం
బు!,అటంచుం, 'గవిసార్వభౌముఁడవె యౌ - బొ. మ్మంటివన్నుంగలన్

మ॥ పొలయుల్కంగలలోన నీ నవలిమో-ముం గాగ బన్నుండ, 'నీ
బలుచ న్నిప్పులు మోముదానురయు దిృ -ప్పవోష్ఠిఋల స్సైకత
స్థలులుం గొప్పనునాచు లేవె మఱి ?, నీ - సౌందర్యగంగాఝురిం
గల దే యీాదరి మేలటన్న ?, దని ప- ల్కం గోపమున్మానవా? 40

చ॥ పడతిరో! పూవుముల్కులను - బల్మెఱు మాఁడలంత పెట్టఁగా
నడలుచు నిన్ను జేర నను - నద్రిర! నీ బలితంపుగుబ్బలం
బొడుచుచు బాధ పెట్టుటకు - బూనితి. నిద్రియె ముల్లు పుచ్చి కొ
ల్లడచినచంద,! మన్న నగ - వా? తగవా కలలోన నేనియున్? 41

ఉ॥ చక్కని పెన్గొడ ల్చిగుపు - జన్మొగడ ల్మొరిపెంపునెన్నడ
ల్గ్రిక్కన గాంచి, స్వప్నముల - గంతునిదంతి నటంచు నెంచి నీ
వుక్కరినాకు నోడమును - జోడుటయు న్సమకూాడు నంచు నో
చక్కెరబొమ్మ! విన్నతము- సంగర మందు జయింతు వేమఱున్॥ 42

ఉ॥ నీదు శిరోజనీలముల - నీ యధరాధర పద్మరాగము,
న్నీదు నఖాళివజ్రముల - నేను హరింతు న టన్న గూడ నీ
ల్గా దని కర్కశ స్తనశి - లామయ మౌ బిగువుంగవుంగిటన్
ఖైదుగ బాహుపాశముల - గట్టవె నగ్గల లందు సుందరీ?॥ 43

సీ॥ ఘనవేణి! నీ కొప్పు - గగనంబు నం దెల్ల

నున్నది నిండ యసం - జొక్కమాలు;
శశిముఖి! నీమోము - చంద్రిక ల్పల్లె న
ద్దిక్కులం దంచు వే - జొక్క మాలు;
నగకుచ నీ చను - ల్జగతీతలము మోపి యు
చున్నవి యంచు నిం - కొక్కమాలు;
సుమగాత్రి! నీ మేను - ప్రమదావనుల నెల్ల
నున్నది యంచు మ - జొక్కమాలు;
ఆ॥ వె॥ మఱియు నింక బెక్కు - మాటలు నీ బలు
తళుకుగన్ను లెల్ల - కొలకులందు
జెలగు చున్న నంచు - జిత్రంబుగా నేడు
గలల యందు గంటి - గలువకంటి. 44

సీ॥ తొగఱేని గననీదు - నగుమొగం బాదిని
గనిపించి కిసలము - ల్గానిపించు
గమలము ల్గన నీదు - కరముల దొలుతను
గనిపించి కిసలము - ల్గానిపించు;
గిసలము ల్గన నీదు - కెమ్మోవి మొదటను
గనిపించి తేనియ - గానిపించు;
తేనియ గన నీదు తీయపలుకులు ముందు
గనిపించి యమృతంబు గానిపించు;
తే॥ గీ॥ నమృతము గనంగ నీ మంద - హాసము పొద
మమున గనిపించి తొగతేడు - మఱల్ల మొం
గమ్ము గనిపించు, నీ రీతి - గలలలోన
నెటుల జూచిన గనిపింతు - వీవె నాకు! 45

సీ॥ రంభ గూడినభంగి - రాగింతు నీ తొడ
లనురక్తి నిమిరిన - యట్లు లైన;

హేమ గూడిన లీల - నెంచెగ నీయొడ
లాసక్తి స్పృశియించి - నట్టులైన;
దార గూడినరీతి - దలతును నీగోళ్ళ
వర్తితో ముద్దిడి - నట్టులైన;
హరిణి గూడినమాడ్కి - సనుకొందు నీచూపు
లనురాగమున జూచి - నట్టులైన;
తే॥గీ॥ స్వప్నములయందుగాన న - చ్చలపారద
టంచు పొందు నేను భా - వించుచుందు;
గానిచో నీకు సప్సరః - కామినులకు
"హస్తిమశకాంతమ్మ్" సు - మా సుమాంగి! 46
సీ, కూర్మబంధమున - కూడుదునో భామ!
సింహవిక్రమము నా - సింతు లేమ!
గజబంధమున రతి - గావింతు మదవతి!
ద్రోణబంధము మది - నెంతు యువతి!
ధనురాఖ్య బంధంబు - నొనరింతు మరుదంతి!
యర్ధచంద్ర మొనర్తు - నందు నింతి!
భ్రమరబంధంబున - రమియింతు గరియాన!
మాయూరమున నుంతు - మనసు చాన!
తే॥గీ॥ కలలలోపల నీదు మీా - గాళ్ళ గాను
జన్నుగవను, గన్నుగవను - గన్నుబొమల.
నెన్నుదురు, ముంగురుల, బలు - పెన్నెఱులను
గాంచి యాబంధముల నీకు - గాంతు ననుచు.
చ॥ అబలరో! కామశాస్త్రపుర - హస్యము లెల్ల నెఱుంగువారిలో
ప్రబలుడ నంచు నెంచి బహు - భంగుల నవ్వలతేదు కూడ బూ
గుబురుల బూజ సేసె నిది - గో! మణినీవును నిసులసన్న
స బక యుగంబు నా యురము - దాకగ దండలవేయుమా మొదన్.

నాగపాశ బంధము

చ॥ అమరగ భోగినీముదిత - వైతనుచు న్జడ జూడ దోచు, మా
న్యముగ భుజంగుడన్, - మది గనంగ దశం దగినారనే చుమీ!
శ్రమ విడ, నింక నోము నను - జానుగఁ జెల్వగునాగపాశబం
ధమున రతించు నో మహిళ, తాళనె చుమ్మిక నీ భుజం జెలీ.

చక్రబంధము

శా॥ కన్యా! శృంగిసమానబంధురకుచా! - కల్యాణసుశ్రీరామా!
ధన్యా! గానకళాధురందర! కళా - తంత్రాసమానాచరా,
జన్యైరమ్మదజైత్రి సుందరకటా - తూ, యిద్దియో ధర్మమా?
మాన్యాత్మా!కడు బాధగల్గె, నను లే - మాటన్నరా జూడుమా॥

ర సి కా భి లా స ము

సమాపము,

సెట్టి లక్ష్మనరసింహ్వా కృత

స ర స చా టు వు లు:

తే॥ గీ॥ పూర్ణశశిసమమై మోము - పోలిచెనమొ?
కురుల పేరి మబ్బులు దగు - లొకానియె నడ్డ;
నాతిమిన్న నాతోడ ని - న్న మగలాగు
కుఁకమున నల్ప దానిపై - కొన్నయపుడు॥

తే॥ గీ॥ కను, ప్రియా, తెలుపనియళి యీ - యాకలువపూకు
జంగటం గని, యందు మ - రందమొడ్డ
గిల్లఁ నెంతో ప్ప నం చుల్ల - సిల్లుచు, నది
గ్రోలి నిదుర పొందెం గలు - కుచునచటనె॥ ౨

ఉ॥ "ఇంతలు చన్ను లుండ మఱి-యెవ్వరి గూడెదు భాసురాంగ? యే
కాంతమునందు నున్న జన - రాల; ద్రవం బడి వెక్కతీయులా
గింతయు గాక, నీ వెఱుగ - వే మరు డిచ్చిన దారి చొప్పు? నీ
వింత భయంబుమై నుడుగ - వెల్లిద మాదువు; మాట లేటికిన్॥"

ఉ॥ "సిక్కదు, దోప నేల? తను - జేకులరత్నమ, యింక నీపయిం
జిక్కె ఘనంబు నీకు; విను, - చిత్తజుదండము జప్పరించెగో?
చొక్క బరాంగిమద్యముల - చూఱల బాటిలు వేడిచేత బెం
పెక్కదజేసి, దాని మను - నింటను దూఱిచి యాదరించెదో?"॥

సమస్య:- చన్నుల వంక జూపె జల-జాస్యవిటుండు తొలంగి పోవగన్.

ఉ॥ "క్రొన్ననవిల్తుగేళి గన - గూడగ నియ్యెలనో టకోనికిన్
నిన్నిపు డేగుదె మ్మనుచు - నే గబురంపితి; నంత, నా చెలుల్
తిన్నగ సిన్నాసంబున క-దే! చనుదెంచుచు నున్నవా," రటం
చన్నులవంక జూపె జల - జాస్య విటుండు తొలంగి పోవగన్॥

సమస్య:- యో సిరతంబు జేయు నను - డొందదు పాపము. బొందు
పుణ్యముల్॥

ఉ॥ మానక 'రామ, రామ,' యని - మానసమందు శివుండు నిత్యమున్
ధ్యానము జేయుచుండు; నల - తారక నామము జిత్తమందు శ్రీ
ధ్యానియమంబులొప్ప గను-దాను బునశ్చరణంబు నందో, వేయో.
సిరతంబు జేయునను - డొందదు పాపము, బొందుపుణ్యముల్॥

సమస్య:- 'భగమును నీవు పెట్టగను - బానముచేసినవాడనే' యనెన్॥

చ॥ దగ గొని దుస్ససేనుని యె - దం గల నెత్తురు గ్రోలు భీముడం
తఁ గుగపతిం గనుంగొనుచు. - 'ప్రాణసఖుండిత, ద్రౌపదిన్ మహా

రగసదృశుండు వీని రుధిరం బనినన్ విషమే; విషంబు దు
ర్భగ! మును నీవు పెట్టగను బానము చేసినవాడనే,' యనెన్॥

సమస్య:- దెంగస్సుతువ చాల దంచు రమణిం దేర్చెన్ రతిక్రీడలన్॥

శా॥ అంగంబుల్ విటుబాయ్యనం గ్రమముగా - నంటంగ రోచేడె 'నా
భింగేల్పెట్టెద? వేది యెందా సరిగా - వీక్షింప లేవే?' యనం
గం, గాంతుండు పకాలు మంచు నగుచుం - గన్దోయిచత్వారమెుం
దెం; గస్సుతునచాల' దంచు రమణించె - దేర్చెన్ రతిక్రీడలన్

సమస్య:- రంభ త్రికోణమధ్యమున రత్నము భాసిలె నద్భుతంబుగన్

ఉ॥ జంభవిరోధి కోడిని ని ? శాచరు లాతని పంపునన్
దంభము మాని రంభ-మరు ధామమునం దల లుంచి మొక్కసం
రంభమునందు నూడి, యెుక - రత్నము లోపట జిక్కెనం నందుచే
రంభ త్రికోణమధ్యమున రత్నము భాసిలె నద్భుతంబుగన్

క॥ ధనకాంతమ గల గణికా
కనకాంగులకోడ జిత - కారి దిసగు స్త్రీ
శునకాలను దక్కెడనో.
తునికోలనా తూచి. సరిగ - దూగగ వచ్చున్॥ ౧౦

చ॥ ఖగపతి తెచ్చు చున్నపుడు - కాటి సుధాలవమే పొగాకుగా
జగతిని బుట్ట వొందెనను - సంగతి సత్య మటంచుదా మెుఖం
గ గలుగు చంద్రుడుగాదె గణి - కామధురోష్ఠసుధారసంబు ద్రా
గగ గమకించు నట్టి విట - కాని, ద్రడట బుట్టుడి చుట్ట వాసనన్॥

ఉ॥ విత్తులనుండి చెట్లు ప్రభ - వించుట యున్నదిగాని. పండ్లె యు
త్పత్తిని బొందు టబ్రము గ - దా? వనమాలిసుతుండ స్త్రీలకున్
హృత్తట మందు జిన్నపుడె - రెం డిసుమమంతలు విత్తు లుంచగా,
గ్రొత్తవయస్సు నాటికవి - రూ పగు గుత్తపు దబ్బపండ్లుగా॥

క॥ మదను డను స్వర్ణకారుడు
పదకము చెలి తొడలి నడుమ - బాగుగ నిడి. యే

యదుకుం బెట్టెనో? పగిలిన
దది సీల బిగింపు లింక - నవరర మయ్యెన్॥

చ॥ మొగములుమాసమందునొక - మూడుదినంబులుదక్క స్త్రీలకున్
మిగిలిన యట్టి రోజులను - మెచ్చొదవించును పీడ్యపుఙ్జిగిన్;
భగములు మూడు రోజులనె - పాపము! తద్వ్యధ మైన పీడ్యపు
ఙ్జిగిని ధరించు చుండు: విధి - చేసెను దాదృశపతఃపాతముల్॥

ఉ॥ ఏతఱి మన్మథుండు తన - యింటి పయిన్ నునుతేంట్ల కాపుగా
రాతిరియుం బవల్ నిలిపె, - రా గమకించు భుజంగతండమున్
'హా! తను, 'హాతు హా!' తనును -'హా!' తను! నయ్యావిందుచేతన్
యాతులు గాగ మాఱెపవి - యాదిహాకారము లోవహా గదా

తే॥ గీ॥ మూరు డాత్మదండంబును - బూరుషుల వ
రంబు గావించి ,నిజమదిం - రము రమణుల
వశముచేయంగ, నయ్యది - వచ్చి యిందు
జొచ్చు: నలవాటు మాన్పుట - సులభమగునె?।

ఉ॥ చిత్తము నందు సంభవము - చెందిన మన్మథుడాను నిల్వగా
నొత్తెడు గల్గె గర్కశప - యోధరభూధరకర్షణంబునం;
గ్రొత్త నివాస మేర్పఱుచు - కొంటకు నూరుల కేగి. యచ్చటన్
బెత్తెడు కొంప నుండియును, - బిండు నతండు సమస్తవీర్యముల్।

తే॥ గీ॥ ఊరుల నడుమ మన్మథు - డుండ నిల్లు
కట్టికొనె; దానిపై దోలు - కారు కప్పు
తతి ప్రబలి ద్వారముల గప్పు - దండములను
దోలగ ద్రోయుండనుచు బురు - షులను బంపు।

చ॥ ఘనతర కార్యముల్ సలుప - గల్గ ప్రయోజకు లైనవారికిన్
వెనుక సహాయు లుందురుక - నీస మొకిర్వురయేని; బ్రహ్మదే
వుని గతి సృష్టి సల్పుటకు - బూనిన శిశ్నము వెన్కనండముల్
దనరుట గాదె యా పనిని - దా నొనరింపగ సేర్పు జక్కగన్

మ॥ నెలకున్ ముప్పది జీతముం గొనుచు నెం- తేస్వేచ్ఛగా నున్న వే
శ్యల బియ్యాల, దరిద్రజీవితములం -దాట్కిరిగులం జేసి శు
ష్కులుబియ్యేల్ గని మొక్కుకాల మునుదెం - చెంగాదె? యాకారమే
విలువం దెచ్చు నటంచు మాటలు డిప్పుడో- బియ్యేలు? బియ్యాలుగా

(బియ్య (ఓఢ్రభమున) - భగము: బియ్యే (B. A.): ఆక్టింగు (**Acting**) ఖాయము కానిది; అకారము - ఆయున్న యకారము; (రూసము)

ఉ॥ లోహములం గడాని, యిహ - లోకపు గింజలతో బటాని, జ
ఘ్నోహంతదాయకాఖిలప - దార్థచయంబున జీనియున్, జగ
న్మోహనములందు సాని, కవి-పుంగవు లందు శతావధాని, స్త్రీ
దేహమునందు మోనియు ప్రతిష్ఠను గాంచెను శ్రేష్టతన్ భువిన్॥

క॥ జాకెట్టున గల వాచీ
పాకెట్టున జేయి పెట్టి, - "పడతీ, వాచీ
లేకెట్టులు టిక్కిట్కులు
నీ కిట్టులు కలిగె ?" నంచు - నెయ్యం డడిగెన్॥

జాకెట్టు (**Jacket**) స్త్రీలుతొడుగుకొనుజుబ్బా; పాకెట్టు (**Pocket**) జేబు: వాచి (**Wach**) జేబుగడియారము)

ఉ॥ స్త్రీల చనుల్ మితంబు లయి-ప్రీతినిగొల్పును; బట్ట రాని బొం
డా లయిన్ విలుల్ నిరసన - నం బొనరింతురు వానినిన్: టెనిస్
బాలును జేతబట్టుకొని - బాలకు లాడుదు; రట్లు గాక ఫుట్
బాలును గాళ్ళదన్నగ గ - డంగుదు, రెందరు గల్గ నందటున్

బాలు (**Ball**) బంతి: టెనిస్ (**Tennis**) ఫుట్ (**foot**) కాలు

ఉ॥ కాముడు కట్టువాండ్రడ చెలి - కాడెయగెన్: మగవారి ప్రేమతో
గోటాలు లారయున్, రవిక - కుట్లు పుటు క్కనిపించు; నట్టు లే
భాసుల వంక బూరుషులు - భ్రాంతిమెయింగను లెత్తిచూడ. బెం
గ్లానులకన్న బట్టనులు - టప్పనిపించును జప్పచప్పనన్॥

(పెంట్లాము- (**Pentaloom**) షరాయి: బట్టను- (**Botton**) గుండీ

చ॥ దొరలట్లు నున్నగా. సుషువు-దోపగ, మీసము గడ్డముల్ మహా
త్వరగను షేవు చేసికొను - భర్తల గన్గొని భార్య, "లక్కటా!
హరిదల మంచు; బూడిద యటంచును, మాకిక నేల? మీదు రే
జరులను దెంఛీ," యందరు, (హా-సన్ముఖుల్ గా చును వారుపొందనన్

(షేవు (**Shave**) క్షవరము; రేజరు (**Razer**) మంగలికత్తి)

ఉ॥ క్షవరము కాంచెదున్ సివిలు - సర్వీసులోన ప్రవేశమైన వా
రి వదనమ్ముల్: భువిన్ మిలట - రీ పని వారికి మీస లెప్పుడుం
దువిలియె యయ్యెడు సూనశర - దారుణసంగర మందు నుండు వ
